
# ఆనంద నిలయం



రచన : తిరుమలగిరి సురేందర్

808.4
సురేందర్-ఆనంద
93788



# ఆనంద నిలయం

## ప్రజల మనిషి

## డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

## 5




రచన

**తిరుమలగిరి సురేందర్**



**సుశీల్ కుమార్ మెమోరియల్ పబ్లికేషన్స్**

1-10-108, రోడ్ నెం.8ఇ, ద్వారకాపురం

దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060.

ఫోన్ : 24146088, సెల్ : 9849998081, 9247124664

# ఆనంద నిలయం

రచన : **తిరుమలగిరి సురేందర్**

ముద్రణ : మార్చి 4, 2009 (10,000 ప్రతులు)

వెల : 100 రూపాయలు

ప్రచురణ

808-4
సురేం-ఆనం

C-6814



**సుశీల్ కుమార్ మెమోరియల్ పబ్లికేషన్స్**

1-10-108, రోడ్ నెం. 8ఇ, ద్వారకాపురం
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060.
ఫోన్ : 24146088,
సెల్ : 9849998081, 9247124664

...లదరయ్య గ్రంథాలయ సంస్థ
A/C.No 93788
హైదరాబాద్-500032

డి.టి.పి. మరియు ముద్రణ :

**ఎస్.కె.వి. కలర్ స్ట్రీమ్**

15-3-137/3, సంత్‌భవన్,
గౌలిగూడ, హైదరాబాద్-12.
ఫోన్ : 24616187. 9849010634

హైదరాబాద్



డా. వై.యస్. రాజశేఖర రెడ్డి
ముఖ్యమంత్రి

# సందేశం

నాటి 'ప్రజా ప్రస్థానం స్ఫూర్తి' ఈ రోజుకూ నన్ను నడిపిస్తున్నది. మంచిని కోరుకునేవారు ఎప్పుడూ ఆ మంచికై శ్రమపడేవారిని ప్రోత్సహిస్తారు. నా నడకకు ఆరేళ్ళు పూర్తవుతున్నాయి. ప్రగతిపథంలోకి వేసే ప్రతి అడుగుకు అడ్డంకులు వచ్చినా అధిగమించి ముందుకు సాగడం ధీరుల లక్షణం. తెలుగు ప్రజలు ఎప్పుడూ విజ్ఞులు. అభివృద్ధిని ఆకాంక్షిస్తారు. నా రాష్ట్రం ఎప్పుడూ అన్నింటా ముందుండాలని, ప్రతి వదనంలో సంతోషం వెల్లి విరియాలని, ప్రతి ఎకరం హరితవనంగా విరాజిల్లాలని, ప్రతి ఇంటా ఆరోగ్యం, విద్య పాడి పంటలు సమృద్ధిగా వుండాలన్నదే నా తపన. ఆడపడుచుల అనురాగం, ఆత్మీయుల ఆదరణ, సజ్జనుల సహకారం, అందరి ఆశీర్వాదం ఇవే నాకు కొండంత అండ. నా ఊపిరి. నా ప్రాణం. అయిదేళ్ళ ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. చెప్పినవన్నీ చేశాం. చెప్పనివీ ఆచరించాం మొదట పెట్టిన కార్యాలు పూర్తికావస్తున్నాయి. అన్నీ ఆనందం ఇస్తున్నాయి. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి శ్రమించడంలో ఆనందం ఉంది. నన్ను అర్థం చేసుకుని నా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న వారెందరో ఉన్నారు. వారికి సర్వదా అభివందనాలు.

అయిదేళ్ళుగా అభివృద్ధిని ఆస్వాదిస్తూ, ఆ అనుభూతిని అక్షర రూపంలో పెట్టి విశ్లేషణాత్మక రచనలు అందించి, అందరికీ వివరిస్తున్న మీ కృషి అభినందనీయం. అయిదో ప్రయత్నంగా మీరు అందిస్తున్న **"ఆనంద నిలయం"** ఒక విశేష మాలికగా నిలిచిపోవాలని ఆకాంక్షిస్తూ... .....

(వై.యస్. రాజశేఖర రెడ్డి)

హైదరాబాద్



**డి. శ్రీనివాస్**
పి.సి.సి. అధ్యక్షులు


# సందేశం

వర్తమాన సామాజిక, రాజకీయ స్థితిగతుల మీద సమకాలీన అవసరాలకు, భవిష్యత్తు పరిశోధనలకు అనువైన రచనలు అందించడంలో విశిష్టమైన వ్యాసంగాలు అవసరం. శ్రీ తిరుమలగిరి సురేందర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేరెన్నికగన్న పాత్రికేయుడు. ఆయన తన వృత్తి వ్యవహారంతో పాటు, గత దశాబ్ద కాలంగా ఆసక్తికర విశ్లేషణలతో పలు పుస్తకాలు వెలువరించారు. తెలుగులో పరిశోధకులకు ఆయన రచనలు ఎంతగానో ఉపయుక్తమవుతున్నాయి.

శ్రీ సురేందర్ తాజాగా 'ఆనంద నిలయం' పేర వెలువరించతల పెట్టిన రచన ఆయన రచనలన్నింటిలోకి అగ్రగామి కావాలన్నది ఆకాంక్ష 2004 నుంచి గత అయిదేళ్ల కాంగ్రెస్ పాలన ఆంధ్రప్రదేశ్‌కు సర్వతోముఖాభివృద్ధిని సమకూర్చింది. జాతీయ స్థాయిలోను, ప్రపంచ వేదికల మీద వివిధ రంగాల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, అనేక సామాజిక అట్టడుగు వర్గాలకు, ఆర్థిక దుస్థితిని ఎదుర్కొంటున్న వర్గాలకు సమకూర్చిన సంక్షేమం గమనిస్తే భవిష్యత్తు పట్ల కాంగ్రెస్ నిబద్ధత అర్థమవుతుంది. మా అధినేత్రి శ్రీమతి సోనియాగాంధీ గారి దూరదృష్టి గౌరవ ప్రధాని డా॥ మన్మోహన్ సింగ్ గారి సృజనాత్మకత, గౌరవ ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్.. రాజశేఖర రెడ్డి గారి సాహసోపేత పరిపాలనా క్రమం రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు రాచబాటలను వేసింది. మున్ముందు మరింత నిబద్ధతతో పాలన అందించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. శ్రీ సురేందర్ కృషి సార్థకం కావాలని, **ఆనంద నిలయం'** చక్కని పరిశీలనా గ్రంథం కావాలని ఆకాంక్షిస్తున్నాను.

(ధర్మపురి శ్రీనివాస్)

హైదరాబాద్



**కొణిజేటి రోశయ్య**
అర్థిక శాఖామంత్రి

మిత్రులు శ్రీ సురేందర్ గారికి,

నమస్తే, గతంలో మీరు ప్రచురించిన నాలుగు పుస్తకాలు ఈ ప్రభుత్వ ప్రగతిని చక్కగా విశ్లేషిస్తూ పాఠకజన అభిమానాన్ని పొందగలిగాయి. మీ అభిప్రాయాలు నిష్పక్షికంగా, సూటిగా, వివరణాత్మకంగా, సులభమయిన శైలిలో వున్నాయి. అయిదో ప్రయత్నంగా మీరు తీసుకురాబోతున్న 'ఆనంద నిలయం' ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి డా. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అయిదేళ్ళ కాలంలో రాష్ట్రంలో వివిధ రంగాలలో సాధించిన ప్రగతి, అభివృద్ధి విశేషాలతో బాటు, మన రాష్ట్రం అనేక రంగాలలో దేశంలోనే అగ్రగామిగా ఎదగడానికి దోహదం చేసిన కృషిని కూడా వివరించి వుంటారని ఆశిస్తున్నాను. ఇదివరకటి మీ రచనలలాగానే ఈ ప్రచురణ కూడా విశేష పాఠకాదరణ పొందగలదని ఆశిస్తూ, మీ ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

కె. రోశయ్య
**కొణిజేటి రోశయ్య**

హైదరాబాద్



**మహమ్మద్ షబ్బీర్ అలి**
విద్యుత్ శాఖామంత్రి

# సందేశము


ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించే ప్రభుత్వాలకు ఎప్పుడూ ప్రజల ఆదరణ, ఆశీస్సులు, ప్రోత్సాహం లభిస్తాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను విశ్వసించి ప్రజలు వై.ఎస్. నేతృత్వంలో పార్టీకి పట్టం కట్టారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంతో ప్రభుత్వం అహోరాత్రం శ్రమిస్తూ నాలుగు మైలు రాళ్ళు దాటింది. ఇంకెన్నో మైళ్ళు సుదీర్ఘ ప్రయాణం చేయాలి. ప్రజలు సుఖ సంతోషాలతో వెల్లివిరియాలి. వారి ముఖాలు ఆనందంతో నిండాలి. పిల్లాపాపలతో ఆహ్లాదంగా కాలం గడపాలి.

వై.ఎస్. ముఖ్యమంత్రిగా తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైలుపై చేసి చరిత్ర సృష్టించారు. బకాయిలు మాఫీ చేశారు. నిరంతరం నాలుగేళ్ళుగా ఏడు గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. టారిఫ్ పెంచ లేదు. వచ్చే మరో ఆరేళ్ళు కూడా చార్జీలు పెంచకూడదన్నది లక్ష్యం. అంతే కాదు మరింత మెరుగ్గా, తొమ్మిది గంటలు .. ప్రకృతి అనుకూలిస్తే మరింత ఎక్కువ సమయం నాణ్యమైన నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్నది ప్రభుత్వ అభిలాష. ఆమార్గంలోనే నడుస్తున్నదీ ప్రభుత్వం. ప్రభుత్వ పథకాలు సత్ఫలితాలు సమకూర్చి వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయ కేతనం ఎగుర వేసి వై.ఎస్. మరో సారి ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయం.

ఐదేళ్ళ ప్రభుత్వ పాలన, సాధించిన ప్రగతి ప్రజల మనోభీష్టం ఆవిష్కరిస్తూ పాత్రికేయుడు తిరుమలగిరి సురేందర్ రచించిన "ఆనంద నిలయం" ప్రజలకు కరదీపికగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. శ్రమించి మంచి విషయాలకు పుస్తకరూపం ఇచ్చిన మిత్రునికి అభినందనలు.

మహమ్మద్ షబ్బీర్ అలి

హైదరాబాద్



**ఆనం రామ్‌నారాయణ్‌రెడ్డి**
సమాచార శాఖామంత్రి

## సందేశం

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గతంలో కనివినీ ఎరుగని ఎన్నెన్నో బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టిన మహానేత మన ప్రియతమ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం వివిధ రంగాలలో ఎనలేని ప్రగతి సాధిస్తోంది. రైతన్నలకు ఉచిత విద్యుత్ మొదలుకుని, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే జలయజ్ఞం, పేదప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించే రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇంటింటా సౌభాగ్యం నింపే ఇందిరమ్మ పథకం ఒకటేమిటి శ్రీ రాజశేఖర్‌రెడ్డి సుపరిపాలనకు అద్దం పట్టే పథకాలు ఎన్నోఉన్నాయి. గత ఐదేళ్ళలో శ్రీ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను సుశీల్‌కుమార్ మెమోరియల్ పబ్లికేషన్స్ తరపున సీనియర్ జర్నలిస్ట్ తిరుమలగిరి సురేందర్ ఒక పుస్తక రూపంలో తీసుకువస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. “ఆనంద నిలయం” అనే ఈ పుస్తకంశ్రీ సురేందర్ రచించిన ఇతర పుస్తకాల మాదిరిగా పాఠకుల మన్ననలు అందు కుంటుందని నేను ఆశిస్తున్నాను.

(ఆనం రామనారాయణ రెడ్డి)

# తిరుమల గిరి సురేందర్ గురించి



- ★ వాడి వేడి వార్తలందించే విలేఖరిగా అలుపెరుగని వ్యక్తి.
- ★ వృత్తి ధర్మంగా ప్రశంసలు, అభిశంసలకు పొంగి పోవడమో, కుంగిపోవడమో చేయకుండా చిరునవ్వుతో ముందుకు సాగిపోవడం, దూసుకు పోవడం.
- ★ రెండున్నర దశాబ్దాలకు పైబడి కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను ఆంధ్రభూమి దినపత్రిక ద్వారా పాఠకులకు అందిస్తున్నారు.
- ★ మొదటి రచన "ప్రజల మనిషి రాజశేఖర్‌రెడ్డి" పుస్తకం అందరి మన్ననలను చూరగొన్నది. అదే విధంగా రెండో రచన కాంగ్రెస్ కురువృద్ధుడు కొణిజేటి రోశయ్యపై "నిలువెత్తు తెలుగు సంతకం కొణిజేటి రోశయ్య" పుస్తకం అన్ని వర్గాల ప్రశంసలు అందుకుంది. మూడో ప్రయత్నంగా "పారుతున్న జలం - ఫలిస్తున్న యజ్ఞం" ఆవిష్కరించారు. తర్వాత కృషి "మూడేళ్ళ ప్రగతి", "నలుగురూ మెచ్చిన నాలుగేళ్ళ పాలన".
- ★ ఆంధ్రభూమి వార పత్రికలో సురేందర్ కలం నుంచి జాలువారిన 'రాజకీయ చెదరంగం' శీర్షికను జనం నేటికీ మర్చిపోలేదు.
- ★ జర్నలిస్టుగా ఏదో రాయాలనే ఉత్సుకత సురేందర్‌ను ఐదో ప్రయత్నానికి ఉసిగొల్పింది. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి ఉత్తేజం కలిగించింది. అయిదో సారి కలం ఝుళిపించి 'ఆనంద నిలయం' విశ్లేషించారు.

# జనం మెచ్చిన
# ఐదేళ్ల పాలన

ఆయన ఆలోచనా సరళికి అభివృద్ధి అడుగుకు పనితీరుకు ప్రతిభకు చివరకు ఆయన నేతృత్వంలోని ప్రభుత్వానికి ఐదేళ్లు పూర్తయ్యాయి. సోనియా సారథ్యంలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యస్థాపన ద్వారా రాజీవ్ ఆశయాలకు ఆచరణ రూపం ఇవ్వడమే ఆయన లక్ష్యం. రాష్ట్ర ప్రజలకు కావలిసింది సాగునీరు, తాగునీరు, పుడమితల్లిని పరవశింపచేసి ప్రజలను పులకింపచేసే పసిడి పంటలు ఆయన ధ్యేయం, తపన. అంతేకాని రైతుల వదనాల్లో, మహిళల ముఖాలలో కన్నీరు కాదు. నమ్మిన వారిని నమ్ముకున్న వారిని కాపాడడం, ఆర్తజన రక్షకుడుగా, అందరినీ కాపాడడం ఆయన రక్తంలో జీర్ణించుకుపోయింది. మంచితనానికి ఆయన మారుపేరు. స్నేహానికి ప్రాణాలు ఇవ్వడం ఆయన నైజం. తాను కష్టాలలో ఉన్నా తనను నమ్ముకున్న వారికి ఏ కష్టం రాకుండా చూడడం ఆయనలోని గొప్ప గుణం. విమర్శలకు బెదరని ధీరోదాత్తుడు. నీతినిజాయతీ, విలువలు పాటించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో అగ్ని పరీక్షకైనా ఆయన వెరవరు. అటువంటి ఎడుగూరు సందింటి రాజశేఖరరెడ్డి అఖిలాంధ్ర ప్రజానీకం ఆశయాల మేరకు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించి ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్నారు.

2004 సంవత్సరం వరకూ వరుసగా నాలుగయిదేళ్ళపాటు వర్షాలు లేక, చెరువులు, కుంటలు, నదులు, కూడా ఎండిపోయి. పొలాలు నెర్రెలిచ్చి బీడుభూములై, భూగర్భ జలాలు అడుగంటి కరువు ఏర్పడి ప్రజలు రాష్ట్రంలో అల్లాడితే... అదేమి విచిత్రమో, దైవకృపో కాని వైఎస్. అధికారంలోకి వచ్చాక వర్షాలే వర్షాలు. నీటి గల గలలు, జలాశయాలు పరవళ్ళుతొక్కాయి. పంట భూములు పచ్చని తివాచీల్లా మారాయి. గాదెల నిండా ధాన్యం, ఇంటిల్లిపాదీ ఆనందం, సుఖం, సంతోషం. రాష్ట్రముఖ చిత్రం మారి 'హరితాంధ్రప్రదేశ్' దిశగా ప్రయాణం సాగింది.

ఆడపడుచుల పట్ల ఆప్యాయత, అల్ప సంఖ్యాక వర్గాలంటే ఆదరణ. యువత పట్ల విశ్వాసం. ఉద్యోగుల పట్ల ప్రేమ. రైతులంటే ప్రాణం. మేధావులంటే గౌరవం. అందరికీ విద్య, వైద్యం,ఉపాధి, తిండి, బట్ట, నివాసం...ఇవి ఆయన ఆశ, ఆశయాలు. క్రమక్రమంగా ఇవన్నీ అమలు జరుపుతూ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన ఇచ్ఛ, వాంఛ అదే.

గత ఎన్నికలప్పుడు ప్రజాప్రస్థానంలోనూ, ఆ తర్వాత వివిధ ఎన్నికలల యాత్రల్లోనూ, పార్టీ ప్రణాళికల్లోనూ, చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తూ, ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తూ అడుగు ముందుకు వేస్తూనే ఉన్నారు. అంతేకాదు..ప్రజల కోసం తనకు ఆలోచన వచ్చినప్పుడల్లా మంచి కార్యక్రమాలను ప్రవేశపెడుతూ, చెప్పిన పనులు చేయడమే కాక, చెప్పకపోయినా ఎన్నో పనులు అమలు చేసి చూపిన కార్యశూరుడు. గడచిన నాలుగేళ్ల ప్రభుత్వ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఎదురైనా, చికాకులు ఏర్పడ్డా నిరుత్సాహపడలేదు, వెన్నుచూపలేదు, మడమ తిప్పలేదు. ప్రజలలో..ముఖ్యంగా గ్రామీణుల్లో ఆయన పట్ల, ఆయన పథకాల పట్ల ఆదరణ చెక్కుచెదరలేదు. ఆయన దీక్ష మొక్కవోలేదు. విపక్షాలు విమర్శిస్తున్నా, పత్రికలు నిందలు వేస్తున్నా, వ్యక్తిగత చరిష్మా చెక్కుచెదరలేదు. అంకితభావం, పట్టుదల మరింతగా పెరిగాయి.

ఆయన నిత్య పాదచారి. అలుపెరుగని బాటసారి. అందుకే పేదలు, మహిళలు, మధ్యతరగతి ప్రజలు ఆయనకు కొండంత అండగా నిలిచారు. ప్రజల సహకారంతో పాటు పార్టీ అధినాయకత్వం అండదండలు, ఆశీస్సులు, కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతు లభిస్తుండబట్టే వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర సాధించడంలోనూ, రైతు రుణాలు మాఫీ చేయించడంలోనూ ఆయన విజయం సాధిస్తూనే ఉన్నారు. కేంద్రంపైనే అన్నిటికి ఆధారపడకుండా రాష్ట్ర స్వావలంబన

సాధిస్తూ, ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనారిటీ, మహిళా ఆర్థిక సహకార సంస్థలు లబ్ధిదారులకు అందచేసిన రుణాలను సయితం మాఫీ చేయగలిగారు. రాష్ట్రానికి ఎన్నో నూతన పథకాలను రాబట్టారు. రూ. 10,600 కోట్లు వ్యయం కాగల మెట్రోరైలు, రాపిడ్ బస్ ట్రాన్స్‌పోర్టు సిస్టం మంజూరు అయన ఘనతే. ఈ నాలుగేళ్లలో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు, ఇంజనీరింగ్, మెడికల్, ఉన్నత విద్యా సంస్థల స్థాపన, పరిశ్రమల సాధన, ఉపాధి కల్పన...ఇవన్నీ ఆయన కీర్తికిరీటంలోని కలికితురాయిలే. రాజీవ్ గాంధి అంతర్జాతీయ విమానాశ్రయం అనుకున్న సమయంలో పూర్తి చేయించి విమానాల రాకపోకలకు సాక్షాత్తు సోనియా చేత ప్రారంభింపచేయడం ఆయన పట్టుదలకు నిదర్శనం.

ఇందిరమ్మ గ్రామాలు, ఇందిరమ్మ గృహాలు, ఇందిరప్రభ, ఇందిరక్రాంతి, సబ్సిడీపై వ్యవసాయానికి సాయం, ఆరోగ్యశ్రీ, 108, 104 వైద్యసేవలు, భూపంపిణీ, ఈభూమి మనదిరా... ఇటువంటి కార్యక్రమాలు నాలుగేళ్లలో కొత్తేమీ కాదు. దీనికి తోడు తాజాగా గ్రామీణ వ్యయసాయ కూలీలకు ఇందిర బీమా యోజన ఒక వరం కాగా, కిలో రెండు రూపాయల బియ్యం పథకం పేదలకు నిజంగా 'రాజ' ప్రసాదమే. అన్నమాట నిలబెట్టుకుంటూ ప్రాణహిత- చేవెళ్ల పథకానికి శంకుస్థాపన చేశారు. అనేక నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు నీరందించడమే కాక మరిన్ని ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి ఏడాదిలో ప్రారంభానికి సమాయత్త పరుస్తున్నారు. ఈ కలలన్నీ సాకాల్యం చెందితే అయన చరిత్రలో మరో కాటన్ దొరలా మిగిలిపోతారు గంగవరం పోర్టు దాదాపు సిద్ధమైంది. కృష్ణపట్నం పోర్టు కూడా అదే దారిలో ఉంది. ఇక విద్యుత్ రంగంలో విజయాలు చెప్పే పనేమీలేదు. నాలుగేళ్లుగా నిరంతరాయంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా జరుగుతూనే ఉంది. అదనపు విద్యుత్ ఉత్పాదనకు కొత్త కేంద్రాలను నెలకొల్పుతున్నారు. గృహ అవసరాల విద్యుత్ చార్జీలు పెంచలేదు. పారిశ్రామిక విద్యుత్ టారిఫ్‌ను గణనీయంగా తగ్గించి కొత్త పరిశ్రమలకు ఊతం కల్పిస్తున్నారు.

గత ఐదేళ్లలో ఎన్నో పర్యాయాలు యుపిఎ అధ్యక్షురాలు సోనియా గాంధి, ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం, వివిధ దేశాధ్యక్షులు, ప్రధానుల, దౌత్య ప్రతినిధులు, అర్థిక నిపుణులు, శాస్త్రవేత్తలు, మానవతావాదులు, సంస్కర్తలు, మేధావులు, సాటి ముఖ్యమంత్రులు, రాజకీయ పక్షాల నేతలు..ఒకరేమిటి? అందరూ ఆయన దీక్షను, ఆయన కార్యక్రమాలను

ప్రశంసించినవారే..అభినందించిన వారే... ఆదర్శప్రాయమన్న వారే. ప్రభుత్వ నేతగానే కాక పార్టీని పటిష్టం చేయడంలో అహరహం శ్రమిస్తూ కేంద్రంలో కాంగ్రెస్‌కు ప్రాణవాయువు అందిస్తున్నది వైఎస్సే అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. మంత్రివర్గ సహచరులందరిది ఆయన బాటే..ఆయన మాటే. వారందరిదీ ఒకే కుటుంబం. ఒకరి పట్ల ఒకరికి ప్రేమ,విశ్వాసం. ఒకరంటే ఒకరికి ప్రాణం.

విద్యారంగంలో గుణాత్మకమార్పుల ద్వారా నేటి తరాన్ని ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి వై.ఎస్. ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నది. విద్యాధికులకే కాక చదువులేని వారికి, గృహిణులకు కూడా ఉ ద్యోగావకాశాలు కల్పించేందుకు ఆయన చేస్తున్న పరి'శ్రమ' బహుదా అభినందనీయం. అభివృద్ధి ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని చోట్ల విస్తృతం చేయడం ఆయన ఆకాంక్ష. తెలంగాణ అయినా, రాయలసీమ అయినా, కోస్తా అయినా, ఉత్తరాంధ్ర అయినా ఆయనకు అన్నీ సమానమే. వెనుకబడిన వర్గాలన్నా, ప్రాంతాలన్నా ఆయనకు మరింత ప్రేమ. రాజకీయ అవగాహనతో అందరి అభిప్రాయాలకు విలువ ఇస్తూ, అందరిని కలుపుకొనిపోతూ విజయాలు సాధించడం ఆయనకు ఇష్టం. సైద్ధాంతికంగా ఆయన ఇతరులతో విభేదించవచ్చు కానీ వ్యక్తిగతంగా ఆయన ఎవరికీ వ్యతిరేకం కాదు, ఆయన ఎవరికీ శత్రువు కాదు, ఎవరినీ ద్వేషించరు. ఆ చిరునవ్వు ఎప్పుడూ చెదరదు. ఆ గుండె ధైర్యం ఎప్పుడూ సడలదు. ఆ మనస్సు ఎప్పుడు చలించదు. ఆ అడుగు ఎప్పుడూ తడబడదు. ఆ నడక ఆగదు. ఆ నడత మారదు. ఆయనది రాజబాట. అది ప్రజాబాట. ఆయన నోట ఎప్పుడూ ప్రజల మాటే. ఆయన పాలనను నలుగురూ మెచ్చారు.

# నడకకు, నడతకు నీరా'జనం'

## ఆయన అడుగుకు ఆరేళ్ళు

ఆ అడుగుకు ఆరేళ్ళు నాటి నుంచి ఆ అడుగు అప్రతిహతంగా సాగుతునే ఉంది. జనంలో నైరాశ్యం, నెర్రెలిచ్చిన బీడు భూములు, ఆకలి కేకలు, గ్రామగ్రామాన గంజి కేంద్రాలు, చెరువులు, కుంటలు, కాల్వలకే కాదు. కళ్లకు కూడా నీరు కరవు. కరెంటు బాధలు, కారుచీకట్లు, అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడిన రైతన్నలు, చేనేతలు, అప్పటికి ఎనిమిదేళ్లుగా రాష్ట్రాన్ని కప్పేసిన కంప్యూటర్

మాయాజాలం, హైటెక్ సొబగులు, డాలర్ కలలు...వెరశి వర్షాభావం. కరవు తాండవం. పాతికేళ్ల రాజీలేని రాజకీయ జీవితం నేర్పిన అనుభవాలు ప్రజల కన్నీళ్లు తుడిచి, ప్రతి వదనంలో సంతోషం, ప్రతి నోటికీ ముద్ద, ప్రతి కుటుంబానికి గూడు కల్పించే లక్ష్యంతో 2003 ఏప్రిల్ 9న మండుటెండలో చేవెళ్లలో మొదలైన అడుగులు నేటి వరకు అప్రతిహతంగా సాగుతున్నాయి. విరామం లేదు. విసుగులేదు. ఆ బహుదూరపు బాటసారే నాటి సిఎల్‌పి నాయకుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి.



ఆయన 'చెల్లెమ్మ' నియోజకవర్గం నుంచి మొదలైన ఈ పాదయాత్ర 'ప్రజాప్రస్థానం' మండుటెండలకు కూడా వెరవకుండా, అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా జూన్ 17 ఇచ్ఛాపురంలో ఆగింది. ఆ పాదయాత్ర వై.ఎస్. ప్రతిష్ఠను పెంచడమే కాక కాంగ్రెస్ జైత్రయాత్రకూ దోహదపడింది. ప్రతిపక్ష నేతగా ప్రజల్లో కలిసి పోవడం ఆయనకు కొత్త కాకపోయినా,కష్టాలు, కడగండ్లు, ఈతిబాధలను కళ్లారా చూసి చలించిపోయి ఇందిరమ్మ రాజ్య స్థాపనకు ఆనాడే వాగ్దానం చేశారు. చేవెళ్లలో మొదలైన అడుగులు వడివడిగా పడుతూ వేగం అందుకుంటే, ఆ అడుగుజాడల్లో ప్రజలంతా నడిచారు. కాంగ్రెస్ పార్టీ ఆయనను అనుసరించింది. రాజమండ్రి వద్దకు చేరేసరికి ప్రచండభాను ప్రతాపానికి వైఎస్ అలసిసొలసి అనారోగ్యం పాలయ్యారు. ప్రతిపక్షాలు వెక్కిరించాయి. అ ఆడుగులు ఆగిపోయాయని అవహేళన చేశాయి. పార్టీ అధినేత్రి సోనియాగాంధీ సైతం కంగారుపడి పాదయాత్రకు ముగింపు పలకమని సలహా ఇచ్చారు. అయినా పట్టువిడవక మధురపూడిలో కేవలం నాలుగైదు రోజులు చికిత్స, విశ్రాంతి అనంతరం వైఎస్ పాదయాత్ర నిరాటంకంగా,నిరాఘాటంగా సాగింది. మొత్తం సుమారు 1500 కిలోమీటర్లు దూరం విరామంతో కలిపి 67 రోజుల సాగి ఇచ్ఛాపురంలో విజయ



స్తంభం ఆవిష్కరణతో ముగిసింది. ఆ రోజు జూన్ 17న అక్కడ జరిగిన బహిరంగసభలో వై.ఎస్.కు ప్రజలు హృదయాల్లో పట్టం కట్టారు. అక్కడి నుంచి ఆ మరునాడు నేరుగా తిరుపతి చేరుకుని కలియుగ వైకుంఠవాసుని దీవెనలు అందుకున్నారు. నాటి నుంచి నేటి వరకు వెనుకడుగు వేయలేదు. మడమ తిరగలేదు. తర్వాత విడతలో కాంగ్రెస్ నాయకులందరినీ ఒకే బస్సు ఎక్కించి రాజమండ్రి నుంచి బస్సు యాత్రకు ఉపక్రమించారు. ప్రజాప్రస్థానం 'సబిత' ఇంట మొదలై బస్సుయాత్ర చరిత్ర పుట్టిల్లు 'నందికొట్కూరు' చేరే సరికి ఎన్నికల షెడ్యూలు వెలువడడంతో యాత్రకు అక్కడ ఫుల్‌స్టాప్ పెట్టి ఎన్నికల జాతరకు సిద్ధమయ్యారు.

ఎన్నికలు..అసెంబ్లీలో...పార్లమెంట్‌లో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది పదేళ్ల తరువాత తిరిగి అధికార పీఠం అధిష్టించడానికి వైఎస్సే సూత్రధారి, పాత్రధారి కావడంతో ప్రజలు ముందే ఆశించనట్లు, ఆశీర్వదించినట్లు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. పదవీ ప్రమాణం చేయగానే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకాలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. అంతేకాదు, బోనస్‌పరంగా విద్యుత్ బకాయిలను కూడా రద్దు చేసి, చేయని వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారు. అధికారంలోకి రాగానే బాధ్యతలు, విధులు పేరిట రాజధానికి అంటుకుని, కుర్చీకి అతుక్కుని కూర్చోలేదు. ప్రతిపక్ష నేతగా ప్రజల కష్టాలు తెలుసుకుని ప్రభుత్వాధి నేతగా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్. మళ్లీ 'ప్రజాపథం' ను చేవెళ్ల నుంచి మొదలుపెట్టారు. ప్రజలతో మమేకమవుతూ, అధికారగణాన్ని వెంటబెట్టుకుని ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించడానికి ఉద్యుక్తులయ్యారు. రైతుల, చేనేతల ఆత్మహత్యల నివారణకు కేంద్రాన్ని ఒప్పించి 'ప్రధాని ప్రత్యేక ప్యాకేజీ' సాధించి ప్రధాని మన్మోహన్‌సింగ్ చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా ఆవిష్కరింప చేసేందుకు జలయజ్ఞం ప్రారంభించారు.

నాటి నుంచి ప్రతి అడుగు ప్రగతి పథమే. రాజీవ్ పల్లెబాట, రాజీవ్ నగరబాట, ప్రాజెక్టు బాట, ప్రగతిబాట, పొలంబడి,బడిబాట...అలా సాగుతూనే ఉంది. క్షీరసాగర మధనంలో మాదిరి వై.ఎస్.మస్తిష్కం నుంచి ఇందిరక్రాంతి, ఇందిరప్రభ, ఇందిరమ్మ,రాజీవ్ గృహకల్ప, రాజీవ్ ఇంటర్నెట్, రాజీవ్ యువశక్తి, మహిళలకు పావలా వడ్డీ, గ్రామీణ ఉపాధి, సంక్షేమ పెన్షన్లు, అంబేద్కర్ జీవనధార,

మైనారిటీలకు రిజర్వేషన్‌లు, ఈ భూమి మనదిరా, భూ పంపిణీ, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాలు, బాలికా సంరక్షణ, పశుక్రాంతి, గొర్రెల బీమా, ఆరోగ్యశ్రీ, చిరు గుండెలకు శస్త్ర చికిత్స, ఇళ్ల స్థలాల పంపిణీ..ఒక్కొక్కటి ఆవిర్భవించి కార్యరూపం దాల్చాయి. ఒకటి, రెండు, మూడు, నాలుగు... సంవత్సరాలు గడిచేసరికి ఆ అడుగులు మరింత వేగం పుంజుకున్నాయి. పారిశ్రామిక ప్రగతి, ఐ.టి. విస్తరణ, డెల్టా ఆధునికీకరణ, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు, నదులకు కరకట్టల నిర్మాణం, కొత్త విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్, వైద్య కళాశాలల ఏర్పాటు, ఐఐటి, ట్రిపుల్ ఐటిలు, బిట్స్, రిమ్స్, నిజాం వైద్య విశ్వ విద్యాలయం ఐఐఎం, కార్ల ఫ్యాక్టరీ, దుస్తులు, పాదరక్షల కర్మాగారం, గంగవరం, కృష్ణపట్నం పోర్టులు, రైతులకు పావలా వడ్డీ, నగర మహిళకూ పావలా వడ్డీ...ఇలా ఎన్నెన్నో...హైదరాబాద్,విశాఖ మహానగరాలైతే, నిజామాబాద్, కరీంనగర్, ఏలూరు, కాకినాడ, కడప, నెల్లూరు, అనంతపురం, తిరుపతి నగరపాలక సంస్థ హోదాను సంతరిచుకున్నాయి. పేదలందరకీ ఆరోగ్యబీమా విస్తరణ, 90 వేల మందికి మూడు వేల కోట్ల రూపాయల మేరకు సిఎంఆర్ఎఫ్ విడుదల, వ్యవసాయ ప్రగతి, వ్యవసాయ కార్మికులకు ఇందిర బీమా యోజన, ప్రతి జిల్లాలో 21వ శతాబ్దపు గురుకులాలు, రేషన్ కార్డుల పంపిణీ, విమానాశ్రయాలు విస్తరణ, వరంగల్, కడపకు క్రొత్త విమానాశ్రయాలు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం... ఇవన్నీ రాష్ట్ర కిరీటంలో కొత్తగా చేరిన కలికితురాయిలు. అంతేకాదు వైఎస్ అధికార పీఠం అధిష్టించిన నాటి నుంచి నేటి వరకు జరిగిన పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు, జిల్లా పరిషత్‌లు. నీటి సంఘాలు, సహకార సంస్థలు, పంచాయతీలకు జరిగిన ఎన్నికలన్నింటా కాంగ్రెస్ విజయ కేతనం ఎగురవేస్తూ వచ్చింది.

పొత్తులు, ఎత్తులు, జిత్తులు పార్టీకి వదిలి ప్రజా సంక్షేమమే పరమావధిగా ఆ నడక సాగుతూనే ఉంటుంది. చెరగని చిరునవ్వు, చెదరని గుండెధైర్యం, తరగని ప్రజాదరణ..అవే ఆయన నడకకు, నడతకు వన్నె పెంచుతున్నాయి. 'జనంతో నెయ్యం నాటి మాట. జనానికి బియ్యం నేటి బాట'. 1.80 కోట్ల పేద కుటుంబాలకు 'రాజ' భోజనం అందించేందుకు వేసిన మరో అడుగు. ఈ అడుగులన్నీ ఎన్నికల ప్రస్థానానికి మరింత చేరువ చేస్తున్నాయి. దీనిని బట్టి వచ్చే ఎన్నికలలో కూడా కాంగ్రెస్ విజయ దుందుభి మోగించి వైఎస్‌కు అధికార పగ్గాలు ఖాయమనిపిస్తోంది.


# ఐదేళ్లలో ప్రజల మధ్య 844 సార్లు

ఎన్నికల్లో ప్రజలు నమ్మి పాలనా పగ్గాలు అప్పజెప్తే.. అధికార పీఠం ఎక్కినప్పటికి మళ్లీ ఐదేళ్లకు ఎన్నికల ముందు కానీ ఆ ప్రజలు గుర్తురారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి అందుకు పూర్తి భిన్నంగా అధికారంలో ఉన్న ఐదేళ్లలో సగం రోజులు జనం మధ్యనే గడిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి పర్యటించని విధంగా వైఎస్ రాష్ట్ర వ్యాప్తంగా అనేకసార్లు జిల్లాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. సచివాలయానికే పరిమితమై సమీక్షలు మీద సమీక్షలు చేయడంకన్నా.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలవుతున్నాయో స్వయంగా తెలుసుకోవడానికే ఆయన ఎక్కువ సమయం వెచ్చించారు. ఏ ప్రజలైతే అధికారం ఇచ్చారో వారి బాగోగులను చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి ఎన్నికల షెడ్యూల్ వెలువడే ముందు రోజు వరకూ వైఎస్ హైదరాబాద్ మినహాయించి మిగతా 22 జిల్లాల్లో కలిపి మొత్తం 844 సార్లు పర్యటించారు. అంటే ఐదేళ్ళ పదవీ కాలంలో సగం రోజులు జిల్లాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతోనే గడిపారు.



**ప్రజాప్రతినిధికి నిర్వచనంగా...** వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే తాగునీటి ఇబ్బందులతో పాటు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా వంటి ఇతర సమస్యలు తెలుసుకోవడానికి ప్రజాపథం పేరుతో అన్ని జిల్లాల్లో తాను పర్యటించడమే కాకుండా మంత్రులతో పాటు ఎమ్మెల్యేలను, అధికారులను ప్రజల వద్దకు పంపించారు. తద్వారా ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలని వైఎస్ నిర్వచనం ఇచ్చారు. రాజీవ్ నగరబాట, పల్లెబాట పేరుతో అనేక పట్టణాల్లోని, పల్లెలోని వీధుల్లో పర్యటించి స్వయంగా ప్రజల అవసరాలను గుర్తించి క్షేత్రస్థాయిలో హామీలు ఇచ్చారు. కేవలం హామీలతోనే సరిపుచ్చలేదు. తరువాతి ఏడాది వచ్చేసరికి ఆ హామీలను తీర్చడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించి.. ఆ హామీలను అమలు చేసి చూపించారు.


**పేదల గృహప్రవేశాల్లో...** ఇందిరమ్మ కార్యక్రమం పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల లేని పేదలందరికీ గృహాలను మంజూరు చేయించడం, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంతృప్తిస్థాయిలో పింఛన్లు మంజూరు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాల అమలును పూర్తిగా అధికారులపైనే వదిలేయకుండా తనతోపాటు మంత్రి వర్గ సహచరులను, ప్రజాప్రతినిధులను ప్రజల్లోకి తీసుకు వెళ్లారు. అంతే కాకుండా ఇందిరమ్మ కింద మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యాక ఇందిరమ్మ సంబరాల పేరుతో పేదల ఇళ్లకు తానే స్వయంగా వెళ్లి గృహప్రవేశ ఉత్సవాల్లో పాల్గొన్నారు.



**ప్రాజెక్టుల బాటలో...** వివిధ జిల్లాల్లో పెద్ద ఎత్తున చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిని కూడా ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించడానికి.. ప్రాజెక్టుల బాటతో జిల్లాల్లో పర్యటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకే టరమ్‌లో సాగునీటి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం, పనులు పూర్తి చేసి వాటికి ప్రారంభోత్సవాలు చేసి నీటిని విడుదల చేయడానికి పలు జిల్లాల్లో వైఎస్ పర్యటించారు. అధికారంలోకి రాగానే తాడిపూడి, పుష్కరం, గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపలను చేసిన వైఎస్.. ఏడాది కిందట ఈ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసి నీటిని కూడా తన చేతుల మీదుగానే విడుదల చేయడం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

**క్షేత్రస్థాయి పురోగతిపై శ్రద్ధ...** సచివాలయంలో అధికారులు చెప్పే అంకెలకన్నా క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధిని, అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని చూడటానికే ముఖ్యమంత్రి వైఎస్ ఎక్కువ సమయం వెచ్చించారు. ఇందిరక్రాంతి మహిళల అవసరాలను తెలుసుకోవడానకి కూడా వివిధ జిల్లాల్లో వారితోనే స్వయంగా సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎవరూ ఊహించని రీతిలో లెక్కకు మించి పలు విశ్వవిద్యాలయాలను, జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలను నెలకొల్పడం వాటికి శంకుస్థాపనలు చేయడమే కాదు. పనులు పూర్తి అయ్యాక వాటికి ప్రారంభోత్సవాలూ చేశారు. పొలం, బడి, రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులు, ఆరోగ్యశ్రీ మేళాలు, ఉపాధి హామీ పథకం అమలు, రైతు రుణాల మాఫీ మేళాలు, రుణ మాఫీ కాని రైతులకు ఐదు వేల రూపాయల నగదు ప్రోత్సాహకాల పంపిణీ సదస్సుల్లో పలు జిల్లాల్లో సీఎం స్వయంగా పాల్గొన్నారు.

**ఏ జిల్లాలో ఎన్నిసార్లు...** ఎన్నికల షెడ్యూల్ వెలువడే ఒక రోజు ముందు అంటే మార్చి ఒకటో తేదీ వరకూ ముఖ్యమంత్రి వైఎస్ అత్యధికంగా కడప జిల్లాలో 52 సార్లు పర్యటించగా.. ఆ తరువాత ఆదిలాబాద్ జిల్లాలో 31, కరీంనగర్ జిల్లాలో 38, వరంగల్ జిల్లాలో 34, ఖమ్మం జిల్లాలో 34, నల్లగొండ జిల్లాలో 35, రంగారెడ్డి జిల్లాలో 53 సార్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 47 సార్లు పర్యటించారు. శ్రీకాకుళం జిల్లాలో 38, విజయనగరం జిల్లాలో 28, తూర్పుగోదావరి జిల్లాలో 45, పశ్చిమగోదావరి జిల్లాలో 35, కృష్ణా జిల్లాలో 41, గుంటూరు జిల్లాలో 44,



ప్రకాశం జిల్లాలో 42, నెల్లూరు జిల్లాలో 32, చిత్తూరు జిల్లాలో 39, అనంతపురం జిల్లాలో 35, కర్నూలు జిల్లాలో 32, మెదక్ జిల్లాలో 42, నిజామాబాద్ జిల్లాలో 37 సార్లు పర్యటించారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ఒకే రోజు రెండు మూడు జిల్లాల్లో పర్యటించారు.


## ఫలించిన జల యజ్ఞం

### పాక్షికంగా పూర్తిచేసి నీరు విడుదల చేసిన ప్రాజెక్టులు


- వంశధార ప్రాజెక్టు తొలి దశ రెండో స్టేజ్ నిర్మాణం పనులు కొంతవరకు పూర్తిచేసి తద్వారా కొత్తగా 37,968 ఎకరాలకు సాగునీరు అందించారు.
- వంశధార ప్రాజెక్టు రెండో దశ రెండో స్టేజ్ నిర్మాణం పనులు కొంతవరకు పూర్తిచేసి తద్వారా కొత్తగా 20,000 ఎకరాలకు సాగునీరు అందించారు.
- జంఝావతి ప్రాజెక్టు పనులను పాక్షికంగా పూర్తి చేయడం ద్వారా కొత్తగా 5,900 ఎకరాలకు సాగునీరు మరో 9,600 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేశారు.
- తోటపల్లి ప్రాజెక్టు పనులను పాక్షికంగా పూర్తి చేయడం ద్వారా కొత్తగా 86,094 ఎకరాలకు సాగునీరు అందించారు.


- తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులను కొంతవరకు పూర్తిచేసి తద్వారా లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించారు.
- గుండ్లకమ్మ ప్రాజెక్టు ద్వారా ఖరీఫ్ లో 62వేలు, రబీలో 80వేల ఎకరాలకు సాగునీరు అందించారు.
- సోమశిల ప్రాజెక్టు పనులను కొంతవరకు పూర్తిచేయడం ద్వారా కొత్తగా 37,688 ఎకరాలకు సాగునీరు అందించారు.
- తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను పాక్షికరంగా పూర్తిచేయడం ద్వారా కొత్తగా 3,27,125 ఎకరాలకు సాగునీరు అందించారు.
- గురు రాఘవేంద్ర ఎత్తిపోతల ద్వారా పాక్షికంగా 2925 ఎకరాలకు సాగునీరు అందించారు.
- ఎస్ఆర్బిసి పనులను పాక్షికంగా పూర్తిచేయడం ద్వారా కొత్తగా 1,53,936 ఎకరాలకు సాగునీరు అందించారు.
- చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (లింగాల కెనాల్) ద్వారా కొత్తగా 20వేల ఎకరాలకు సాగునీరు అందించారు.
- పులివెందుల బ్రాంచ్ కెనాల్ (ఆధునీకరణ) ద్వారా పాక్షికంగా 45,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు.
- మైలవరం రిజర్వాయర్ (ఆధునీకరణ) పాక్షిక పనుల ద్వారా 52,500 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు.
- ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా కొత్తగా 1,92,300 ఎకరాలకు సాగునీరు అందించారు.
- ఎస్ఆర్ఎస్పి రెండో దస పనులను పాక్షికంగా పూర్తి చేయడం ద్వారా 1,60,000 ఎకరాలకు సాగునీరు అందించారు.
- మత్తిడివాగు ప్రాజెక్టు ద్వారా కొత్తగా 4000 ఎకరాలకు సాగునీరు అందించారు.
- దేవాదుల ఎత్తిపోతల పనులను పాక్షికంగా చేయడం ద్వారా కొత్తగా 20వేల ఎకరాలకు సాగునీరు అందించారు.
- గొల్లవాగు పనులను పాక్షికంగా చేయడం ద్వారా 1000 ఎకరాలకు, రాళ్లవాగు ద్వారా 2500 ఎకరాలకు సాగునీరు అందించారు.

**వాకాడు ఇక 'స్వర్ణ'ముఖే...** నెల్లూరు జిల్లా వాకాడు ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ 2004లో శంకుస్థాపన చేసిన స్వర్ణముఖి బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. ముఖ్యమంత్రి వైఎస్సే 2008లో ప్రారంభించారు. పదివేల ఎకరాలకు సాగునీరందుతోంది. సమీప చెరువులకు పుష్కలంగా నీరు చేరుతోంది.




**పూర్తికావచ్చిన తాడిపూడి...** పశ్చిమగోదావరి జిల్లా తాళ్ళపూడి మండలంలో 2 లక్షల ఎకరాలకు సాగునీరందించే తాడిపూడి ఎత్తిపోతల పథకం పూర్తి కావొచ్చింది. మొత్తం ఐదు లిఫ్టులకు గానూ నాలుగు లిఫ్టులు పూర్తయ్యాయి. ఐదో లిఫ్టుతో పాటు కాల్వల నిర్మాణానికి భూసేకరణ అడ్డంకిగా నిలిచింది. రైతులు ముందు కొచ్చిన చోట కాల్వలు, కట్టడాలూ పూర్తయి లక్షన్నర ఎకరాల్లో గోదావరి పారుతోంది. మిగిలిన పనుల పూర్తికి సరిపడా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.







**46 వేల ఎకరాలకు 'పుష్కర' జలాలు...** తూర్పుగోదావరి జిల్లాలో ఒకప్పుడు వర్షాధార ప్రాంతాలైన గండేపల్లి, మల్లేపల్లి, కలవచర్ల, సింగరంపాలెం, రామయ్యపాలెం, ఉప్పలపాడు, సుబ్బాయంపేట, మురారిలలో ఇప్పుబడు పుష్కర కళ వచ్చేసింది. రెండో పంటే ఎరుగని ఈ రైతులు ఇప్పుడు దాళ్వా పంటనూ సాగు చేస్తున్నారు. ఎకరాకు 30 బస్తాలి పండిస్తున్నారు. ఈ నీటి రాకతో గ్రేడ్ పెరిగి ఈ ప్రాంత పొగాకు ధర ఎక్కువ పలుకుతోంది. తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం తొలిదశ ఫలితమిది. జూలై నాటికి రెండో దశపనులు పూర్తవుతాయి.

**చురుగ్గా భూపతి రిజర్వాయర్ పనులు...** తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరంలో నిర్మాణంలో వున్న భూపతిపాలెం రిజర్వాయర్ పనులు చురుగ్గా సాగుతున్నాయి.




ఇప్పటి వరకు ప్రాజెక్టులో లక్షా 80 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పనులు జరగాల్సి ఉండగా లక్షా 40 వేల క్యూబిక్ మీటర్ల పని పూర్తయింది. ప్రాజెక్టు వ్యయం రూ. 144.88 కోట్లు. ఇప్పటి వరకు రూ. 81.45 కోట్లు ఖర్చు చేశారు. హెడ్ వర్క్స్ అంచనా విలువ రూ. 80 కోట్లకు గాను ఇప్పటి వరకు రూ. 45 కోట్లు వెచ్చించారు. ప్రధాన కాలువ తవ్వకం పనులు పూర్తయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణాన్ని మేటాస్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ చేవడుతోంది. గేట్ల నిర్మాణ పనుల కోసం 75 టన్నుల స్టీల్ పరికరాలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన పీఈఎస్ ఇంజనీర్స్ కంపెనీ ఈ పనులు చేస్తోంది.

**తాగునీరు, సాగునీటికే అండగా కండలేరు...** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సోమశిల నుంచి వరద నీటిని రాపూరు మండలంలోని కండలేరుకు పారించడం ద్వారా ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు 50 టీఎంసీల నీటిని నిల్వ



చేశారు. తద్వారా చెన్నైతో పాటు తిరుపతి, శ్రీకాళహస్తిలకు తాగునీరు అందిస్తున్నారు. నెల్లూరు, చిత్తూరు పరిధిలో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నారు. పొదలకూరు ప్రాంతంలోని 25 వేల ఎకరాలకు నీరందించే కాల్వల నిర్మాణం పూర్తయ్యింది. ప్రయోగాత్మకంగా నీటిని విడుదల చేశారు.

**సోమశిల సమగ్ర అభివృద్ధి...** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు అనంతసాగర మండలం వద్ద నిర్మాణమైన సోమశిల ప్రాజెక్టులో వృథాగా సముద్రం పాలయ్యే నీటిని నిల్వ




చేయడానికి తగిన సామర్థ్యాన్ని ఈ ప్రభుత్వమే పెంచింది. ముంపు వాసులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించేసింది. కేవలం 38 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఉన్న సోమశిలలో ప్రస్తుతం 73 టీఎంసీల నీటిని నిల్వ చేస్తున్నారు. గడిచిన నాలుగేళ్ళ నుంచి సోమశిల ప్రాజెక్టు కింద రెండు పంటలకు నీరిస్తున్నారు.

## పల్లె గుండెను 'తడి'మింది

- శ్రీకాకుళం జిల్లాలో మద్దువలస ప్రాజెక్టు నిర్మాణం ద్వారా కొత్తగా 15,000 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు మరో 9,700 ఎకరాల స్థిరీకరణ జరిగింది.
- విశాఖపట్టణం జిల్లాలో పద్దేరు రిజర్వాయర్ ద్వారా కొత్తగా 19,969 ఎకరాలకు సాగునీరు అందించారు.
- పశ్చిమ గోదావరి జిల్లాలో కొవ్వాడ కాలువ ప్రాజెక్టు ద్వారా కొత్తగా 15,000 ఎకరాలకు సాగునీరు అందించారు.
- ప్రకాశం జిల్లాలో రామతీర్థం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా 72,874 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించారు.
- నెల్లూరు జిల్లాలో స్వర్ణముఖి బ్యారేజీ ద్వారా కొత్తగా పదివేల ఎకరాలకు సాగునీరు అందించారు.

* కడప జిల్లాలో వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా కొత్తగా 24,000 ఎకరాలకు సాగునీరు అందించారు.
* ఆదిలాబాద్ జిల్లాలో సుద్ధవాగు ప్రాజెక్టు ద్వారా కొత్తగా 14,000 ఎకరాలకు సాగునీరు అందించారు.



**డాక్టర్ వై.యస్. ఆపరేషన్ గోదా'వరి'...** ఫిబ్రవరి 17న విద్యుత్ ఉత్పత్తి లేకుండానే 750 క్యూసెక్కులను సీలేరు నుంచి విడుదల చేయాలని ఇంజనీర్లు చేసిన ప్రతిపాదనకూ వెనువెంటనే వైఎస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ విధంగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గోదావరి డెల్టా రైతుల పంటలను కాపాడేందుకు విద్యుత్ ఉత్పత్తి చేయకుండానే సీలేరు నుంచి నీటిని విడుదల చేయించారు. తద్వారా రూ. 25 కోట్ల విలువగల 35 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తిని త్యాగం చేశారు. వీటికితోడు గోదావరి నుంచి 1900 పంపులతో 1500 హార్స్‌పవర్ వరకు మోటార్లను అమర్చి పంట పొలాలకు నీటిని తోడి అందించారు. ఏలేరు కాలువ నుంచి ఒక టియంసి నీటిని కూడా వినియోగించారు. వీటికి తోడుగా తూర్పు గోదావరి జిల్లాలో 269 డ్రెయిన్స్ పై 324 క్రాస్‌బండ్స్‌ను ఏర్పాటు చేసి 1864 పంపుల ద్వారా 525 క్యూసెక్కుల నీటిని పంప్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో 150 డ్రెయన్స్‌పై 180 క్రాస్‌బండ్స్ ఏర్పాటు చేసి 540 పంపుల ద్వారా 300 క్యూసెక్కుల నీటిని పంప్ చేశారు. దీనికోసం ముఖ్యమంత్రి తక్షణం రూ. 15 కోట్లు విడుదల చేయడం ఇదంతా సాధ్యమైందని ఇంజనీర్లు స్పష్టంచేశారు. ప్రతిరోజు నీటి ప్రవాహాన్ని అంచనా వేయడం, ప్రత్యామ్నాయాల గురించి నిర్ణయం తీసుకుని

అమలు చేయడం వల్లే నేడు గోదావరి జిల్లాల్లో డెల్టా కింద మొత్తం 10.13 లక్షల ఎకరాల్లో వరి పంట రైతుల చేతికొచ్చిందని అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు, వాటిని పండించగలిగారని అధికారులు వ్యాఖ్యానించారు. గోదావరి డెల్టాకు నీటిని కూడా రొటేషన్ విధానంలో అందించారు. 50 శాతం ఆయకట్టుకు ఐదు రోజుల పాటు ఇంకో 50 శాతం ఆయకట్టుకు మరో ఐదురోజుల పాటు చొప్పున నీటిని అందించారు. అయినా దిగుబడి గణనీయంగా పెరిగింది. బొండాలు రకం వరి ఎకరానికి 50 నుంచి 65 బస్తాలు పంట పండిందని, 1010, స్వర్ణ రకాలు వరి ఎకరానికి 44 నుంచి 52 బస్తాల వరకు దిగుబడినిచ్చాయని, మరో వారం రోజుల్లో, పూర్తవుతాయని గోదావరి డెల్టా రైతులు తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమం

అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమమూ అంతే ముఖ్యం. అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు అందడానికి వ్యవధి పడుతుంది. ఈలోగా ఆకలితో అలమటించే నిరుపేదలను గాలికి వదిలి వేయకుండా, వారికి పట్టెడన్నం లభించేటట్టు చేయడం పాలకుల కనీస ధర్మం. ఇందుకు ఎన్ని వేల కోట్లు ఖర్చయినా వెనుకాడని వారే అసలు సిసలైన ప్రజా నాయకులు, ఆనాడు తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి



తాను అధికారంలో ఉన్నంత కాలం ఎన్ని ఇబ్బందులు వచ్చినా కొనసాగించడం వల్లే ఆయన ఇప్పటికీ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం అలంకరించారు. ఎన్‌టిఆర్ మాదిరిగా ప్రజల్లోంచి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజలకు మేలు చేయాలన్న నిరంతర తపనతో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేస్తూనే, ఎన్నికల ప్రణాళికలో చేర్చని కార్యక్రమాలను కూడా అమలు చేసేందుకు ఉపక్రమించడం అపూర్వమే. సబ్సిడీ బియ్యం పథకం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో లేకపోయినా, దానిని అమలు చేసేందుకు వైఎస్ వజ్ర సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. వెనుకబడిన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆరంభ శూరత్వంగా కాకుండా పక్కా ప్రణాళికతో ఈ పథకాన్ని అమలు జరిపేందుకు యంత్రాంగాన్ని సంసిద్ధం చేశారు. బియ్యం పథకం కొత్తది కాకపోయినా, ఆనాటికీ, ఈనాటికీ ఎంతో తేడా ఉంది. ఆనాడు మార్కెట్‌లో కిలో 3 రూపాయలకు విక్రయించే బియ్యాన్ని ఒక రూపాయి తక్కువగా ఈ పథకం కింద సరఫరా చేసేవారు. ఇప్పుడు మార్కెట్ రేటు కన్నా, ఏడు రెట్లు తక్కువకు అంటే, రూ. 14 అమ్ముతున్న బియ్యాన్ని రెండు రూపాయలకే సరఫరా చేయాలన్న నిర్ణయం ముమ్మాటికి సాహసోపేతమేనన్న కర్నాటక రాష్ట్ర గవర్నర్ రామేశ్వర్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలో అణుమాత్రం అసత్యం లేదు. అంతేకాక, ఆనాడు కోటిన్నర మందికి ఈ పథకం వల్ల ప్రయోజనం కలిగితే ఇప్పుడు ఆరున్నర కోట్ల మందికి లబ్ధి చేకూర్చేందుకు వై.ఎస్. తీసుకున్న నిర్ణయం సంభ్రమాశ్చర్యాలను కలిగించే అంశమే.




వైఎస్ అధికారాన్ని చేపడుతూనే రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించే పథకం ఫైలుపై సంతకంచేశారు. ఆనాటి నుంచి నేటి వరకూ ఈ పథకాన్ని తెంపు లేకుండా కొనసాగిస్తున్నారు. కనుక వైఎస్ ప్రారంభించే పథకాలు మధ్యలో ఆగిపోవనే నమ్మకం ఇప్పటికే ప్రజలకు ఏర్పడింది. ప్రజల నాడిని గ్రహించిన సిసలైన ప్రజానాయకునిగా వైఎస్ ఇప్పుడు ఈ బియ్యం పథకాన్ని తలకెత్తుకున్నారు. సబ్సిడీలను దశలవారీగా రద్దు చేయాలని ఒకవంక ప్రపంచ బ్యాంకు నుంచి కేంద్రంపై ఒత్తిడి అధికమైన ప్రస్తుత తరుణంలో ఈ పథకానికి కేంద్రం నుంచి ఆమోదం పొందడం వై.ఎస్. సాధించిన తొలి విజయం. ఉచిత విద్యుత్ విషయంలో కూడా ప్రపంచ బ్యాంకు నుంచి, కేంద్ర ప్రణాళికా సంఘం నుంచి ఒత్తిడి వచ్చినప్పటికీ, దానిని కొనసాగిస్తూ ప్రజా నాయకుడు ప్రజలకే జవాబుదారీగా ఉంటారనే సూత్రాన్ని వైఎస్ అక్షరాల రుజువు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట అందరికి గృహవసతి, రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు జలయజ్ఞం కింద పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం, వృద్ధులు,వితంతువులకు పింఛన్‌లు, పేదలకు రెండు లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించే ఆరోగ్యశ్రీ వంటి ఎవరూ ఊహించని పథకాలను అమలు చేస్తున్న వైఎస్ ఇందిరమ్మ రాజ్యాన్ని సార్ధకం చేస్తున్నారు. ఇన్ని కార్యక్రమాలు అమలు చేస్తూనే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచిన ఘనత వైఎస్‌కే దక్కుతుంది. ఆయన అధికారానికి వచ్చిన తరువాత విద్యుత్ చార్జీలను పెంచలేదు. కొత్త పన్నులేమీ వేయలేదు. అయినప్పటికీ ఈ నాలుగేళ్లలో రిజర్వు బ్యాంకు కల్పించే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కనీసం ఒక్కసారి కూడా రాష్ట్రం వినియోగించు కోలేదంటే ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో స్పష్టమవుతోంది. వ్యవసాయరంగానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూనే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,బయో టెక్నాలజీ, పరిశ్రమలు రాష్ట్రానికి అధిక సంఖ్యలో తరలి రావడానికి వై.ఎస్. తగిన చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఐఐటిని సాధించిన ఘనత కూడా వైఎస్‌దే. ఈ ఉన్నత విద్యా సంస్థతో పాటు ట్రిపుల్ ఐఐటిలు, నాలుగు యూనివర్శిటీలు, అయిదు మెడికల్ కాలేజీలు, 21 శతాబ్దపు గురుకులాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకున్నారు. ఈ ప్రాజెక్టులు, పథకాల అమలులో వెనుకబడిన తెలంగాణ ప్రాంతానికే అగ్ర ప్రాధాన్యం ఇచ్చారు. అందుకే ప్రత్యేక రాష్ట్రం కోరుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు సైతం తెలంగాణ ప్రాంతంలో గడచిన అర్థ శతాబ్దిలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు

జరుగుతున్నాయని అంగీకరిస్తున్నారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న అలీసాగర్, గుత్ప పథకాలను ప్రారంభించి ఇప్పుడు ప్రాణహిత, దుమ్ముగూడెం వంటి ప్రాజెక్టులను చేపడుతున్నారు. ఇవన్నీ దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే పథకాలు. ప్రజల ఆకలి బాధను తీర్చడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం కనుకనే బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారు. పప్పులు,వంట నూనెలు వంటి ఇతర నిత్యావసర వస్తువులు కూడా చౌక డిపోల ద్వారా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సాగిస్తున్న సన్నాహాలు ఫలిస్తే ధరలు తగ్గుముఖం పడతాయి. అవినీతి అక్రమాలకు తావులేని విధంగా బియ్యం పథకం అమలు జరగాలనీ , విద్యుత్ పథకంలా ఇది నిర్విఘ్నంగా కొనసాగాలని ప్రజలు కాంక్షిస్తున్నారు.

## పేదవాడల్లో బియ్యం పండుగ

రెండు రూపాయల కిలో బియ్యం పథకం పునరుద్ధరించడం ద్వారా వై.ఎస్. రాజశేఖరరెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక అధ్యయానికి నాంది పలికింది. ఈ కిలో రెండు రూపాయల బియ్యం



పథకానికి ఏటా రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఈ పథకం కింద తెల్ల రంగు కార్డులు కలిగి ఉన్న కుటుంబాల వారికి ప్రభుత్వం ప్రతి నెల 20 కిలోల చొప్పున బియ్యం అందచేస్తుంది. రాష్ట్ర రైతాంగం పండించిన ఎ గ్రేడ్

బియ్యాన్ని మాత్రమే విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బహిరంగ మార్కెట్‌లో ఈ బియ్యం లభ్యమవుతున్న ధర, చౌకధరల దుకాణాల ద్వారా వసూలు చేసే ధరకు మధ్యఉన్న వ్యత్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమాలకు తావులేని రీతిలో ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. ఈ పథకం అమలు తీరును ఎప్పటికప్పుడు దగ్గర నుంచి గమనించేందుకు రాష్ట్ర స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. దీనికి సీనియర్ ఐపిఎస్ అధికారి నేతృత్వం వహిస్తారు.

## ఆరున్నర కోట్ల మందికి మేలు


ఇందిరమ్మ రాజ్యమంటే మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్నారని రెండు రూపాయల కిలో బియ్యం రుజువు చేసింది. బియ్యం పథకం రాష్ట్రంలోని ఆరున్నర కోట్ల మందికి ప్రయోజనం చేకూర్చుతుంది. రాష్ట్రంలో కోటి 85 లక్షల మందికి తెల్ల కార్డులున్నాయి. ఇది రాష్ట్ర జనాభాలో 85 శాతం. రాష్ట్రంలో 8 కోట్ల 22 లక్షల జనాభా ఉండగా ఆరున్నర కోట్ల మందికి రెండు రూపాయల బియ్యం వల్ల మేలు జరుగుతుంది. బియ్యంతో పాటు ప్రతి తెల్ల కార్డుకు నెలకు ఒక కిలో కందిపప్పు 30 రూపాయలకు, ఒక కిలో మంచినూనె 60 రూపాయల చొప్పున ఇచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పేదల కోసం అమల్లోకి తెచ్చిన బియ్యం పథకానికి రెండు వేల కోట్లకు మించి ఇంకెంత భారం పడినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 1983లో ఎన్టీ రామారావు బియ్యం పథకం ప్రవేశపెట్టినప్పుడు 88 కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తే ఇప్పుడు బడ్జెట్‌లో రూ. 1980 కోట్లు కేటాయించారు.

## ప్రతి ఇంటికి ఏదో ఒక పథకాల లబ్ధి

ఎన్నికల్లో విజయంపై ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి వ్యక్తం చేస్తున్న విశ్వాసం, ధైర్యం వెనుక ధీమా ఏమిటి ? విపక్షాలు, వాటి వంత పత్రికలు సర్కారుపై ఎంత విషం కక్కుతున్నా గెలుపుపై ఆయనకున్న నమ్మకానికి ప్రాతిపదిక ఏమిటి ? ఆయన చేస్తున్న ప్రకటనకు ప్రామాణికత ఏమిటి ? రాజకీయ నేతలు, అధికారుల్లోనూ ఇదే చర్చ, ప్రతి ఎన్నికల ముందు ఏ పార్టీ ముఖ్యమంత్రియైనా ఇలాగే మాట్లాడతారనీ, పార్టీ నేతలను ఉత్సాహపరచడానికి ఇలాగే ప్రకటనలు చేస్తుంటారనీ తేలికగా తీసేసే మాటలు కావవి. ఎందుకంటే... ఆ ప్రభుత్వం వచ్చాక చేపట్టిన కొత్త

పథకాల పుణ్యమాని అధిక శాతం కుటుంబాలు మూడేసి, నాలుగేసి పథకాల ద్వారా లబ్ధి పొందుతోంది. గత తెలుగుదేశం ప్రభుత్వం నియమానానికి భిన్నంగా ఇప్పుడు పేదవాడికి బతుకుపై భరోసా ఏర్పడింది. సర్కారు ఏ పరిస్థితుల్లోనైనా తమను ఆదుకుంటుందనీ ధీమా నెలకొంది. అందుకే ఆ భరోసా కొనసాగించాలంటే మళ్ళీ క్రాంగెస్‌నే గెలిపించాలనే భావన ప్రజల్లో నెలకొంది. అదే తమకు ఘనవిజయంగా సాధించి పెడుతుందనే ముఖ్యమంత్రి భావన. ప్రైవేటు సంభాషణల్లో పలువురు సీనియర్ ఉన్నతాధికారులు, వృత్తి నిపుణులు, ఉద్యోగవర్గాలు వ్యక్తీకరిస్తున్న అభిప్రాయం ఇదే ! అమలవుతున్న పథకాలు : ఉచిత విద్యుత్తు, కిలో 2 రూ॥కే బియ్యం, పావలా వడ్డీకే రుణాలు, రైతులకు రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ రక్షణ, వృద్ధాప్య ఫింఛన్లు, విద్యార్థుల ఫీజుల చెల్లింపు, మైనారిటీ సంక్షేమం, ఇందిరమ్మ ఇళ్ళు. కొత్తగా ప్రకటించిన అభయహస్తం. అలాగే కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాథ హామీ పథకాన్ని రాష్ట్రప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేసింది. 19 కోట్ల పనిదినాల రూపకల్పన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయటం కోసం 2039 కోట్ల రూపాయలను వ్యయం చేసింది. దీంతోపాటు దేశవ్యాప్తంగా 15 కోట్ల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది.

**రైతన్నకు కొండంత అండగా...** రైతులకోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా కోటి మంది రైతులు, కోటీ 40 లక్షల మంది పేద వర్గాలు, 60 లక్షల మంది కూలీలు



వ్యక్తిగతంగా నేరుగా ప్రయోజనం పొందారు. వారందరూ ఎన్నికల్లో అండగా నిలుస్తారనే గట్టి నమ్మకంతో వైఎస్ విజయంపై అంత ధీమా వ్యక్తం చేస్తున్నారు. పదివేల నుండి 80 వేలు, లక్ష రూపాయల వరకు ఉన్న అప్పులు మాఫీ కావడంతో రైతులందరూ అభద్రతా భావం నుంచి భద్రతా భావంలోకి వచ్చారు. ఉచిత విద్యుత్ బయటపడేశారు. ఇందులో చిన్న. మధ్య తరగతి రైతులు 54,29,285 ఉండగా 9,11,446 ఇతర పెద్ద రైతులు ఉన్నారు. సకాలంలో రుణాలు చెల్లించేసిన రైతులు నిరుత్సాహపడకుండా ఉండేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా 37,31,277 మంది రైతులకు 5 వేల రూపాయల చొప్పున 1,77,621 కోట్ల రూపాయల నగదు చెల్లించారు. రుణాలు మాఫీ కాలేదనే అసంతృప్తి వారిలో పెరగకుండా 5 వేల రూపాయల చొప్పున నగదు ఇవ్వడం ద్వారా ముఖ్యమంత్రి ముందుచూపుతో వ్యవహరించారు.


**అర్హులందరికీ ఇళ్ళు పింఛన్లు...** ఇందిరమ్మ పథకం ద్వారా మూడు దశల్లో 70,10,000 మంది పేదలకు గృహాలను మంజూరు చేయడమే కాకుండా అందులో 19 లక్షల మందికి ఇళ్ల స్థలాలను కూడా ఇచ్చారు. ఇప్పటి వరకు 39 లక్షల




గృహాల నిర్మాణం పూర్తి అయింది. గతంలో మాదిరిగా ఇళ్లు మంజూరు చేసి వదిలేయకుండా ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంటు సరఫరాతో పాటు అదనంగా బ్రిడ్జి రుణం పేరుతో ఒక్కో ఇంటికి పదివేలు నుంచి ఇరవై వేల రూపాయల

వరకు పావలా వడ్డీకి మంజూరు చేయించారు. రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులకు కలిపి మొత్తం మీద 70 లక్ష మందికి పింఛన్లను నెలకు 200 రాపాయల చొప్పున ఇస్తున్నారు. ఇందులో వికలాంగులకు మాత్రమే నెలకు 500 రూపాయల చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద 60 లక్షల మంది కూలీ కుటుంబాలకు చేతి నిండా పని కల్పించటమే కాకుండా ఆడా మగా తేడా చెరిగిపోవడం, దీని వల్ల కూలీ రేట్లు పెరగడం వల్ల వారందరూ ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారు.

**ఆరోగ్యశ్రీతో అందరికీ రక్ష...** ప్రాణాంతకమైన వ్యాధులకు ఖరీదైన వైద్యం కార్పొరేట్ ఆసుపత్రుల్లో పొందే సౌకర్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా కోటి 83 లక్షల కుటుంబాల్లోని 6.55 కోట్ల మంది కల్పించారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని జిల్లాల్లో కలిపి 2,27,360 మంది 732,11 కోట్ల రూపాయల చికిత్సలను ఉచితంగా పొందారు. ఇలాంటి వాటితో వైఎస్ సర్కారు వల్లే నేరుగా ప్రజలు ప్రయోజనం పొందారని, ప్రయోజనం పొందిన ప్రతి ఒక్కరూ తమకు సాయంచేసిన వారికి



అండగా నిలబడాలనే అభిప్రాయాన్ని మరే ఇతర పార్టీలు ప్రస్తుతానికి మార్చలేవని ఉద్యోగవర్గాల అభిప్రాయం. “మా విషయమే తీసుకొండి 22 శాతం ఐ ఆర్ ను మేమే ఊహించలేదు. వైఎస్ నిర్ణయాల్లో భరోసా ఇస్తోంది. మా ఉద్యోగులు, రిటైర్డ్



ఉద్యోగులు చాలా శాతం ఓటర్లను వైఎస్ కు అనుకూలంగా ప్రభావితం చేయగలరు." అని పదవీ విరమణ పొందిన అధికార ఒకరి విశ్లేషించారు. రెండు రూపాయల కిలో బియ్యం, విద్యార్థుల ఫీజుల రీయంబర్స్‌మెంట్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, మహిళలకు పావలా వడ్డీ, కోటి మంది మహిళలకు అభయహస్తం ద్వారా బీమా కమ్ పింఛన్, పేదల భూముల అభివృద్ధి తదితర పథకాలు కూడా ఎన్నికల్లో ప్రభావితం చూపుతాయనేది కాంగ్రెస్ భావన. ఇల్లాంటి పథకాల వల్ల నాలుగు కోట్ల మంది లబ్ది పొందారు.

**చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు...** ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మొదటి సంవత్సరం 2004 నుండి 2006 వరకు మరియు ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశ పెట్టడానికి ముందు 4000 చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు నిర్వహించి 443 కోట్లు ఖర్చు చేశారు. ఆ తర్వాత ఇలాంటి ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకంలోకి చేర్చారు.

**అభయహస్తం...** మహిళా సాధికారతలో మరో సరికొత్త శకం ప్రారంభమైంది. స్వశక్తితో అభివృద్ధిలో కీలక భాగస్వామజనులవుతున్న ఆడపడచులకు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో నెలవారీ ఫింఛన్లు పథకం అమల్లోకి తెచ్చారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అన్ని పట్టణ ప్రాంతాల్లోని కోటి 25 లక్షల మంది ఇందిరాక్రాంతి పథం సంఘాల మహిళలకు జీవతాంతం బాసటగా నిలిచే అపూర్వమైన ఫింఛనుతో పాటు జీవిత బీమా పథకం అమల్లోకి వచ్చింది. ఈ

పథకం ద్వారా మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు. తద్వారా వారందరికి ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ క్రియాశీల భాగస్వాములుగా చేసారు. ఈ పథకం ఆడపడచులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చే ఒక అపూర్వ గౌరవం, ఒక భరోసా. స్త్రీల ఆత్మ గౌరవానికి స్వాభిమానానికి ఒక చేయూత. ఈ పథకంలో భాగమయ్యే 60 సం॥ దాటిన ప్రతి మహిళకు నెలకు 500 రూ॥ తక్కువ కాకుండా ఫించను లభిస్తుంది

## మూడు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో...

ప్రజా జీవితంలో విజయం సాధించామనడానికి పదవులో కొలమానం కాదు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు ఎంత వరకు మేలు చేశామన్నదే అతి ముఖ్యం. ఎంత కాలం పదవిలో ఉన్నామన్నది అసలు ముఖ్యం కానే కాదు. ఎంతగా ప్రజాహిత పనులు చేపట్టామన్నదే ప్రధానం. రైతుల ఆత్మహత్యలు ఆయన గుండెను పిండాయి. వాటి నివారణకు ప్రాజెక్టుల నిర్మాణమొక్కటే శ్రేయస్కరమని భావించి జలయజ్ఞం కార్యక్రమం ప్రారంభించారు. చట్టసభ ద్వారా ప్రజా జీవితంలో ప్రవేశించి మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి గత స్మృతులను పంచుకున్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలోని అనుభవాలు. అనుభూతులను గూర్చి అనేక ఆసక్తికరమైన అంశాలతో కూడిన మనోగతాన్ని పంచుకున్నారు.

## చిరునవ్వు చెరగని వదనం

1978 మార్చి 15న 27 ఏళ్ల యుక్త వయస్సులో కడప జిల్లా పులివెందుల శాసనసభ్యుడుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసింది మొదలుకొని 30 ఏళ్ల ప్రజా జీవితంలో ప్రతి మలుపు జన జీవితంతోనే ముడిపడి ఉంది అన్నారు. ఇంకా చెప్పాలంటే తెలుగు గడ్డపై పుట్టడమే తన అదృష్టమని, రాష్ట్ర ప్రజలకు సేవ చేయడమే తన భాగ్యమని అన్నారు. భగవంతుని ఆశీర్వాదం, ప్రజల అండదండలతో ఇకపై కూడా పవిత్రమైన జీవనదుల సాక్షిగా తన జీవితాన్ని ప్రజలకే పునరంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కరవు కాటకాలతో అలమటించి, రాష్ట్రానికే ప్రాణప్రదమైన రైతులు నీరు లేక పైరు లేక పేదరికంతో చివరి ఆశను కూడా కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవడం తన గుండెను పిండాయని, ఎంతో దురదృష్టకరమైన ఈ దారుణాలు రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చగా నిలుస్తాయనీ, అందుకే రాష్ట్ర రైతుల కన్నీళ్లను

కష్టాలను శాశ్వతంగా రూపుమాపాలనే ధ్యేయంతో జలయజ్ఞం కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఒకటిన్నర శతాబ్దాల క్రితం ఏ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని రోజుల్లోనే ధవళేశ్వరం డ్యాం నిర్మించిన కాటన్ దొర మన దేశస్థుడు కాకపోయినా కోస్తా ప్రజలు ఇప్పటికీ ఆయనను భగీరథుడుగా కొలుస్తారని, ఆ ప్రాజెక్టు కింద పంట పడించే ప్రతి రైతుతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రతి క్షణం ఆయనను కీర్తిస్తారని చెబుతూ ఇంతకంటే మానవజన్మకు సార్థకత ఉందా? అని వై.ఎస్. ప్రశ్నించారు.

ప్రాజెక్టులు కడితే పది తరాల పాటు ప్రజలు ఆనందంగా జీవిస్తారని, తనకు వ్యక్తిగతంగా ఎన్ని అడ్డంకులు వచ్చినా..అవాంతరాలు ఎదురైనా..తనను ఈ స్థితిలో నిలిపిన ప్రజల సౌభాగ్యం కోసం ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జనం కోసం తాను చేపట్టిన ప్రతి కార్యక్రమం ముందుకు సాగేందుకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా జనమే ముందుండి నడిపించారని గతాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2003 ఏప్రిల్‌లో తాను చేపట్టిన పాదయాత్ర చారిత్రకమనీ, నేటి పథకాలు, ప్రాజెక్టులు పాదయాత్ర అనుభవాల ఆధారంగా రూపుదిద్దుకోవడం, ఫలాలు ప్రజలకు అందడం తన 30 ఏళ్ల ప్రజా జీవితంలో మరపురాని మరో మధుర ఘట్టమని ఆనంద బాష్పాలతో చెప్పారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మధురానుభూతులు ఉన్నప్పటికీ ముళ్లబాటలో నడిచిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ధైర్యమే ఊపిరిగా ముందుగా సాగినట్లు చెప్పారు. 15 వందల కిలోమీటర్ల పాదయాత్రలో నడిచింది తానైనా... నడిపించింది మాత్రం ప్రజలేనని కృతజ్ఞతాభావంతో అన్నారు.

ఏ పని చేపట్టినా శ్రమలోపం,సంకల్ప లోపం ఉండకూడదన్నదే తన అభిమతమనీ, చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి సైతం సహకరిస్తుందని, తన నాలుగేళ్లలో ఈ విషయం రుజువైందని తెలిపారు. సేద్యం దండగని ఒక పక్క గత పాలకులు ప్రకటనలను చేస్తుంటే, పంటలు పండక ఆకలి మంటలు తాళలేక రైతులు తమ జీవితాలను బలిగొన్న సంఘటనలను ఎలా మరిచిపోతామని ఆవేదనతో అన్నారు. గత అనుభవాలే గుణపాఠాలుగా తీసుకుని భవిష్యత్‌లో ఆత్మహత్యల వంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా,రైతులు శాశ్వతంగా బాగు పడేందుకే ప్రతి జిల్లాలో ప్రాజెక్టులు నిర్మించడమే శరణ్యమని నొక్కి చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణానికి తోడు దైవం కూడా కరుణించి వర్షాలు కురిపించారని,

నాలుగేళ్లుగా రైతులు వర్షాలతో ఆనందంగా తడుస్తూ, రికార్డు స్థాయిలో ఆహారధాన్యాలు ఉత్పత్తిని సాధిస్తుంటే తన కలలు నిజమవుతాయని సంబరంలో తానున్నట్లు పేర్కొన్నారు.

గత ఐదేళ్లుగా చేస్తున్న కార్యక్రమాలు తనకు సంతృప్తినిస్తున్నాయని, ఇంకా ప్రజలకు చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజలలో మమేకమై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వల్ల రాజకీయ జీవితంలో అప్పుడే 30 ఏళ్లు గడిచిపోయాయా? అనిపిస్తుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం నిన్న మొన్నటి లాగానే అనిపిస్తోందని, ప్రజల మధ్య ఉంటే కాలం తెలియదని వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతు ద్వారా అధికారం చేపడితే, ప్రజల కోసం ఆకాశం హద్దుగా వారి సంక్షేమ కోసం కృషి చేయవచ్చని తనకు అర్థమవుతున్నదని చెప్పారు. ప్రజల బాధలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తిని కాబట్టి ముఖ్యమంత్రిగా నిర్ణయాలు తీసుకుని అప్పటికప్పుడే అమలు చేయగలుగుతున్నానని, కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న తృప్తి మరెందరిలోనూ లేదని ఒక ప్రశ్నకు బదులుగా ముఖ్యమంత్రి అన్నారు.

తనకు మొదటి నుంచి మాటలు చెప్పడం చేతకాదని,చేతలపైనే నమ్మకమని అన్నారు. చేతలు చరిత్ర పుటల్లో నమోదవుతాయని కూడా పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలకు ఉగాది నుంచి రూ. 2 కిలో బియ్యం పథకం అమలు చేస్తున్నట్లు, దీనివల్ల సుమారు కోటి 87 లక్షల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర సరకుల ధరలు పేదలు, అల్పాదాయ వర్గాలకు భారంగా మారిన పరిస్థితుల్లో ఈ చౌక బియ్యం పథకం చాలా ఊరటనిస్తుందని అభిప్రాయపడ్డారు. ఉచిత విద్యుత్ తర్వాత బియ్యం పథకమే తనకు తృప్తినిస్తుందన్నారు. ఈ పతకానికి 2 వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. మహిళల అభ్యున్నతికి ఎంతో చేశామనీ, ఇంకెంతో చేస్తామనీ ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. జూలై ఆగస్టు నాటికి కెజి బేసిన్ ద్వారా గ్యాస్ అందుబాటులో వచ్చే అవకాశం ఉ ందన్నారు.

తమ ఆర్థిక పరిస్థితికి ఢోకాలేదని, ఇక ఉచిత విద్యుత్ అవసరం లేదని రైతుల చెప్పిన రోజు మాత్రమే ఈ పథకాన్ని రద్దు చేస్తామని, అంతవరకు కొనసాగిస్తామన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉపకార వేతనాలు పెంచడం మంచి ఫలితాలు ఇస్తోందని, అలాగే ఇందిరమ్మ

ఇళ్లు పింఛన్‌లు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ, పావలావడ్డీ, భూ పంపిణీ ఇవన్నీ తనలో ఆనందం నింపిన పథకాలని అన్నారు. 2009 మార్చి నాటికి 47 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పునరుద్ఘాటించారు. తన పాదయాత్రకు అంకురార్పణ చేసిన చేవెళ్ల ప్రజానీకానికి భగవంతుని సాక్షిగా ప్రాణహిత నీళ్లిచ్చి రుణం తీర్చుకుంటానని పునరుద్ఘాటించారు. తెలుగు గడ్డపై పుట్టిన తెలుగువారి తలలో నాలుకనై, వారి గుండె చప్పుడును చదివే ఆత్మీయుడై ఉంటే చాలునని..అప్పుడే తన జీవితం ధన్యమైనట్లని వై.ఎస్. అన్నారు. తనను ప్రేమించి, ఆదరించి అక్కున చేర్చుకున్న తెలుగుజాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడతానని, భారతజాతి యావత్తు గర్వించేలా తెలుగుగడ్డ కీర్తిని ఇనుమడింపచేయడానికి తన జీవితాన్ని పునరంకితం చేస్తున్నట్లు రాజశేఖరరెడ్డి శపథం చేశారు.

## మడమ తిప్పని మహానాయకుడు

వరుసగా తొమ్మిది ఎన్నికల్లో ఓటమి ఎరుగని నేత. ఒకప్పుడు గ్రూపు రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీలో నీటిలో చేపలా ఇమిడిపోయిన నాయకుడు. 18 ఏళ్ల పాటు సాగిన ఆయన రాజకీయ జీవితంలో 1996 లోక్‌సభ ఎన్నికలో గొప్ప మార్పును తీసుకువచ్చాయి. రాష్ట్రమంతటా అనుచరవర్గంతో 2004 కల్లా పార్టీలో ఎదురులేని నేతగా అవతరించారు. తొలినాళ్లలో సూటూబూటూ వేసుకుని అసెంబ్లీలో మీసం దువ్వుతూ కనిపించిన నేత...క్రమక్రమంగా పంచెకట్టుతో కోపం నరం తెగిపోయిందంటూ అన్ని వర్గాలు తనచుట్టూ తిరిగేలా మార్పు సాధించారు.

ప్రశ్నించే గుణాన్ని ప్రతిఫలించే 'వై' శబ్దాన్ని ఇంటి పేరులో చేర్చుకున్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి తన రాజకీయ జీవితం ఆది నుంచి అదే తత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆ ప్రశ్నించే తత్వమే ఆయనను చిన్న వయస్సులోనే నాయకుడిని చేసింది. అధిష్ఠానం కోరుకున్న తెగువ ప్రదర్శించకలిగే వై.ఎస్...రాజీవ్ గాంధీ దృష్టిలో పడడంలో ఆశ్చర్యం లేదు. పిన్నవయస్సులో పి.సి.సి. అధ్యక్షుడైనారు.

కుటుంబ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వై.ఎస్...రాజీలేని ధోరణితో 30 ఏళ్లు నెట్టుకు రావడం అసాధారణమైన విషయం. నమ్మిన వారికి 'న్యాయం' చేయాలన్న తపన. సొంతవారికి ప్రాధాన్యమిస్తున్నారనే విమర్శ తెచ్చిపెట్టినా.. సుదీర్ఘకాలంలో అదే గుణం అనుచరులకు ఆరాధ్యనేతగా మార్చింది.

ఈ క్రమంలో ఆయన ఎన్ని ఆరోపణలు వచ్చినా వెరవరు. వెనుకంజ వేయరు. బెజవాడ లయోల కాలేజీలో చదువుకునే రోజుల్లోనే కృష్ణా డెల్టా కాలువల వ్యవస్థను చేసి ముచ్చటపడి, ఏనాటికైనా రాయలసీమ ఇలా మారాలని ఆకాంక్షించిన నేత తాను సీఎం అయినప్పటికీ నుంచి అదే దిశగా కృషి చేస్తున్నారు. ఆయన కార్యక్రమాలన్నీ రాష్ట్ర ప్రజలు చిరస్థాయిలో తనను గుర్తుంచుకోవాలనే విధంగా సాగాయి. ఈ క్రమంలో అనుకున్నది చేయాలన్న ఆయన పట్టుదలకు అధికార యంత్రాంగం సహకరించింది..

## అసెంబ్లీలో కాలు

ఓటమి ఎరుగని వై.ఎస్.కు ఆ విషయంలో ఆత్మ విశ్వాసమూ మెండే. ఎన్నికల అనుభవాలు భార్యాబిడ్డలకూ మరపురానివనే చెప్పాలి. అటు కుటుంబం, ఇటు మిత్రుడు కె.వి.పి.రామచంద్రరావు వై.ఎస్. ఉత్థానానికి వ్యక్తిగత కారకులు. తాను ఎదుర్కోనాల్సిన విమర్శలు సన్నిహితుడి వైపు మళ్లుతున్న తీరుకు నొచ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. పి.సి.సి. అధ్యక్షుడుగా కాంగ్రెస్ నాయకత్వం వహించిన రెండుసార్లు (1985, 1999) పార్టీని అధికారంలోకి తేలేకపోయానన్న బాధ వై.ఎస్.ది. సీఎల్పీ నేతగా, అప్రకటిత ముఖ్యమంత్రి అభ్యర్థిగా అధికారం సాధించి పెట్టిన 2004 ఎన్నికలు ఈ బాధను తీర్చేశాయి.


ప్రత్యర్థులను పడగొట్టేందుకు ఎంత పెద్ద అస్త్రాన్నైనా ప్రయోగించడానికి వై.ఎస్. వెరవరనడానికి ఉచిత విద్యుత్, తెలంగాణ అంశాలే ఉదాహరణలు. రుతుపవనాల ఆధారంగా బతికే భారతదేశంలో వరుసగా రెండేళ్లు వర్షాలు పడకపోతే ఎంతటి ప్రభుత్వమైనా మట్టికరవాల్సిందే. నాలుగేళ్ల కరవు ఎదుర్కొన్న తెలుగుదేశం పళ్లబిగువున పోరాటం చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ విసిరిన ఉచిత విద్యుత్, తెలంగాణ అస్త్రాలు బ్రహ్మాండంగా పని చేశాయి. అఖండ విజయంతో అధికారానికి వచ్చింది. 2004 తరువాత ఊహించని విధంగా వికసించిన ఆర్థిక వ్యవస్థతో ఇబ్బడిముబ్బడిగా ప్రభుత్వ ఆదాయం పెరిగి వై.ఎస్. ప్రభుత్వానికి ఉచిత విద్యుత్ పెద్ద సమస్యకాలేదు.

రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రులందరిలో విశిష్ట స్థానాన్ని పొందేందుకు శ్రమిస్తున్న వై.ఎస్.కు. అధిష్ఠానం అండదండలు పుష్కలంగా ఉన్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ చరిత్రలో ఎన్నికల నుంచి ఎన్నికల వరకు ముఖ్యమంత్రిత్వం నెరపిన

రికార్డు కూడా వై.ఎస్.కే సొంతం. అరవై ఏళ్లు నిండిన నాయకులు రాజకీయాల్నుంచి రిటైర్ కావాలన్న అభిప్రాయాన్ని యాభై ఏళ్ల వయస్సులో వై.ఎస్. వ్యక్తం చేశారు. వచ్చే ఏడాదికి ఆయనకు 60 నిండుతున్న నేపథ్యంలో...రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, కాంగ్రెస్ తన అవసరం ఆయన్ను రాజకీయాల్లో కొనసాగేలా చేస్తున్నాయి.

## అన్నింటా అండగా సోనియా గాంధీ

కాంగ్రెస్ అధినేత్రి, యు.పి.ఎ.చైర్‌పర్సన్ శ్రీ మతి సోనియా గాంధీ ప్రశంసలు పొందిన ముఖ్యమంత్రి ఎడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్‌లో తిరుగులేని నేతగా నిలిచారు. మేడమ్ సోనియా రాష్ట్ర ప్రభుత్వ పథకాలను మెచ్చుకోవడంతో పాటు వైఎస్ పనితీరును అభినందించడంతోఆ ఆయన అనుచరుల్లో ఆనందం వెల్లివిరిసింది. సీనియర్ ఎదురుదాడిలో ఉక్కిరిబిక్కిరై ఒంటరి పోరాటం చేస్తున్న డాక్టర్ రాజశేఖరునికి అధిష్ఠానం అండదొరికినట్లయింది. తొమ్మిదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్నో అష్టకష్టాలు పడి, చితికిపోయిన కాంగ్రెస్‌కు ప్రజాప్రస్థానం యాత్రతో జవజీవాలు కల్పించిన ఘనత రాజశేఖరునిదే. మండుటెండలో 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని, వారిని ఓదార్చిన వై.ఎస్.కు జనం జేజేలు పలికారు. ఆయన ముఖ్యమంత్రిగా



ప్రమాణం చేసిన తక్షణం అదే వేదికపై నుంచి రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేయడమే కాక 1200 కోట్ల మేర విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో వై.ఎస్ పట్ల జనానికి నమ్మకం ఏర్పడింది. నాలుగేళ్ల పదవీకాలంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చారు. తెలుగుదేశం పాలనలో సేద్యపునీటి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం మినహా కొత్తగా ఒక్క ఎకరానికి కూడా సాగునీరు కల్పించలేదు. వై.ఎస్.ముఖ్యమంత్రి అయిన తరువాత కోటి మూడు లక్షల ఎకరాల భూమిని కొత్తగా సాగులోకి తేవాలనే లక్ష్యంతో జలయజ్ఞాన్ని ప్రారంభించి హరిత విప్లవానికి నాంది పలికారు.

లక్ష కోట్ల రూపాయల వ్యయంతో 52 చిన్న పెద్ద ప్రాజెక్టుల ద్వారా కొత్త ఆయకట్టుతో పాటు 35 లక్షల ఎకరాలను స్థిరీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టుల కోసం తొలి ఏడాది రూ.3320 కోట్లు, రెండవ సంవత్సరంలో రూ.6500 కోట్లు, మూడవ సంవత్సరం రూ.10,040 కోట్లు, నాలుగవ సంవత్సరంలో రూ. 13,002 కోట్లు ఖర్చు చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం చేత మొదట ప్రయోగాత్మకంగా 16 జిల్లాల్లో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటింపచేశారు. మరో 18 జిల్లాల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు.సుపరిపాలనకు శ్రీకారం చుట్టి నిరుపేదలందరికీ గూడు కల్పించాలన్న సమున్నత లక్ష్యంతో ఇందిరమ్మ, అల్పాదాయ వర్గాల కోసం రాజీవ్ గృహకల్ప పథకాల కింద ఇళ్లులేని వారందరికి ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు గత ఉగాది నుండి రాజీవ్ స్వగృహను ప్రారంభించారు. సమాజంలో ఏ ఆధారమూలేని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని 200 రూపాయలకు పెంచి దాదాపు 50 లక్షల మందికి నెలనెలా క్రమం తప్పకుండా ఇస్తున్నారు. అంతేకాక దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న నిరుపేదలందరికీ ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలని సంకల్పించి రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే విప్లవాత్మక పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు.

పట్టణ ప్రాంత విద్యార్థులతో అన్ని రకాల పోటీపడి ఉన్నత ఉద్యోగాలు సంపాదించేలా గ్రామీణ విద్యార్థులను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర నలుమూలా ఐఐటీలు, ట్రిపుల్ ఐటీలు, 21వ శతాబ్దపు గురుకులాల,కస్తూర్బా బాలికల విద్యాలయాలు ప్రారంభించడమే కాక జిల్లాకొక విశ్వవిద్యాలయాన్ని, వైద్య కళాశాలలను

ప్రారంభించారు. పట్టణవాసులతో పోటీపడేలా సాఫ్ట్‌వేర్ రంగంలో పల్లె ప్రాంతాల మానవ వనరుల అభివృద్ధి చేసి సాఫ్ట్‌వేర్ కంపెనీలను ఏర్పాటు చేశారు. అన్ని డిగ్రీ కళాశాలల్లో జవహర్ నాలెడ్జ్ సెంటర్లు, జవహర్ కెపాసిటీ బిల్డింగ్ సెంటర్లను ప్రారంభించారు.

రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల ఎకరాల అసెన్డ్ భూములు పెద్దల చేతుల్లో ఉన్నాయి. భూయజ్ఞం పేరుతో వాటిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు నాందీగా తనకు, తన బంధువులకు చెందిన 1300 ఎకరాల భూమిని ప్రభుత్వానికి దాఖలు పరచి ప్రజల ప్రశంసలు పొందారు. నాలుగు విడతలుగా 6 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పెంచారు. 22 సంవత్సరాల క్రితం రాజకీయ కారణాల వల్ల అప్పటి తెలుగుదేశం నాయకుడు ఎన్టీఆర్ రద్దు చేసిన శాసనమండలిని పునరుద్ధరించారు. ఇందిర క్రాంతిపథం కింద పావలా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు వేలకోట్ల రూపాయల రుణాలు సమకూరుస్తూ వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. పల్లెల్లో మహిళలు స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి వ్యవసాయోత్పత్తులను కూడా మార్కెటింగ్ చేసేస్థాయికి ఎదిగారంటే ఈ పథకం ఎంత జనాదరణ పొందిందో అర్థం చేసుకోవచ్చు. మహిళాశక్తిని గుర్తించిన వై.ఎస్. బాలికా శిశురక్షణ పథకం, చదువులతల్లి, కస్తూరిబా బాలికా గురుకుల విద్యాలయాలు,మహిళల పేరుమీద ఇళ్ల పట్టాల కేటాయింపు, భూముల పట్టాలు జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. బాలింత శిశు మరణాలను తగ్గించేందుకు సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు.

## పల్లెపల్లెకు గ్యాస్

ప్రతి పల్లెకు కేజీ బేసిన్ గ్యాస్...ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం...ప్రతి యువకుడికి ఉపాధి..ప్రతి వృద్ధుడికి, వికలాంగుడికి పింఛన్...జలయజ్ఞ ప్రాజెక్టులు కరవు కాటకాలను రూపుమాపి చరిత్రలో నిలిచిపోవాలి..వెరసి...అందరికీ అన్నీ...జీవనదుల సాక్షిగా నా జీవితం జనానికి అంకితం..ఇదీ..ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి అభిలాష, చట్టసభ ద్వారా ఆయన ప్రజాజీవితంలోకి అడుగుపెట్టి 30 ఏళ్లు అయింది. 30 ఏళ్ల ప్రజా జీవితంలో అనుభవాలు, అనుభూతులు చెబుతూ తన మనోగతాన్ని వై.ఎస్. వెల్లడించారు.

'మహిళల అభ్యున్నతికి ఎంతో చేశాం. ఇంకెంతైనా చేస్తాం. జూలై, ఆగస్టు నాటికి కేజీ బేసిన్ గ్యాస్ అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నాం. ఇది


అందుబాటులోకి వచ్చిన వెంటనే 35 పట్టణాలలో పైప్‌లైన్‌ల ద్వారా గ్యాస్ సరఫరా చేస్తాం. వీటితో పాటు తొలిదశలో ఈ పైప్‌లైన్లు వెళ్లే అన్ని మేజర్ పంచాయతీలకూ వంటగ్యాస్ ఇవ్వాలని అనుకుంటున్నాం. కేజీ బేసిన్ గ్యాస్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం రూ.300 ఉన్న వంటగ్యాస్ సిలెండర్ ధర రూ. 200కు తగ్గే అవకాశం ఉంది. ప్రతి సిలెండర్‌పైనా రూ.100కు తగ్గుతుంది. ఇది మహిళా లోకానికి ఎంతో ఊరట ఇస్తుంది' అని ఆయన వివరించారు. కేజీ బేసిన్ గ్యాస్‌తో రాష్ట్ర విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించనుందన్నారు. తన కల సాకారమైతే..ఉచిత విద్యుత్ అక్కర్లేదని, నా ఆర్థికస్థితికి ఢోకాలేదని రైతు చాటే వరకు ఎన్నేళ్లయినా ఉచిత విద్యుత్తు ఇవ్వవచ్చని' వివరించారు.

'నా ధ్యాస, శ్వాస రైతాంగమే. మరోసారి చెబుతున్నా..కేంద్ర రాజకీయాలకు చేరువ కావాలని,అంతార్జాతీయ నేతలతో కరచాలనం చేస్తూ ఫొటోలు, ఫోజులు ఇవ్వాలన్న కోరికలు నాకు లేవు. తెలుగుగడ్డపై పుట్టిన నేను..తెలుగువారి తలలో నాలుకనై...వారి గుండెచప్పుడు చదవగలిగే ఆత్మీయుడుగా ఉంటేచాలు. నా జన్మ ధన్యమైనట్లే' అని వై.ఎస్. అన్నారు. ఒక ప్రాంతం, ఒక జిల్లా అని కాకుండా, రాష్ట్రంలోని మూడు ప్రాంతాలూ పంటలతో పులకించి పోవాలని, వచ్చే ఏడాది మార్చి నాటికి 47 లక్షల ఎకరాల రైతులకు అదనంగా మేలు కల్పించబోతున్నామని వివరించారు.

## రాష్ట్రానిది భారీ బడ్జెట్


**అన్ని వర్గాలనూ ఆకట్టుకునే రీతిలో పన్నుపోట్లు లేని జనరంజకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం విశేషం. ఇంత భారీ మొత్తంలో బడ్జెట్‌ను అదీ లోటు లేకుండా ప్రతిపాదించడం ఇదే ప్రథమం. ఎంతో ప్రాధాన్యం ఉందని భావిస్తున్న రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి బడ్జెట్‌లో 1980 కోట్ల రూపాయలు కేటాయించడమే కాక నీటి పారుదల రంగానికి విశేష ప్రాధాన్యం ఇస్తూ 16,500 కోట్లు కేటాయించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ. 5,850 కోట్లు కేటాయించి ప్రభుత్వం గృహ నిర్మాణ రంగానికి పెద్దపీట వేసింది. బడ్జెట్‌లో ప్రణాళిక వ్యయం 48,551 కోట్లు కాగా, ప్రణాళికేతర వ్యయం 51,885 కోట్లు, కేంద్ర పన్నుల వాటా 12,597 కోట్లు కాగా, వాణిజ్య పన్నుల లక్ష్యం 37,866 కోట్లుగా చూపారు. బడ్జెట్‌లో జలయజ్ఞానికి 17,875 కోట్లు, విద్యకు 1771 కోట్లు సాంఘిక సంక్షేమ రంగానికి 1293 కోట్లు కేటాయించారు.**

రాష్ట్ర సమతుల్యాభివృద్ధి బడుగువర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశలోనే 2008-09 వార్షిక బడ్జెట్‌లో ప్రాధాన్యతా రంగాలకు



ప్రణాళిక వ్యయం కింది ఇతోధికంగా నిధులు కేటాయించింది. కొత్త పన్నుల లేకుండా, పేదవర్గాల సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి ముఖ్యంగా నీటి పారుదల రంగానికి ఎక్కువ మొత్తంలో నిధులు సమకూర్చింది. రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే దిశలో అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బడ్జెట్‌ను గత ఆర్థిక సంవత్సరం కన్నా దాదాపు 20 వేల కోట్లు పెంచారు. గత ఆర్థిక సంవత్సరం 80,996.60 కోట్ల రూపాయలు కేటాయించగా, ఈ ఏడాది 1,00,436 కోట్ల రూపాయలకు బడ్జెట్ నిధులు పెంచారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీటిని అందించాలన్న లక్ష్యంతో 'జలయజ్ఞం' చేపట్టి 46,00 కోట్లతో ప్రణాళిక రూపొందించి ఆ తర్వాత ప్రాజెక్టుల విస్తరణను బట్టి లక్ష కోట్ల రూపాయలకు పెంచింది. ఐదేళ్లలో ఈ మొత్తం బడ్జెట్ కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా నీటి పారుదల రంగానికి పెద్దపీట వేశారు. అలాగే గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్య రంగాలకు గత ఏడాది కన్నా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించారు.

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న సాగునీటి పారుదల శాఖకు 27 శాతం నిధుల పెంపుదలతో 13,002 కోట్ల నుంచి 16,500 కోట్ల రూపాయలకు



పెంచింది. అలాగే గృహ నిర్మాణానికి 22 శాతం నిధులు పెంచి 4,794 కోట్ల నుంచి 5,850 కోట్ల రూపాయలు,గ్రామీణాభివృద్ధికి 68 శాతం పెంపుదలతో 2,278 కోట్ల నుంచి 3,838 కోట్ల రూపాయలు కేటాయించింది. వ్యవసాయం దాని అనుబంధ రంగాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇతోధికంగా నిధులు పెంచింది. గత ఏడాది కన్నా 144 శాతం నిధుల పెంపుతో రూ.1,116 కోట్ల నుంచి రూ. 2,723 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖకు 57శాతం పెంపుతో రూ. 826 కోట్ల నుంచి రూ.1293 కోట్లు బీసీ సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి 77 శాతం నిధుల పెంపుతో రూ.199 కోట్ల నుంచి రూ. 353 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే మహిళా శిశు సంక్షేమానికి 42 శాతం పెంపుదలతో రూ. 460 కోట్ల నుంచి రూ. 656 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 47 శాతం నిధుల పెంపుదలతో రూ. 120 కోట్ల నుంచి రూ. 175 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రణాళికా కేటాయింపుల్లో సంక్షేమ పథకాలకు భారీగానే నిధులు కేటాయించారు. పింఛన్‌లు బడ్జెట్‌ను రూ.810 కోట్ల నుంచి రూ.1390 కోట్లకు, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పథకానికి రూ. 800 కోట్ల నుంచి రూ.1500 కోట్లకు పెంచారు.

పారిశ్రామికాభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో రవాణా శాఖ బడ్జెట్‌ను రూ. 1084 కోట్ల నుంచి రూ. 1914 కోట్లకు, ఇంధన

శాఖకు రూ. 231 కోట్ల నుంచి రూ. 363 కోట్లకు నిధుల పెంచింది. విద్య, వైద్య రంగాలకు కూడా ఎంతో ప్రాధాన్యత కల్పించిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులను గతంలో ఎన్నడూ లేని విధంగా పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కూడా మెరుగైన విద్యను అందించేందుకు, విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఈ శాఖ నిధులను 115 శాతం పెంపుదలతో రూ.823 కోట్ల నుంచి రూ.1771 కోట్లకు పెంచింది. ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం, వైద్య శాఖ బడ్జెట్‌ను కూడా భారీగా పెంచింది. కొత్త అస్పత్రుల నిర్మాణం, వైద్య పరికరాల కొనుగోలు, ఔషధాల సరఫరా కోసం వైద్య శాఖ బడ్జెట్‌ను 73 శాతం పెంచి రూ.760 కోట్ల నుంచి రూ.1315 కోట్లు కేటాయించింది. పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యంగా ఐటి రంగాన్ని అగ్రస్థానానికి తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖకు రికార్డు స్థాయిలో 366 శాతం పెంపుదలతో రూ.85 కోట్ల నుంచి రూ. 397 కోట్లకు బడ్జెట్‌ను భారీగా పెంచింది. తెలుగుదేశం ప్రభుత్వం ఐ.టి. ప్రాజెక్టులను రాష్ట్రానికి తెచ్చి ప్రోత్సహించిన రీతిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధిక ప్రాధాన్యతనిచ్చి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు బడ్జెట్ కేటాయింపులను ఊహించని రీతిలో పెంచింది. కాంగ్రెస్ పార్టీ అధికారానికి రాగానే ఐ.టి. రంగం కుంటుపడుతుందనే ప్రచారాన్ని తిప్పికొడుతూ రాజశేఖరరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో నిధుల కేటాయింపునకు తన ఆమోదం తెలిపారు.

## కొత్త పన్నులు లేని మిగులు బడ్జెట్

ఎటువంటి కొత్త పన్నులను ప్రతిపాదించకుండా, గత నాలుగు బడ్జెట్‌లను ప్రవేశపెట్టినట్లే ఈసారి కూడా ఎటువంటి కొత్త పన్నులను విధించాలని కానీ, ప్రస్తుతమున్న పన్నులను పెంచాలని కాని ప్రతిపాదించకుండా వరుసగా నాలుగవ సంవత్సరానికి కూడా రిజర్వ్ బ్యాంకు నుంచి ఎటువంటి సాధనోపాయాల అడ్వాన్స్‌లను తీసుకోకుండా రాష్ట్ర ఆర్థిక అవసరాలను నిర్వహించగలుగుతున్నది. విద్యుత్ వినియోగదారులలోని ఏ వర్గం వారికి విద్యుత్ చార్జీలను గత నాలుగేళ్ల కాలంలో పెంచకపోవడం రాష్ట్ర చరిత్రలోనే ఒక అపూర్వ సంఘటన. రాష్ట్రం ప్రతి సంవత్సరం రైతులకు 1000 కోట్ల యూనిట్ల విద్యుత్‌ను రైతులకు ఉచితంగా సరఫరా చేస్తున్నది. పారిశ్రామిక విద్యుత్ చార్జీలను తగ్గించింది. సంక్షేమ పింఛన్‌దారుల సంఖ్య 47.89 లక్షలకు చేరింది. ఆహార సబ్సిడీ కూడా బాగా

పెరిగింది. అదే విధంగా నాలుగేళ్లలో గృహ నిర్మాణం, సాగునీటి రంగాలకు బడ్జెట్ కేటాయింపులు అనేక రెట్లు పెరిగాయి. ఆర్థికపరంగాను, సంఖ్యాపరంగాను ఇదివరకెప్పుడు చేయనన్ని కార్యక్రమాలను రైతులు, చేనేత కార్మికులు, చేతివృత్తులు, ఇతర నిరుపేద వర్గాలకు అమలు చేయడానికి ప్రభుత్వం భారీ ఎత్తున ఉపక్రమించింది. ఇంతపెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ దశాబ్దకాలం అంటే 1994 నుంచి 2004 వరకు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిపై దుష్ప్రభావాన్ని చూపిని రెవెన్యూ లోటును పూడ్చి 2006-07 సంవత్సరం నాటికి సుమారు రూ. 2800 కోట్ల రెవెన్యూ మిగులును సాధించడం సంతోషకరం. గత ఏడాదితోను, జాతీయస్థాయి వృద్ధి రేటుతోనూ పోల్చి చూస్తే ఈ సంవత్సరం ఆర్థిక వ్యవస్థ అత్యధిక వృద్ధి రేటును సాధించింది. ఈ వృద్ధి రేటుకు వ్యవసాయం, పారిశ్రామిక, సేవల రంగాలు మూడూ అధిక వృద్ధిని సాధించి తమ వంతు సహకారం అందించారు. సామాజిక,ఆర్థిక సమానత్వాన్ని పెంపొదించాలనే లక్ష్యంలో భాగంగా సబ్సిడీ బియ్యం పథకం, రైతులకు ఉచిత విద్యుత్, సబ్సిడీతో కూడిన వడ్డీ పథకాలు,ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య సంరక్షణ నెట్‌వర్క్‌ను నిరుపేదలకు విస్తరింప చేయాలని నిర్ణయించింది. వీటితో పాటు సాగునీరు, గృహ నిర్మాణం,పింఛన్లు, బి.సి, ఎస్సీ, ఎస్టీలకు ఉపకార వేతనాల కోసం రాష్ట్ర ప్రణాళిక వ్యయాన్ని సాగించాలని నిర్ణయించారు.

## వై.ఎస్.ప్రాజెక్టులకు రోశయ్య కాసుల గలగలలు

వై.ఎస్. ప్రాజెక్టు కలల సాఫల్యానికి రోశయ్య కాసులు గలగల రాల్చారు. ముఖ్యమంత్రి మానస పుత్రికలు సాగునీటి ప్రాజెక్టులు,ఇందిరమ్మ ఇళ్లకు 2008-09 వార్షిక బడ్జెట్‌లో అగ్రతాంబూలం లభించింది. వ్యవసాయ రంగానికి గతం కంటే 257 శాతం అధిక కేటాయింపులు లభించాయి. వైద్య ఆరోగ్య రంగాలకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి 73 శాతం అధికంగా నిధుల మంజూరు చేశారు. పేదవానికి కడుపు నింపే లక్ష్యంతో ప్రతిపాదించిన రెండు రూపాయల బియ్యం పథకం కింద బియ్యం సబ్సిడీని రూ. 1980 కోట్లుగా నిర్ణయించారు. విద్యుత్ వెలుగులకు రూ. 2385 కోట్ల రూపాయల సబ్సిడీ లభించింది. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటి పర్యాయం లక్ష కోట్ల రూపాయలకు మించి ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయంతో రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన జరిగింది. ప్రణాళికేతర వ్యయం కింద రూ. 51,885 కోట్లు, ప్రణాళిక పద్దు కింద రూ. 48,551 కోట్లను ప్రభుత్వం వ్యయం

చేయనుంది. దీనివల్ల రూ. 709 కోట్లు రెవెన్యూ మిగులు తేలింది.ద్రవ్యలోటు రూ. 9,657 కోట్లుగా అంచనా వేశారు. సంవత్సర లావాదేవీలన్నిటినీ లెక్కలోకి తీసుకుంటే రూ.134 కోట్లు మిగులు తేలుతుందని, 2007-08 సవరించిన అంచనాల మేరకు ముగిసిన రూ. 14 కోట్ల లోటు పోను 2008609 వార్షికాంతానికి రూ. 120 కోట్లు మిగులు తేలుతుందని అంచనా. గడచిన దశాబ్దన్నర సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ సాధించిన ఘనత వై.ఎస్. ప్రభుత్వానిదే. పన్నుపోటు కాని, లోటు కాని లేని బడ్జెట్‌ను ప్రతిపాదించి ఆర్థిక మంత్రి కె.రోశయ్య కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో 13 పర్యాయాలు బడ్జెట్ సమర్పించిన ఆర్థిక మంత్రి రోశయ్య రికార్డు సృష్టించారు. విద్యా రంగానికి రూ. 1771 కోట్లు, వైద్య ఆరోగ్య రంగానికి రూ. 1315 కోట్లు కేటాయించి ప్రభుత్వం తమ ప్రాధాన్యతను వివరించింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ. 2723 కోట్లు కేటాయించి ప్రేమను వెల్లడించారు.

అదే విధంగా సంక్షేమ రంగాలకు గత ఏడాది కంటే 55 శాతం అధికంగా నిధులు కేటాయించి తమది సంక్షేమ ప్రభుత్వమని మరోసారి చాటి చెప్పింది. గ్రామీణ, పట్టణాభివృద్ధి రంగాలకు సమ ప్రాధాన్యాతనిచ్చింది. సమాచార సాంకేతిక శాఖకు రూ. 397 కోట్లు, రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మొత్తం 22 జిల్లాల్లో 80 లక్షల మందికి 100 రోజుల ఉపాధి కల్పించాలని సంకల్పించి, రూ.3000 వేల కోట్లు ఖర్చు చేయాలని ప్రతిపాదించి రాష్ట్ర వాటాగా బడ్జెట్ అంచనాలలో రూ.300 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మౌలిక సదుపాయాల కల్పన కింద రహదారులు, భవనాల శాఖకు రరరూ. 1445 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ. 549 కోట్లు,విమానాశ్రయాల అభివృద్ధికి రూ. 60 కోట్లు, ఓడరేవుల అభివృద్ధికి రూ. 65.24 కోట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించింది, ఉపాధి కల్పనకు రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం కింద యువతకు శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి రూ. 130 కోట్లు, రాజీవ్ యువశక్తి పథకం కింద రూ.87.50 కోట్లు కేటాయించింది.

మారుమూల, వెనుకబడిన ప్రాంతాలలో యువత తీవ్రవాదం వైపు ఆకర్షితులు కాకుండా ఉపాధి కల్పించేందుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలకు రూ. 87.50 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి 75 వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. అదే విధంగా వృద్ధులు, అనాథలు, అభాగ్యులకు ఆసరా కల్పించేందుకు అందిస్తున్న పింఛన్‌లకు ఈ ఏడాది రూ. 6.44 కోట్లు కేటాయిస్తూ

బడ్జెట్‌లో ప్రతిపాదించింది. అదే విధంగా చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం కింద రూ. 34.40 కోట్లు, చేనేతలకు పావలా వడ్డీ పథకం కోసం మరో 16.09 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మహిళా సాధికారిత కార్యక్రమం కింద స్వయం సహాయక సంఘాలకు 10 వేల కోట్ల రూపాయల రుణం అందించాలని సంకల్పించి వడ్డీ సబ్సిడీ కోసం బడ్జెట్‌లో రూ. 250 కోట్లు కేటాయించింది. పట్టణాభివృద్ధి పథకం కింద అనుమతి పొందిన రూ. 8,340.2 కోట్లు విలువైన ప్రాజెక్టులను చేపట్టేందుకు బడ్జెట్‌లో రూ. 1500 కోట్లు కేటాయించింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యతా క్రమం కింద పలు కార్యక్రమాలు అమలు చేయాలని నిర్ణయించింది. ఇందిరక్రాంతి పథకాన్ని పట్టణాలకు కూడా విస్తరింప చేయాలని కూడా ప్రతిపాదించింది.

## రోశయ్య రికార్డు

*శాసనసభలో 13సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి రాష్ట్ర ఆర్థిక మంత్రి కె. రోశయ్య చరిత్ర సృష్టించారు. ఈ అరుదైన రికార్డును సొంతం చేసుకుని చరిత్ర పుటల్లో ఆయన స్థానం పదిలపరచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అయిదేళ్లు వరుసగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కూడా ఆయనదే. ప్రకాశం జిల్లా చీరాల నుంచి ఆయన శాసనసభకు ఎన్నికయ్యారు. గతంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, నేదురుమల్లి జనార్ధనరెడ్డి మంత్రివర్గాలలో ఆయన ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు.*

*ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి మంత్రిమండలిలలో కూడా వరుసగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒక ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌తో కలిపి ఇంతవరకు 13సార్లు వార్షిక బడ్జెట్‌ను ప్రవేవపెట్టారు. దేశంలో ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యది కాగా, ఆయన తరువాత పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి హాషీందాకు ఆ ఘనత దక్కుతుంది. ఆయన ఇప్పటి వరకు 8సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రిగా అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనతతో పాటు, ఎవరి క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నా అందులో నెంబర్ 2గా ఉండడం మరో విశేషం.*

## కడపకు పండగే !

రాష్ట్ర బడ్జెట్‌లో ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి సొంత జిల్లా కడపకు ఈసారి ఇతోధిక కేటాయింపులు జరిగాయి. నీటిపారుదల, విద్యా, పురపాలక, మౌలిక వసతుల శాఖ పరిధిలోని ప్రాజెక్టులు, పనులకు నిధులు దక్కాయి. కడప జిల్లాలోని ప్రాజెక్టులకు కూడా నిధుల కేటాయింపులో చాలా ప్రాధాన్యమిచ్చారు. ఈ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ రూ.1516 కోట్లు కేటాయించారు. ఇందులో గాలేరు–నగరికే రూ.1070 కోట్లు ప్రత్యేకించారు. కడప విమానాశ్రయానికి రూ. 2 కోట్లు కేటాయించారు. వై.ఎస్. నియోజకవర్గ కేంద్రం పులివెందులలో ఇందిరాగాంధీ పేరుతో 644 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న పశువుల పరిశోధన కేంద్రానికి రూ.100 కోట్లు, ఇడుపులపాయల ఏర్పాటు చేస్తున్న ట్రిపుల్ ఐటీకి రూ.100 కోట్లు బడ్జెట్‌తో ప్రత్యేకించారు. పులివెందుల పురపాలక సంఘానికి బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.39 కోట్లు కేటాయించారు. రెండేళ్ల క్రితం పురపాలక సంఘంగా అవతరించిన ఈ పట్టణంలో భూగర్భ మురుగునీరు పారుదల వ్యవస్థకు, రహదారులకు గత ఏడాది రూ.39 కోట్లు కేటాయించారు. పనులు జరుగుతున్నాయి. అదే మొత్తాన్ని కొత్త బడ్జెట్‌లోనూ చూపించారు. జిల్లా కేంద్రంలో రోడ్ల విస్తరణ కోసం రూ.4.50 కోట్లు కేటాయించారు. ఇప్పటికే రూ.3.5 కోట్లతో పులివెందులలో రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడం విశేషం.

## మహిళకు అందలం

అమెరికా అధ్యక్షుడు జార్జి డబ్ల్యు. బుష్ గత ఏడాది రాష్ట్ర రాజధాని సమీపంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించినప్పుడు అక్కడి స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చూసి ఆశ్చర్యపోయారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రానికి చెందిన మహిళలు పొదుపు ఉద్యమం ద్వారా తమ ఆర్థిక స్థితిగతులను పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన స్వయం సహాయక సంఘాల మహిళల అభ్యున్నతి గురించి జార్జి బుష్ మాటల్లోనే చెప్పాలంటే మన తల్లులు, అక్కా చెల్లెళ్లను సాధనాలుగా చేసుకుని వారిని అభివృద్ధిలో భాగస్వాములను

చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. ఈ తరహాలో ప్రపంచ దేశాలన్నీ మహిళా శక్తిని ప్రగతికి సోపానంగా వాడుకోవాలి.

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు పాల్ విల్లోవిష్ కూడా మన గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు సాధిస్తున్న ప్రగతి చూసి ఆశ్చర్యపోయారు. గ్రామాలకు వెళ్లి అక్కడి పూరి గుడిసెలలో మహిళలను కలుసుకుని వారి స్వీయ అనుభవాలు తెలుసుకున్న విల్లోవిష్, మహిళల ద్వారా సమాజంలో అత్యంత వేగంగా మార్పులు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు. చెప్పకోవడానికి చాలా ఆశ్చర్యంగా ఉంటుంది కానీ చిన్న మొత్తంలో మొదలైన పొదుపు ఒక మహా ఉద్యమంగా మారి బడుగుల బలహీనవర్గాల జీవితాలనే పూర్తిగా మార్చి వేసింది. ఎక్కడో నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన చిన్న పొదుపు కార్యక్రమం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఊడల మాదిరిగా విస్తరించింది. కొన్ని వేల గ్రామాలలోని లక్షలాది మహిళలు ఈ పొదుపు ఉద్యమం వల్ల సుఖసంతోషాలతో చల్లగా జీవిస్తున్నారు.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన తరువాత ఈ పొదుపు ఉద్యమం మరింత విస్తృతంగా మహా కెరటంలా మారింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల సుమారు కోటి మంది మహిళలతో ఆరున్నర లక్షల స్వయం సహాయక సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్నాయి. స్వయం సహాయక సంఘాల మహిళలు తాము తయారు చేసిన ఉత్పత్తులను అమ్మి మార్కెట్ చేసుకోవడంతో పాటు ఆర్థికంగా బలపడేందుకు అవసరమైన సహాయ సహకారాలన్నిటిని శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అందచేస్తోంది. ఈ మహిళల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయాలన్నదే అయన ఆకాంక్ష. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయడమే తన లక్ష్యమని చెప్పిన ముఖ్యమంత్రి తన అక్కలు, చెల్లెళ్ల కళ్లలో వెలుగు చూసేందుకే స్వయం సహాయక సంఘాలకు ఇంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

మహిళలు స్వయంగా తమ కాళ్లపై తాము నిల్చోవాలంటే వారికి తక్కువ శాతం వడ్డీకి రుణాలు ఇప్పించడమే పరిష్కార మార్గమని భావించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి పావలా వడ్డీకే రుణాలను అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంత తక్కువ వడ్డీకి రుణాలు సాధ్యమా అని కనుబొమ్మలు ఎగురవేసిన వారికి పావలా వడ్డీ రుణాలు ఇప్పిస్తూ ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని శ్రీ రాజశేఖరరెడ్డి నిరూపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చేనాటికి

12 శాతం వడ్డీకి రుణాలు లభిస్తుండగా, ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు శ్రీ రాజశేఖరరెడ్డి పావలా వడ్డీకే రుణాలు ఇప్పిస్తున్నారు.

పావలా వడ్డీకి మహిళల నుంచి లభిస్తున్న ఆదరణ ఇంతా అంతా కాదు. తీసుకున్న రుణాలను కచ్చితంగా చెల్లిస్తుండడంతో వాణిజ్య బ్యాంకులు కూడా వెనువెంటనే రుణాలు ఇస్తున్నాయి. రూ. 6500 కోట్ల మేర రుణాలను కేవలం పావలా వడ్డీకే ఇచ్చాయంటే దీని వెనకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు, ఇలా ఇస్తున్న రుణాల వసూళ్లుకూడా 97 శాతానికి చేరుకున్నాయి. 2006-07 ఆర్థిక సంవత్సరంలో 3 వేల కోట్ల లింకేజీని ఇప్పించిన రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లలో 150 కోట్ల రూపాయలు పావలా వడ్డీకి సబ్సిడీ కింద వాణిజ్య బ్యాంకులకు చెల్లించింది. గతంలో వివిధ పథకాలు ఉన్న స్వయం సహాయక సంఘాలన్నింటిని 'ఇందిరా క్రాంతి పథం' పేరిట ఒకే గొడుగు కిందికి తీసుకు వచ్చిన ఘనత కూడా శ్రీ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదే. 'ఇందిరాక్రాంతి పథం' అమలుకు గ్రామీణ దారిద్ర్య నిర్మూలన సంస్థ (సెర్ప్) పేరిట ఒక ప్రత్యేక సంస్థను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పింది. దుర్భర దారిద్ర్య పరిస్థితులున్న 22 జిల్లాల్లోని 914 మండలాలలో ప్రస్తుతం ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల సహాయాన్ని తీసుకుంటున్నారు.


రాష్ట్రంలో మహిళల పొదుపు ఉద్యమంలా సాగుతోంది. మహిళా సాధికారత దిశగా ముందడుగు వేస్తున్న మహిళలు ఈ సంఘాల్లో చేరడానికి ఉత్సాహం చూపుతున్నారు. పొదుపు చేయడంతో పాటు సామాజిక అంశాల్లో కూడా మహిళలు ముందడుగు వేస్తున్నారు. రాష్ట్రంలో 1992లో మహిళల పొదుపు ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. గడిచిన ఈ మూడు సంవత్సరాల్లో ఆ ఉద్యమం వికసిస్తోంది. 1992ల పదుల సంఖ్యలో ప్రారంభమైన మహిళా స్వయం సహాయక సంఘాలు ఇంతింతై నేడు లక్షల సంఖ్యకు చేరుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6.99 లక్షల మహిళా సంఘాలున్నాయి. ఇందులో 89 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య భారీగా పెరగడంతో వారు సాధించిన ఆర్థిక పురోగవృద్ధికి తార్కాణంగా చెప్పవచ్చు. వచ్చే ఏడాదిన్నరలో ఈ సంఖ్యను కోటికి పెంచాలన్నది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కోటి మంది మహిళలకు పావలా వడ్డీతో లక్ష కోట్ల రూపాయలు రుణాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. పావలా

వడ్డీకే రుణాలు అందించి మహిళా అభివృద్ధికి ప్రభుత్వం దోహదపడుతోంది.

వడ్డీ వ్యాపారుల బారి నుండి పేద మహిళలను విముక్తి చేయడం కోసం రాష్ట్రం ప్రభుత్వం 2004 జూలై నుండి స్వయం సహాయక బృందాల సభ్యులకు పావలా వడ్డీ కింద రుణాలను అందచేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ. 1100 కోట్లు, రెండో సంవత్సరం 2 వేల కోట్లు, మూడవ సంవత్సరం రూ.3400 కోట్లు పావలా వడ్డీ కింద రుణాలుగా అందించింది. ఈ ఏడాది పావలా వడ్డీ కింద 7 వేల కోట్ల రూపాయలు ఇస్తోంది. వచ్చే ఏడాది 10 వేల కోట్ల రూపాయలను అందించబోతోంది. పావలా వడ్డీ రాయితీ పథకాన్ని గ్రామీణ మహిళలకే పరిమితం చేయకుండా పట్టణ ప్రాంతాలకు సైతం విస్తరింప చేసింది. దేశంలోని స్వయం సహాయక బృందాల్లో 35 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఈ బృందాలు చేపడుతున్న కార్యక్రమాల వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతోంది. మొదట్లో పొదుపుతో ప్రారంభమైన మహిళా స్వయం సహాయక బృందాల ఉద్యమం ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ అంతటా సామాజికోద్యమ రూపాన్ని సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 6.99 లక్షల మహిళా స్వయం సహాయక బృందాలలో నిరుపేదలైన 89 లక్షల మంది మహిళలున్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం స్వయం సహాయక బృందాలను బ్యాంకులకు అనుసంధానించడం ద్వారా సూక్ష్మ రుణాలు ఇప్పించే కార్యక్రమం రాష్ట్రంలో 1998-99 నుంచి పెద్ద ఎత్తున చేపట్టింది. స్వయం సహాయక బృందాలకు రుణాలివ్వడానికి జాతీయ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు ముందుకు వచ్చాయి. ఈ కార్యక్రమం కింద బ్యాంకులు 8 శాతం నుంచి12 శాతం దాకా వడ్డీ రేట్లపై రుణాలు ఇస్తున్నాయి. అయితే అంత వడ్డీ రేటును భరించడం ఈ బృందాలకు కష్టమైంది. ఈ వడ్డీ భారాన్ని తగ్గించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలు తీసుకునే రుణాలపై వడ్డీ రాయితీ కల్పించడానికి 2004-05లో పావలా వడ్డీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద స్వయం సహాయక బృందాలు తీసుకున్న రుణాలపై సంవత్సరానికి 3 శాతం కంటే ఎక్కువ వడ్డీని చెల్లిస్తున్న వారికి రాయితీ రూపంలో ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. పావలా వడ్డీ పథకం ద్వారా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నాయి. రుణాలు సక్రమంగా వసూలు కావడంతో బ్యాంకులు స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం అందచేయడానికి ఉత్సాహంగ ముందుకు వస్తున్నాయి.

# పెన్షన్లు

గూడు చెదిరి, గుండె అదిరి జీవితాలు తెగిన గాలిపటంలాగా దారి తప్పాయి. ఫలించని రెక్కల కష్టంతో చివరికి వారిలో తీరని వేదన మిగిల్చింది. నిరాశ నిస్పృహలతో ఆదరణ కరవై, ఒంటరితనాన్ని అనుభవిస్తూ, వెనుక ముందు ఆదుకునే వారు ఎవరూ లేక ఒకవైపు, కన్నబిడ్డల ఆదరణకు కూడా నోచుకోకుండా మరోవైపు అనాథలుగా దిక్కులేని జీవితాన్ని గడుపుతున్న వారందరు ఎన్నికల



ముందు వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిర్వహించిన పాదయాత్రలో ఎదురుపడిన వారే. రెక్కలు తెగిన పక్షుల్లాగా కనిపించిన వారి కళ్లలోని ఆవేదనను ఆనాడు ఆయన హృదయాన్ని కదిలించింది. సమాజంలో వారికి సరైన స్థాయిని కల్పించాలని ఆరోజే ఆయన భావించారు. వారు ఆర్థికంగా నిలదొక్కుకున్న రోజు ఎవరిపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో బతకగలుగుతారని ఆరోజే పరితపించింది.

అనుకున్న విధంగా ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వై.ఎస్. మనస్సాక్షిగా చేసిన వాగ్దానం ప్రకారం గతంలో ఇస్తున్న పింఛన్ సొమ్మును రూ. 75 నుంచి రూ. 100 కు, అనతి కాలంలోనే రూ. 200లకు పెంచడం జరిగింది.

గత ప్రభుత్వంలో ఆరు మాసాలకు ఒకసారి జరిగే జన్మభూమిలాంటి కార్యక్రమం సందర్భంగా పింఛన్లు ఇస్తున్నారంటే మైళ్ల కొద్ది దూరం ప్రయాణించి, ఆ కొద్దిపాటి పింఛన్ సొమ్ముకోసం చకోర పక్షుల్లాగా ఎదురు చూసిన రోజులు జ్ఞాపకం ఉండి ఉంటుంది. నేడు ప్రతి నెలా కచ్చితంగా 1వ తేదీన గ్రామంలోనే నెలకు 200 రూపాయల పింఛన్ సొమ్ము ఇస్తున్నారు. నాటి ప్రభుత్వంలో గ్రామంలో ఎవరికైనా కొత్తగా పింఛన్ సొమ్ము మంజూరు కావాలంటే, అంతకు ముందు వస్తున్న పింఛన్‌దారు లెవరైనా మరణిస్తే తప్ప కొత్తగా పింఛన్ సొమ్ము మంజూరు కాకపోయేది. ఈరోజు ఇందుకు పూర్తిగా విరుద్ధం. ప్రతి గ్రామంలో ఇంటింటికి సమగ్రమైన సర్వే జరిపి 65 ఏళ్లు వయస్సు పైబడి అనాథలుగా ఉన్నవారు,భర్తను కోల్పోయి వితంతువులుగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నవారు, 5 సంవత్సరాల వయస్సు పైబడి, 40 శాతం అంగవైకల్యం కలిగిఉన్న ప్రతి వికలాంగులు,50 ఏళ్ల వయస్సు వరకు చేనేత మగ్గంపై నిర్విరామంగా శ్రమించి ఆపై వయస్సు మీదపడి ఇంకా శ్రమించలేని స్థితిలో ఉన్న చేనేత కార్మికులందరికీ కూడా ప్రభుత్వం నెలకు రూ. 200 పింఛన్ సొమ్ము ఇస్తున్నది.

ఈ ప్రభుత్వం ఏర్పాటైన మొదటి సంవత్సరంలో 18.97 లక్షల మందికి , రెండవ సంవత్సరంలో 21.97 లక్షలు, మూడవ సంవత్సరంలో 31.23 లక్షలు, నాలుగవ సంవత్సరంలో 47.90 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయడమైనది. పింఛన్ సొమ్ము ద్వారా ప్రభుత్వం వారిలో ఆత్మ స్థయిర్యాన్ని పెంపొందించింది. ధైర్యంతో సమాజంలో తాము తలెత్తుకుని జీవించే మార్గాన్ని వారికి కల్పించింది. కన్నవాళ్లే ఆదరించకుండా పోతున్న ఈ రోజుల్లో ప్రభుత్వం వారికి ఆపన్నహస్తాన్ని అందించింది.

రాష్ట్ర మొత్తంలో ప్రస్తుతం 48 లక్షల మందికి నెలకు రూ. 200 చొప్పున ఏడాదికి రూ. 1152 కోట్లు పింఛన్ రూపంలో పంపిణీ చేయడం జరుగుతున్నది. ఈ పింఛన్‌లు అన్నీ గ్రామంలోనే ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగి వేతనం మాదిరిగానే ఈ ప్రభుత్వం అందచేస్తున్నది. ఇందిరమ్మ 3వ విడత కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లోని వార్డుల్లో మరో 15 లక్షల మందికి పింఛన్లు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. తద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.1260 కోట్లు అదనపు భారం పడుతున్నప్పటికీ ఈ భారాన్ని ప్రభుత్వం మోయడానికి ధృడనిశ్చయంతో ఉంది.

ఇందుకు అందరి ఆశీస్సులు, తోడ్పాటు ఎంతో అవసరం.ప్రజల సహకారం లభించినంత కాలం ఈ ప్రభుత్వం మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ పేదలపాలిటి పెన్నిధి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ అడుగుజాడల్లో పయనిస్తూ ఆమె కన్న కలలని నిజం చేయడానికి ఎల్లవేళలా శ్రమించడానికి సిద్ధంగా ఉంటుంది.

## ఆర్టీసీకి లాభాలు

ప్రభుత్వ రంగంలోని ప్రతిష్ఠాత్మకమైన ప్రజా రవాణా సంస్థ ఆర్టీసి 2007–08 ఆర్థిక సంవత్సరకాలంలో రూ. 135 కోట్లు లాభాలన ఆర్జించింది. నిరర్థకంగా ఉన్న స్థిరాస్తులను ఆదాయ వనరులుగా మలచుకుంటూ, పేరుకుపోయిన రూ. 1398 కోట్ల నష్టాలను పూడ్చుకోవడంపై దృష్టి కేంద్రీకరించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అదనంగా మూడు వేల కొత్త బస్సులను కొనుగోలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. అంతర్గత, రవాణేతర ఆదాయ వనరులను భారీగా పెంచుకోవడం కోసం అధికారులు, సిబ్బంది ఇష్టంతో కష్టపడి పనిచేస్తున్నారు. ఆదాయ వనరులు పెంచుకోవడం కోసం అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటిని సద్వినియోగపరుచుకునే ప్రయత్నంలో ఉన్నందున ఇంధన భారం పెరిగినప్పటికీ బస్ ఛార్జీలు పెంచాలని యోచించడంలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ రాయితీల రూపంలో ఆర్టీసి రూ. 436 కోట్లు లబ్ధి పొందింది. హైదరాబాద్ నగరంలో 41 కేంద్రాల్లో బహుళ ప్రయోజన కరమైన బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టీసి పాత పరిపాలనా కార్యాలయం స్థలాన్ని బిఓటి పద్ధతిలో దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా రూ. 500 కోట్లు ఆర్జించనున్నది. బస్సులపైన ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం రూ. 100 కోట్లకు పెరిగింది. పేరుకుపోయిన నష్టాలను పూడ్చుకున్న అనంతరం సంస్థ అవసరాల కోసం పబ్లిక్ ఇష్యూకు వెళ్లి నిధులు సమకూర్చుకోవాలనే ఆలోచన పడింది. గత పదేళ్లుగా సంస్థ నష్టాల బారిన పడుతూ వస్తోంది. ప్రణాళికమైన విధానాలు కచ్చితంగా పాటించడంతో ఆక్యుపెన్సీ రేషియో 68 శాతం నుంచి 72కు పెరిగింది. రోజుకు కోటి 34 లక్షల మందిప్రయాణికులను చేరవేస్తూ లాభాలను ఆర్జించారు. జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్ నుండి మూడు వేల కోట్ల మొత్తాన్ని ఆర్టీసి బహుళ ప్రయోజనకర ప్రయాణికుల టెర్మినల్స్ ఏర్పాటు కోసం పొందనున్నది. ఆర్టీసి ప్రవేశపెట్టిన పల్లె వెలుగుల బస్సులు ఆదరణ పొందాయి.

గ్రామీణ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఈ బస్సులను రూపొందించారు. ఆర్టీసికి ఉన్న మొత్తం బస్సుల్లో 86 శాతం పల్లె వెలుగు బస్సులు ఉన్నాయి. సంస్థ చరిత్రలోని 75 ఏళ్ల కాలంలో ఎర్రబస్సు స్థానం చిరస్మరణీయం. అదే ఆర్డినరీ బస్సు. పాడి పంటలకు చిహ్నంగా ఆకుపచ్చ, తెలుపు రంగులతో 'పల్లె వెలుగు' గా రూపం దాల్చింది. రాష్ట్రంలో 12 వేల పల్లె వెలుగు బస్సులు తిరుగుతున్నాయి. ఈ సంవత్సరం మూడు వేల కొత్త బస్సులు ప్రవేశపెట్టారు. వచ్చే సంవత్సరం మరో మూడు వేల బస్సులు కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారు. అన్ని స్థాయిల్లో సంస్థ సామర్థ్యం పెరిగింది. సంస్థ అస్తులను అమ్ముకోకుండా వాణిజ్యపరంగా వాటిని ఆదాయ వనరులుగా వృద్ధి చేస్తున్నారు. రవాణేతర ఆదాయం పెంపు పైన ప్రధానంగా దృష్టి పెట్టడం వల్లనే సంస్థ నష్టాలను అధిగమిస్తున్నది. కోట్లాది ప్రజల ఆదరణ పొందిన ఆర్టీసిని మరింతగా వృద్ధి చేయడానికి కార్మికులు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. పల్లె వెలుగుల ప్రవేశంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేటు వాహనాలపై వెళ్లే వారి సంఖ్య తగ్గింది. లాభాలు రావడంతో ప్రధాన భూమిక పాత్ర పోషించిన కార్మికులందరికి తగిన ప్రోత్సాహక బహుమతులు అందచేసేందుకు రంగం రెడీ.

## నౌకాశ్రయాలపైనా ప్రేమ

రాష్ట్రంలో నౌకాశ్రయాల వద్ద మౌలిక వసతులు కల్పించడానికి బడ్జెట్‌లో రూ. 65.24 కోట్లను కేటాయించారు. కాకినాడ నౌకాశ్రయం అభివృద్ధి పనులకు రూ. 5.50 కోట్లు, గంగవరంనకు రూ. 14 కోట్లు ప్రతిపాదించారు. కృష్ణపట్నం వద్ద పనుల కోసం రూ. 55 కోట్లు కేటాయించగా అందులో పోర్టును కలిపేలా నాలుగు లైన్‌ల రోడ్ల నిర్మాణానికి రూ. 15 కోట్లను వ్యయం చేయనున్నారు. మచిలీపట్నం నౌకాశ్రయానికి రూ. 5 కోట్లు, నిజాంపట్నంనకు రూ. 5 కోట్లు, భీమునిపట్నంకు రూ. 10 లక్షల కేటాయించారు. నర్సాపురం, భావనపాడు పోర్టులను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.


## గ్రామీణ పేదలకు గ్యాస్ కనెక్షన్లు

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గ్రామీణ మహిళలకు మూడు లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటి వరకూ రాష్ట్రంలో దీపం పథకం కింద జారీ చేసిన మొత్తం కనెక్షన్‌ల సంఖ్య 35

లక్షల 91 వేల 921కి చేరింది. కనెక్షన్‌లు ఇవ్వడం వరకే పరిమితం కావద్దని, లబ్ధిదారులకు సక్రమంగా సిలిండర్లు సరఫరా అవుతున్నదీ లేనిదీ తెలుసుకోవాలి. జిల్లా కలెక్టర్లకు పౌర సరఫరాల కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమం అమలు తీరుపై సర్వే చేయనున్నారు. శ్రీకాకుళం, తూర్పు గోదావరి, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఇప్పటికే పూర్తి స్థాయిలో కనెక్షన్ పంపిణీ జరిగింది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో (2008-09)లో మరో నాలుగు లక్షల కనెక్షన్‌ల కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 30 కోట్లు కేటాయించింది. తాజాగా వివిధ జిల్లాలకు తాజాగా మంజూరైన గ్యాస్ కనెక్షన్‌ల సంఖ్య ఈ కింది విధంగా ఉంది.

## పేదల జీవితాల్లో 'ఆరోగ్యశ్రీ'

రాష్ట్రంలోని నిరుపేదలందరికి ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలను అందిచడాన్ని లక్ష్యంగా పెట్టుకుని దేశంలేనే మరెక్కడా లేని విధంగా చేపట్టిన 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' ఆరోగ్య బీమా పథకాన్ని మరో అయిదు జిల్లాలకు విస్తరించారు. విస్తరించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కారణంగా మరో కోటి 68 లక్షల మంది నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పథకం కింద లక్షన్నర రూపాయల వరకు బీమా సదుపాయం లభిస్తుంది. అవసరమైతే మరో రూ. 50 వేలు చెల్లించడానికి అవకాశం ఉంది.





Acc.No. 93788



రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అయిదు విడతలుగా విస్తరింపచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలివిడతలో శ్రీకాకుళం, విజయనగరం, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ, రెండవ విడతలో తూర్పు, పశ్చిమ గోదావరి, చిత్తూరు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోనూ ఈ పథకం చేపట్టారు. ఈ పథకాన్ని అమలు చేసిన తరువాత రాష్ట్రం మొత్తం మీద లత్లెకార్డులు ఉన్న కోటి 82 లక్షల నిరుపేద కుటుంబాలలోని 6.55 కోట్ల మందికి ఆరోగ్య బీమా పథకం వర్తించేయనున్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రెండవ దశను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, చిత్తూరు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఇటీవల ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో ఈ పథకాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి, కొత్తగా అయిదు జిల్లాల్లో అమలు చేయనున్న ఆరోగ్య బీమా పథకానికి బీమా ప్రీమియం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 118 కోట్లు చెల్లిస్తుందని చెప్పారు. మెదడు, కిడ్నీ, గుండె, కేన్సర్ సంబంధిత వ్యాధులకు మాత్రమే గాక సాధారణ గాయాలు, కాలిన గాయాలకు కూడా వైద్య సహాయాన్ని ఉచితంగా పేదప్రజలకు అందచేస్తామని ఆయన చెప్పారు. మొత్తం 210 రకాల వ్యాధులకు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో చేర్చిన 108 కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స అందజేస్తారని ఆయన తెలిపారు.

ప్రజలకు సురక్షితమైన ఆరోగ్య వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం

కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రమంతటా ఈ పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని,అలా అమలు చేయడానికి ఏటా 500 నుంచి 600 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పార. రాష్ట్ర ప్రజలలో పేదరికంలో మగ్గుతున్న 82.5 శాతం మంది తెల్లరేషన్ కార్డుదారులకు ఈ పథకం శ్రీరామరక్ష అవుతుందని ఆయన చెప్పారు.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు పట్టణంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలుకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. స్వయంగా వైద్య నిపుణులు కూడా అయిన రాజశేఖరరెడ్డి తెల్లకోటు వేసుకుని కొంతమంది బాల రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తణుకు ప్రాంతానికి చెందిన డి. శివమణికంఠ అనే ఆరేళ్ల బాలుడి తలసేమియా వ్యాధి చికిత్సకు, వేంపాడు గ్రామానికి చెందిన భవనీశంకర్ అనే ఐదేళ్ల మూగ, చెవిటి బాలుడి చికిత్సకు ముఖ్యమంత్రి తొలి పరీక్షలు నిర్వహించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు అనారోగ్య కారణాల వల్ల కళ్ల ముందే కాటికి పోతున్నా, యమ యాతన పడుతున్నా అప్పుచేసి చికిత్స చేయించలేక, చేసిన అప్పులు తీర్చలేక సతమతమయ్యే పరిస్థితి ఇక రాష్ట్రంలో పేదలెవ్వరికి ఉండదన్నారు.

## రైతు కూలీలకు బీమా

వ్యవసాయ కూలీలుగా బతుకులీడుస్తున్న పేదలకు కూడా ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కింద 38 లక్షల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి ఏలూరు సభలో ప్రకటించారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ఈ పథకం కింద రూ. 70 వేలు, సహజ మరణం పాలైన వారి కుటుంబాలకు రూ. 30 వేలు లభిస్తాయి. చిత్తూరు జిల్లాలో పేదల బీమా పథకం అమలు కోసం రూ. 24 కోట్ల ప్రీమియం మొత్తాన్ని చెక్కుల రూపంలో ముఖ్యమంత్రి స్టార్ ఇన్సూరెన్స్ కంపెనీకి అందచేశారు.

నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఈ పథకం అమలను ఆలేరులో ప్రారంభించిన ముఖ్యమంత్రి ఆర్థికంగా సామాజికంగా పేదవారు అభివృద్ధి సాధించిననాడే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించగలదని చెప్పారు.

ఏప్రిల్ నాటికి మరో అయిదు జిల్లాలకు, జూలై నాటికి మరో అయిదు

జిల్లాలకు, అక్టోబర్ నాటికి మిగిలిన అయిదు జిల్లాల్లో అమలు చేసే ఈ పథకం కింద 6.55 కోట్ల మంది పేదల్లో ప్రాణాంతక వ్యాధులకు గురైన వారికి ఉచితంగా వైద్య సహాయం లభిస్తుంది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలో రాజీవ్‌శ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. పేద ప్రజలకు బీమా సదుపాయాన్ని ప్రభుత్వ వ్యయంతో కల్పించి ఖరీదైన వైద్యాన్ని అందిచేందుకు జరుగుతున్న కృషి మన రాష్ట్రంలో తప్ప ప్రపంచవ్యాప్తంగా మరెక్కడా కనిపించదు. రాష్ట్రమంతటా ఆరోగ్యశ్రీ విస్తరించి పేదవాళ్లకి ఆరోగ్య రక్షణ పరంగా అన్ని మేళ్లు జరగాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరితే నిరుపేదలకు కూడా లక్షల ఖరీదు చేసే కార్పొరేట్ వైద్యం వారి ముంగిటకు చేరినట్లు కాగలదు.

## రాజీవ్ హెల్త్ మిషన్

పల్లె ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో నివసించే నిరుపేద కుటుంబాలకు అత్యవసర వైద్య సదుపాయాలను అందించడానికి ఉద్దేశించిన సమగ్ర వైద్య సేవా కార్యక్రమం రాజీవ్ ఆరోగ్యశ్రీ (రాజీవ్ హెల్త్ మిషన్) ప్రభుత్వ వనరులను , నిధులను ప్రైవేట్ సాంకేతిక నైపుణ్యాన్ని జోడించి మూడు వేర్వేరు సేవలలుగా అందిస్తున్న వైద్య సర్వీసులను ఏకీకృతం చేసి ఒకే గొడుగు కింద నిర్వహించేందుకు వీలుగా 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 అగస్టు 15వ తేదీన ప్రారంభించింది. ఇప్పటి వరకు విడివిడిగా ఉన్న 108, 104 ఆరోగ్య బీమా సేవలను ఇప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ పేరుతో పేదల ముంగిటకు చేరువ చేస్తోంది. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' కింద పేదలకు లభించే సదుపాయాలు.

## '108' సేవలు

పల్లె పేదలకు ఆపత్కాలంలో ముఖ్యంగా ఆరోగ్యపరంగా, కాన్పులు, శిశుజననానంతర, శిశు సంరక్షణ వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఉచితంగా వైద్య చికిత్సా సదుపాయాలు సమకూర్చడానికి వీలుగా '108' టోల్ ఫ్రీ సేవను ప్రారంభించారు. ఇందుకోసం ఎమర్జన్సీ మేనేజ్‌మెంట్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (ఇం.ఎం.ఆర్.ఐ.) అనే స్వచ్ఛంద సంస్థతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుబంధ గ్రామీణ అత్యయికి ఆరోగ్య రవాణా సేవలను ప్రవేశపెట్టింది. సత్యం కంప్యూటర్ సర్వీసెస్ సంస్థ ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థే ఇ.ఎం.ఆర్.ఐ.

రాష్ట్రం మొత్తం మీద 502 అంబులెన్స్ వాహనాల సేవలను టోల్ ఫ్రీ నెం '108'కి ఫోన్ చేయడం ద్వారా ఎక్కడి నుంచైనా సహాయం పొందవచ్చు. 24 గంటలు పనిచేసే ఈ కాల్‌సెంటర్ ద్వారా '108'కి ఎప్పుడైనా, ఏ వేళలోనైనా ఫోన్ చేయవచ్చును. ఈ కాల్ సెంటర్‌ను ఐ.ఎం.ఆర్.ఐ. నిర్వహిస్తుంది. '108' ఫోన్ ద్వారా పోలీసుల సేవలను, అగ్నిమాపక దళం సేవలను కూడా పొందవచ్చును.

రెండు సంవత్సరాల కాలంలో ఇ.ఎం.ఆర్.ఐ. సేవలు కోరుతూ 3,50,000 ఎమర్జన్సీ ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రజల అత్యవసర పిలుపు మేరకు రంగంలోకి దిగిన ఐ.ఎం.ఆర్.ఐ. బృందాలు దాదాపు 14000 మందిని కాపాడగలిగాయి.

## ఇందిరా జీవిత బీమా (ఆమ్ ఆద్మి బీమా యోజన)

భూమిలేని వ్యవసాయ కూలీ ప్రమాదవశాత్తు గాని ఆకస్మాత్తుగా గాని మరణించినప్పుడు ఆ కుటుంబంపై ఆధారపడినవారు దిక్కులేని వారిగా, అనాథలుగా మిగలకుండా ఆ కుటుంబ సభ్యులకు సామాజిక భద్రత కల్పించాలన్న సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరా జీవిత బీమా' పథకాన్ని 2008 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తోంది.

- 38 లక్షల భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబ సభ్యులకు సామాజిక భద్రత
- ఒక్కొక్క సభ్యుడికి ప్రీమియం రూ.200లు కాగా అందులో భారత ప్రభుత్వం రూ.100లు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మిగతా రూ.100 సబ్సిడీగా మంజూరు చేస్తోంది.
- సభ్యులు సర్వీసు చార్జీల కింద కేవలం రూ.10 చెల్లించవలసి ఉంటుంది.
- ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.75,000
- సహజ మరణానికి రూ.30,000
- ప్రమాదవశాత్తు పూర్తి అంగవైకల్యం సంభవిస్తే రూ.75,000
- ప్రమాదవశాత్తు పాక్షికంగా అంగవైకల్యం సంభవిస్తే రూ.37,000 బీమా రూపేణ చెల్లించబడుతుంది

## అదేస్ఫూర్తి...అదే లక్ష్యం

భూ సంస్కరణల కింద లభించిన మిగులు భూముల పంపిణీతో ఈ మహత్తర కార్యక్రమం ముగిసి పోకూడదని డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం భావిస్తోంది. నిరుపేదలకు ప్రభుత్వ భూములను అసైన్ చేయడం వల్ల నిరుపయోగంగా ఉన్న భూములు వినియోగంలోకి వస్తాయనీ, నిస్సహాయులైన పేదల కుటుంబాల ఆర్థిక స్థోమత పెరుగుతుందని వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతాయని, ఏతావాతా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని ఈప్రభుత్వం విశ్వసిస్తోంది. అందుకే 2004 నుంచి భూమిలేని నిరుపేదలకు అసైన్ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టింది. 2005 జనవరి 26న తొలివిడతగా రాష్ట్రంలోని జిల్లాల్లో 1,55,270 ఎకరాల భూమిని లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసింది.

తిరిగి 2005 ఆగస్టు 21న రెండవ విడతగా 1,70,423ఎకరాలను అర్హులైన పేదకలు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఆనాటి కార్యక్రమంలో ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్వయంగా పాల్గొనడం విశేషం. మళ్లీ 2006 నవంబరు 19న మూడవ విడతగా 1,11,380 ఎకరాల భూమిని రాష్ట్ర వ్యాప్తంగా పేద, బలహీనవర్గాల వారికి ప్రభుత్వం పంపిణీ చేసింది.

భూ పంపిణీ జరిగిన ప్రతిసారీ భూమి పట్టా, పాస్ పుస్తకం, భూమి నమూనాపటం, ఇతర యాజమాన్య హక్కు పత్రాలను అప్పటికప్పుడే లబ్ధిదారుల కుటుంబాలకు అందచేయడం జరిగింది. పంపిణీ జరిగినప్పుడల్లా పట్టా, పాస్ పుస్తకాలను ఇతర పత్రాలను లబ్ధిదారుల కుటుంబ మహిళ పేరు మీదనే జారీ చేయడం ద్వారా మహిళా సాధికారికతకు ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది.

## ఆర్థిక క్రమశిక్షణ సాధించిన ఐదేళ్ల పాలన..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రాష్ట్రం సాధిస్తున్న పురోగతికి వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ఫలితాలే ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కనిపించిన ప్రగతి రేటు బహుశా రాష్ట్ర ఆవిర్భావం తరువాత గత అయిదు దశాబ్దాల కాలంలో కనీవినీ ఎరుగనిది.

అంతేకాదు...2007 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఆరు నెలల కాలంలో (ఏప్రిల్-సెప్టెంబర్) స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జిఎస్‌డిపి), దేశీయ స్థూల ఉత్పత్తి (జిడిపి) రేటుకన్నా అధికంగా ఉండడం హర్షించదగిన పరిణామం. జిడిపి ఈ అర్థ సంవత్సర కాలంలో 9.13 శాతం మాత్రమే. కాని మన రాష్ట్రం ఇదే సమయంలో సాధించిన జిఎస్‌డిపి రేటు 9.70 శాతంగా నమోదైంది.

రాష్ట్ర భవిష్యత్‌కు 11వ పంచవర్ష ప్రణాళికా కాలం (2007-12)లోని మొదటి అర్థ సంవత్సరంలో సాధించిన ఫలితాలు శుభసూచకంగా చెప్పక తప్పదు. రాష్ట్రం సాధించిన ఈ ప్రోత్సాహకరమైన ఫలితాలకు ప్రధాన కారణం. వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలే. పదవ పంచవర్ష ప్రణాళికలో (2002-07) కీలకమైన అన్ని ప్రధాన రంగాలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా జిఎస్‌డిపి విశేషంగా వృద్ధి సాధించింది. ప్రధానంగా 2004-07 మధ్యకాలంలో జిఎస్‌డిపి 7.46 శాతానికి చేరింది. అంతకు ముందు 2001-04 మధ్యకాలంలో పెరిగిన జిఎస్‌డిపి 5.58 శాతం మాత్రమే. అంతకు ముందు సంవత్సరాలలో నమోదైన అత్యధిక జిఎస్‌డిపి రేటు 5.67 శాతం మాత్రమే అప్పటి జాతీయ స్థాయి జిడిపి సగటు రేటు 6.13 శాతం మాత్రమే.

## ఊపందుకుంటున్న ఉపాధి

ఇంతకాలం ఉపాధి అవకాశాల కల్పనలో మన రాష్ట్రం జాతీయ స్థాయి రేటు కంటే వెనుకబడి ఉండేది. కాని ఇటీవల కాలంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఒక రకంగా 1993-94 నుంచి 1999-2000 మధ్యకాలంతో పోలిస్తే ఆ తరువాత అయిదేళ్ల కాలంలో 1999-2000 నుంచి 2004-05 మధ్య కొంత ప్రగతిని సాధించగలిగాం. 1993-94 నుంచి 1999-2000 మధ్య రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు రేటు కేవలం 0.07 శాతమే. అదే సమయంలో జాతీయ స్థాయిలో రేటు 0.16 శాతంగా ఉండేది. అనంతరం అయిదేళ్లలో (1999-2000 నుంచి 2004-05) మన రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెరుగుదల రేటు 0.41 శాతం అయినా అది జాతీయ స్థాయి రేటు 0.74 కంటే తక్కువే.

ఇందుకు భిన్నంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు, కార్యక్రమాల కారణంగా 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో అవసరమైన ప్రతి

ఒక్కరికీ ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రస్తుత అంచనాల ప్రకారం మన రాష్ట్రంలో ఉపాధి అవకాశాల పెరుగుదల గతంలో ఎన్నడూ లేని విధంగా 0.5 శాతంగా ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. పదకొండవ పంచవర్ష ప్రణాళికలో జిఎస్‌డిపి 9 శాతం కంటే ఎక్కువగ ఉంటుందని ఆశిస్తున్న కారణంగా ఉపాధి అవకాశాల పెరుగుదల రేటు కూడా పెరిగి 4 నుంచి 5 శాతం నమోదు కాగలదని అంచనా వేస్తున్నాం.

సానుకూల రుతుపవనాల కారణంగా రైతన్నలకు, రైతు కూలీలకు సమృద్ధిగా, చేతినిండా పని దొరుకుతోంది. మిగిలిన కాలంలో కూడా రాబడికి లోటు లేకుండా ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతోంది. కోట్ల రూపాయలు వెచ్చించి సాగునీటిని అందించేందుకు చేపట్టిన జలయజ్ఞం, 'ఇందిరమ్మ' పావలా వడ్డీ (ఇందిరాక్రాంతి పథం) చెరువులు, ఇళ్ల నిర్మాణం,జాతీయ ఉపాధి హామీ పథకం వంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో వారికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉద్యోవకాశాలను, ఆదాయ సముపార్జన మార్గాలను చూపిస్తున్నాయి. భవిష్యత్‌లో రాష్ట్రంలో అందరికీ చేతినిండా పని సమకూర్చగలిగే స్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చేరుకుంటుందన్న నమ్మకం కలిగిస్తోంది.

## వికలాంగులకు ఊతం

సమాజంలో వికలాంగుల జీవన గమనం అత్యంత దయనీయంగా ఉంటుంది. లోపం గుర్తించిన నాటి నుంచి ఒకరి దయాదాక్షిణ్యాలపై బ్రతుకు దుర్భరంగా సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి 'నేనున్నాను' అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొండంత అండగా నిలబడింది. వికలాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది.

వికలాంగులలో ఆత్మస్థయిర్యం పెంచి, సొంతకాళ్లపై వారిని నిలబడే విధంగా ఊతం ఇవ్వడానికి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. వికలాంగులకు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం పింఛన్‌లు మంజూరు చేస్తోంది. అంగవైకల్యాన్ని జయించి విద్యను అభ్యసించేందుకు ఉత్సాహం ఉన్నవారికి అన్ని వసతులు కల్పిస్తోంది. అవసరమైన సందర్భాలలో ఉపయోగకరమైన పరికరాలు, కృత్రిమ అవయవాలను అందచేస్తోంది.

వికలాంగలకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 200 రూపాయల మొత్తాన్ని పింఛన్‌గా అందచేస్తోంది. ప్రస్తుతం 5,07,829 మందికి ఈ విధంగా పింఛన్‌లు



అందుతున్నాయి. 1999–2004 సంవత్సరాల మధ్య పెన్షన్‌లు అందుకున్న వికలాంగుల సంఖ్య 50 వేలు మాత్రమే. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2004లోనే మరో 50 వేల మందికి ఈ సదుపాయాన్ని విస్తృతపరిచింది. మరుసటి ఏడాది అంటే 2005 నాటికి మొత్తం లక్షన్నర మందికి పెన్షన్ సౌకర్యం వర్తింపచేశారు. ఇవికాకుండా 'ఇందిరమ్మ' కార్యక్రమం కింద రెండు విడతలలో 3,07,829 మందికి కొత్తగా పెన్షన్‌లు మంజూరు చేశారు. సాధ్యమైనంత మంది వికలాంగులకు పెన్షన్ మొత్తాన్ని కూడా ప్రభుత్వం గణనీయంగా పెంచింది. గతంలో 1999 నుంచి 2004 వరకు ప్రభుత్వం 75 రూపాయలను అందచేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ ఒకటి 2006 నుంచి ఆ మొత్తాన్ని 200 రూపాయలకు హెచ్చించింది. ఫలితంగా పెన్షన్‌ల కోసం ప్రభుత్వం ఏటా 120 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది.

## విద్యార్థుల కోసం

చెవిటి, గుడ్డి విద్యార్థులు చదువుకోవడం కోసం 11 ఆశ్రమ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకోసం 2005-06లో 408.29 లక్షల రూపాయలను, 2006-07లో 483.29 లక్షల రూపాయలను ప్రభుత్వం వెచ్చించింది. 2007-08 సంవత్సరంలో 506.77 లక్షల రూపాయలు ఖర్చు చేయడానికి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించింది.

ఇవికాక, 40 వసతి గృహాలను వికలాంగుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేకించి వృద్ధులైన వికలాంగుల కోసం మూడు వసతి గృహాలు పని చేస్తున్నాయి. వీటి నిర్వహణకు గాను గడిచిన రెండేళ్లలో రూ. 480.47 లక్షలు, (2005-06), రూ. 607.08 లక్షలు (2006-07) ఖర్చు చేసిన ప్రభుత్వం 2007-08వ సంవత్సరంలో రూ.621.43 లక్షల భారీ మొత్తాన్ని బడ్జెట్‌లో కేటాయించింది. వికలాంగ విద్యార్థుల కోసం మెస్ చార్జీలను కూడా ప్రభుత్వం గణనీయంగా పెంచింది. ఇప్పుడు వికలాంగులకు జూన్ 2006 నుంచి 338 రూపాయలకు, 412 రూపాయలకు పెంచింది. ఇంతకుముందు వరకు ప్రభుత్వం 270 రూపాయలు, 330 రూపాయలు మాత్రమే అందచేసేది.

## కృత్రిమ అవయవాలు

తమ కాళ్లపై తాము నిలబడేలా వికలాంగులను తీర్చిదిద్దడానికి అవసరమైన పరికరాలను, కృత్రిమ అవయవాలను ప్రభుత్వమే అందచేస్తోంది. నిజానికి ఇందుకోసం రూ. 65.47 లక్షలను 2006-07లో ఖర్చు చేసిన ప్రభుత్వం ఆ మొత్తం చాలా స్వల్పమని గుర్తించి 2007-08లో రూ. 3 కోట్లను కేటాయించింది. ఈ కార్యక్రమానికి మరో రూ. 3 కోట్లను కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది.

## ఉపాధి అవకాశాలు...

వికలాంగులకు ఉపాధి అవకాశాలను కూడా సమృద్ధిగా కల్పించడానికి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోంది. జాతీయ స్థాయి వికలాంగుల ఆర్థిక సహాయ సంస్థ (ఎన్‌హెచ్‌ఎఫ్‌సి) నుంచి రూ. 3 కోట్లు రుణంగా సమీకరించింది. రాష్ట్రంలోని 100 మండలాల్లో ఏర్పాటు చేయలేదన్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఈ మూడు జిల్లాలలో వికలాంగుల కోసం హాస్టళ్లను ఏర్పాటు చేసింది.

వికలాంగుల కోసం కేటాయించిన ఉద్యోగాలలో భర్తీ కాకుండా మిగిలిపోయిన వాటిలో నియామకాలు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. గత మార్చి 31, 2007 వరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కారణంగా 2329 మందికి ఉద్యోగాలు లభించాయి. డిఎస్‌సి ద్వారా 560 మందికి టీచర్ల పోస్టులు లభించాయి. వివిధ శాఖల అధిపతుల స్థానంలో 58 మంది నియమితులయ్యారు. ఇతరత్రా 1711 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయగలిగింది.

ఇంకా భర్తీ కాకుండా ఉన్న పోస్టుల భర్తీకి గడువును మార్చి 31, 2009 వరకు పొడిగించాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది.

## వైఎస్ సర్కార్ విజయం ఇది !

ఉన్నత విద్యారంగంలో ఈ ఐదేళ్ల కాలంలో చోటుచేసుకున్న మార్పుల్ని గమనిస్తే మనకు ప్రధానంగా రెండు అంశాలు కళ్లముఖాదు కదలాడతాయి. ఒకటి విద్య అందరికీ అందుబాటులోకి రావడం, రెండు అధ్యాపక సిబ్బంది ఉద్యోగాలు భారీ ఎత్తున భర్తీ చేయడం. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ విద్యా సంస్థల కోసం దశాబ్దాల కాలంపాటు ఎదురుతెన్నులు కాచిన వారికి ఉన్నత విద్యాలయాలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులిప్పుడు సొంతజిల్లాల్లో ఏర్పాటైన విశ్వవిద్యాలయాల్లో సీట్లు సంపాదించుకుంటున్నారు. ఉన్నత విద్యాసంస్థల తలుపు తడుతున్నారు. అదీ ట్యూషన్ ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేకుండానే...! విద్యాలయాల్ని విస్తరించి బాధ్యత తీరిందనుకోకుండా...చదివిన చదువుకు సార్థకత చేకూరే విధంగా ఉద్యోగాల కల్పనలోనూ ప్రభుత్వం కనబరుస్తున్న ప్రత్యేక శ్రద్ధ అంతా ఇంతా కాదు.

**పెరిగిన బడ్జెట్...** ఉన్నత విద్యకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ నిధుల్ని పెంచింది. గడిచిన మూడేళ్లనే తీసుకుంటే యూనివర్సిటీలకు అందించాల్సిన బ్లాక్‌గ్రాంట్లలో 85 శాతం హెచ్చుదల చోటుచేసుకుంది. మొత్తంగా ఉన్నత విద్యారంగానికి ఐదేళ్లలో 85 శాతాన్ని పెంచడం ఈ రంగంపై వైఎస్ సర్కారుకున్న చిత్తశుద్ధిని దాటుతుంది. 2003–04 విద్యా సంవత్సరానికి తెలుగుదేశం ప్రభుత్వం రూ. 887 కోట్లు కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం 2008–09 విద్యా సంవత్సరానికి పెంచిన బడ్జెట్ రూ. 1,605 కోట్లు. సాంకేతిక విద్యలో వాటి బడ్జెట్ రూ. 103 కోట్లు కాగా నేటి విద్యా సంవత్సరంలో ఇది రూ. 238 కోట్లు. కొత్త విద్యాసంస్థలు, అధ్యాపకుల భర్తీ, సదుపాయాలు, మౌలిక వసతులు, విస్తరణ కార్యక్రమాలు, పరిశోధనశాలలు, శిక్షణ కార్యక్రమాల కోసం ప్రభుత్వం ఈ విధంగా పెద్ద మొత్తంలో కేటాయింపులు చేసింది.

**నాడు నియామకాలకు స్వస్తి...** ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గిన చంద్రాబాబు ప్రభుత్వం ఉద్యోగాలకు కోతవేసే క్రమంలో ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేశారు. సుశిక్షితులైన మానవ వనరుల్ని అందించే ఉన్నత విద్యాసంస్థలకు ఊతమివ్వాల్సింది

పోయి ఈ రంగాన్ని పూర్తిగా విస్మరించిన ఫలితంగానే మెరుగైన విద్య అందుబాటులో లేకుండా పోయింది. విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో ఖాళీ అయిన పోస్టులకు నియామకాలు చేపట్టకుండా ఈ సంస్థల్ని నిర్వీర్యం చేసిన పరిస్థితి నాటిది. విద్యారంగాన్ని పరిశ్రమగా గుర్తించాలన్న విజన్ 2020 విధానాన్ని ఆచరణలో పెట్టారు. ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యమిచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో వందలాది అధ్యాపకుల పోస్టుల్ని భర్తీ చేసింది. ఈ ఐదేళ్లలో మూడు సఫపాలుగా 900కు పైగా.. 2004లో 346, 2006లో 556 జూనియర్ లెక్చరర్ పోస్టుల్ని భర్తీ చేసింది. తాజాగా మరో 1,120 జూనియర్ లెక్చరర్ పోసుటల భర్తీకి నోటిఫికేషన్ కూడా జారీచేసింది. 2007లో 181 డిగ్రీ లెక్చరర్ పోస్టుల్ని భర్తీ చేసింది. దాదాపు 500 పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది. విస్తరణలో సరిపెట్టుకోకుండా బోధన, అభ్యాస సదుపాయాలూ చేపట్టిన ఘనత ఈ సర్కారుదే. ప్రభుత్వం కల్పించిన ఫీజుల రీయింబర్స్‌మెంట్ సదుపాయంతో ఆర్థిక లేమి, సామాజిక హోదా, కుటుంబ స్థితిగతులు ఇవేవీ అడ్డంకులు కాదిప్పుడు.

**కొత్త ప్రభుత్వ కాలేజీలు...** పెరుగుతున్న విద్యావసరాలకు అనుగుణంగా గత తొమ్మిదేళ్ల పాలనలో కొత్త కాలేజీల స్థాపనను నాటి ప్రభుత్వం విస్మరించింది. ఈ ఐదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ప్రభుత్వ కాలేజీల స్థాపనకే కాదు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలిచింది. 2008-09 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో దాదాపు 52 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, 57 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, 33 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఏర్పాటయ్యాయి. గత ఏడాది ప్రారంభమైన 140కి పైగా ప్రభుత్వ కాలేజీలకు తోడురానున్న 2009-10 విద్యా సంవత్సరానికి మరో 60 ప్రభుత్వ కాలేజీలు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో 36 జూనియర్ కాలేజీలు, 16 పాలెటెక్నిక్ కాలజీలు, 8 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఇవి కాకుండా రెండేళ్ల క్రితం గిరిజన ప్రాంతాల్లో మరో 5 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఏర్పాటయ్యాయి.

**జిల్లాకు ఒక యూనివర్సిటీ...** రాష్ట్రంలో 18 నుండి 25 సంవత్సరాలు మధ్య వయసున్న యువజనంలో ప్రస్తుతం 9 శాతం యువతీయువకులు మాత్రమే ఉన్నతవిద్యా కోర్సుల్లో చేరుతున్నారు. అంటే ఉన్నతవిద్యలో స్థూల నమోదు శాతం 9 శాతమే. 11వ ప్రణాళికాంతానికి దీనిని 15 శాతానికి పెంపొందించాలన్న జాతీయ విజ్ఞాన కమీషన్ సూచనల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో

పాటిస్తోంది. రాష్ట్రంలో జిల్లాకొక యూనివర్సిటీ స్థాపనే లక్ష్యంగా ఒక బృహత్తర కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే ఈ ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 18 యూనివర్సిటీల్ని స్థాపించిన ఘనత ఈ ప్రభుత్వానిది. 2004లో 16 యూనివర్సిటీలు ఉండగా ఇప్పుడు వీటి సంఖ్య 36కు పెరిగింది. రాజమండ్రిలో ఆదికవి నన్నయ, నిజామాబాద్‌లో తెలంగాణ, కడపలో యోగివేమన, నల్గొండలో మహాత్మాగాంధీ వర్సిటీల్ని ఈ సర్కారు కొత్తగా స్థాపించింది. తర్వాత దశలో శ్రీకాకుళంలో అంబేద్కర్ యూనివర్సిటీ, నెల్లూరులో విక్రమసింహపురి, మచిలీపట్నంలో కృష్ణా, కర్నూలులో రాయలసీమ, మహబూబ్‌నగర్‌లో పాలమూరు, కరీంనగర్‌ల శాతవాహన యూనివర్సిటీలు జిల్లాకో వర్సిటీ లక్ష్యంలో భాగంగా ఏర్పాటైనవే. సాంకేతిక విద్యా విస్తరణకు జేఎన్‌టీయూ వర్సిటీని నాలుగు రాష్ట్రస్థాయి యూనివర్సిటీలుగా విస్తరించిన విషయం తెలిసిందే. ఇవే కాకుండా ఐదు వర్సిటీల పరిధిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కాలేజీలు, నాలుగు మెడికల్ కాలేజీలు (శ్రీకాకుళం, కడప, ఆదిలాబాద్, ఒంగోలు) స్థాపించిన ఘనతను కాంగ్రెస్ సర్కారు దక్కించుకుంది.

**ప్రత్యేక వర్సిటీలు...** ఐటీ, కంప్యూటర్, టెక్నాలజీ ఐటి ఖరీదైన కోర్సులు నాటి ప్రభుత్వ హయాంలో కేవలం సంపన్నులకు మాత్రమే అందుబాటులో ఉండేవి. పేదవర్గాల వారు ఈ కోర్సులు చేయాలని కోరుకున్నప్పటికీ ఈ తరహా కోర్సులు ప్రైవేటు విద్యాసంస్థల్లోనే ఉండేవి. గ్రామీణ ప్రాంతాల వారు అందుబాటులో ఉన్న సంప్రదాయ కోర్సుల్లో చేరడంతో వీరికి ప్రపంచ స్థాయి అవకాశాలూ దక్కేవి కావు. అందుకే తెలుగుదేశం హయాంలో నష్టపోయిన ఈ వర్గాల విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో వీరికి ప్రత్యేక వర్సిటీల్ని, విద్యా సంస్థల్ని సర్కారు ఏర్పాటు చేసింది. రాజీవ్ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పేరిట బాసర, నూజివీడు, కడపలో ఏర్పాటైన ఏపీ ఐఐఐటీలు, డిగ్రీ పూర్తిచేసిన వారికి 21వ శతాబ్దం గురుకులాల (11 ప్రాంతాల్లో) ఏర్పాటు ఈ కోవకు చెందినవే. ఇవే కాకుండా ఒక న్యాయవర్సిటీ, ఒక వెటర్నరీ వర్సిటీ, ఒక హార్టికల్చర్ వర్సిటీ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే.

**ఐఐటీ, జాతీయ స్థాయి విద్యాలయాలు...** జాతీయస్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్ని మన రాష్ట్రంలో ఏర్పాటయ్యే విధంగా ఈ ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో

చొరవ ప్రదర్శించింది. రాష్ట్రంలో ఐఐటీ స్థాపనకు కేంద్ర ప్రభుత్వంతో అలుపెరగకుండా చేసిన పోరాటం ఫలితంగా మెదక్ జిల్లా, కంది గ్రామంలో ఐఐటి నిర్మాణంలో ఉంది. ఇదే కాకుండా మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు బిట్స్ విద్యాసంస్థల్లో మంచి ప్రతిభ కనబరుస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చొరవ చూపించి పోరాడిన ఫలితంగా బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ ఏర్పాటైంది. ఇదే కాకుండా హైదరాబాదులో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్), విజయవాడలో జాతీయ ఆర్కిటెక్చర్ శిక్షణా సంస్థను ఏర్పాటుచేయడంలో సర్కార్ విజయం సాధించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్), నర్సీమోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ తదితర ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు అందుబాటులోకి వచ్చే విధంగా రాష్ట్రంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించిన ఘనత వై.ఎస్. సర్కారుదే.

**పెరిగిన ఇంజనీరింగ్ కాలేజీలు...** ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర వృత్తివిద్యా కోర్సులు చేయాలంటే నాడు రాష్ట్రంలో సీట్ల సంఖ్య తక్కువ. వృత్తివిద్యకు తగినన్ని అవకాశాలు



లేక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు మన విద్యార్థులు తరలి వెళ్లాల్సి వచ్చేది. కానీ, నేడు ఒక్క ఇంజనీరింగ్ విద్యలోనే తీసుకుంటే రాష్ట్రంలో 540 కాలేజీలు ఏర్పాటయ్యాయి. 2004లో వీటి సంఖ్య కేవలం 236. ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, బీఎడ్, డిగ్రీ కాలేజీల సంఖ్యకూడా గణనీయంగా పెరగడం విశేషం. రాష్ట్రంలో డిఎడ్ అభ్యర్థులకున్న కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు రంగంలోనూ ఈ ప్రభుత్వం డీఎడ్ కళాశాలల్ని ఏర్పాటు చేసింది.

**శిక్షణ, ఉద్యోగాల కల్పన...** విద్య పూర్తిచేసుకున్న అభ్యర్థుల్లో ఉద్యోగ సామర్థ్యం కొరవడుతున్నదని, ఉద్యోగానికి తగిన జీవన నైపుణ్యాలు, వ్యవహార నైపుణ్యాలు, భావ ప్రకటనా సామర్థ్యం కొరవడుతోందని పలు అధ్యయనాలు హెచ్చరించినప్పటికీ నాటి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందే తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఉన్నతవిద్యా వ్యాప్తితో పాటు చదివిన చదువుకు సార్థకత చేకూరేలా అభ్యర్థులకు తగిన శిక్షణ ఇప్పించి, ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో జవహర్ విజ్ఞాన కేంద్రాల్ని(జేకేసి), ఫినిషింగ్ స్కూల్స్ వ్యవస్థని కాంగ్రెస్ సర్కారు ప్రారంభించింది. స్వల్పకాలం పాటు శిక్షణనిచ్చి అభ్యర్థులకు కావాల్సిన నైపుణ్యాలు అందించి ఉద్యోగాలకు సిద్ధం చేసింది. దాదాపు మూడు వందలకు పైగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఏర్పాటు చేసిన జేకేసీల ద్వారా వేలాది మంది శిక్షణ పొందుతున్నారు. వీరిలో దాదాపు 7 వేల మందికి ఈ సర్కారే ఉద్యోగాలు కల్పించింది. కాలం చెల్లిన పాఠ్య ప్రణాళికతో అత్తెసరు చదువులు సాగించి డిగ్రీలు పుచ్చుకొని బయటికి వచ్చిన యువజనులను పరిశ్రమలు గుర్తించలేదు. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు పరిశ్రమల భాగస్వామ్యంతో ఉపాధికి భరోసానిచ్చే విధంగా కొత్త పాఠ్యాంశాలతో, కొత్త కోర్సుల్ని ప్రారంభించింది. పరిశ్రమల్ని ఆహ్వానించి ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేసి వేలాదిమందికి ఉద్యోగ కల్పనలో ఆసరాగా నిలిచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

## మగ్గం......ఆ'దారం' అందుకుంది

మృత్యుదేవత విలయతాండవం చేసిన చోట నేడు బతుకు భరోసా కనిపిస్తోంది. మరణం శరణం గచ్ఛామి అని పాడిన నోట ఆనందభైరవి రాగం వినిపిస్తుంది. సిరిసిల్ల ఇక ఎంతమాత్రమూ ఉరిసిల్ల కాదనిపిస్తోంది. నేతన్నలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేసిన కసరత్తు ఫలిస్తుంది. వై.ఎస్. అందించిన



అపన్నహస్తం అడుగడునా అభయమిస్తుంది. కార్మికలోకం కొత్త స్థయిర్యంతో ముందడుగు వేస్తుంది. ఆరు నెలల క్రితం...వస్త్రోత్పత్తి సంక్షోభంతో నేతన్నలు వరుస ఆత్మహత్యలకు పాల్పడటం రాష్ట్రమంతటా కలవరం రేకెత్తించింది. గడిచిన పదేళ్ళలో 300 మందికి పైగా నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, సిరిసిల్ల కాస్తా ఉరిసిల్లగా మారిందంటూ వార్తలు వెలువడ్డాయి. ఇదే అదనుగా విపక్షాలన్నీ ప్రభుత్వంపై కత్తులు నూరాయి. అయితే... నాలుగు నెలల్లోనే సిరిసిల్లకు మంచి రోజులొచ్చాయి. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికను అమలు చేసిన సంక్షేమ చర్యలు కొనఊపిరితో కొట్టుమిట్టాడిన సిరిసిల్లకు మళ్ళీ ఊపిరి పోశాయి. నేతన్నల ఆత్మహత్యల పరంవరకు అష్టకట్టపడింది. వారి కుటుంబాల్లో గూడు కట్టుకున్న విషాదం మటుమాయమైంది.

**ఆహార భద్రత...** ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం ముందుగా కార్మిక కుటుంబాలకు ఆహార భద్రత కల్పించింది. సగటున ఒకరోజు కూలీతో...కేవలం రూ.70తో నెలకు సరిపడే 35 కిలోల బియ్యం పంపిణీ చేసింది. తెల్లరేషన్ కార్డులున్న నిరపేదలందరికీ అంత్యోదయ కార్డులు అందజేసింది. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో అత్యధికంగా 12 వేల కుంటుంబాలకు అంత్యోదయ లబ్ధి పొందుతున్నారు.

**అసహాయులకు చేయూత...** యాభైఏళ్ళు నిండిన చేనేత వృద్ధులకు ప్రభుత్వం తనవంతుగా చేయూతనిచ్చింది. అందరికీ పింఛన్లు పంపిణీ చేసింది. సిరిసిల్లలో ప్రత్యేక అధికారిని రంగం లోకి దింపి వాడవాడలా స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. ఇంటింటా సర్వేచేయించి కేవలం వారం రోజుల్లోనే 1850 మందిని గుర్తించింది. వారందరికీ పెన్షన్లు మంజూరు చేసింది. ప్రతినెలా రూ. 200 అందిస్తోంది. వీరికీ తోడుగా వితంతవులు, వికలాంగులందరికీ పింఛన్లు అందే ఏర్పాటు చేసింది.

**ఇంటికి రూ. 50 వేలు...** గత ఏడాది అక్టోబరు 12న సిరిసిల్లలో బాధిత కుటుంబాలను పరామర్శించి ముఖ్యమంత్రి ఆరు నెలల్లోగా నేత కుటుంబాలకు మహిళలను డ్వాక్రా సంఘాల్లో చేర్పించి ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు పావలా వడ్డీ రుణం ఇప్పిస్తామని హామి ఇచ్చారు. మాటివ్వటమే కాకుండా ఆగమేఘాలపై అమలు చేశారు. మూడు నెలు తిరుగకముందే మాట నిలబెట్టుకున్నారు. కొత్త సంవత్సరం తొలిరోజునే సిరిసిల్లకు చెందిన 700 ఐకేపీ సంఘాలకు ప్రభుత్వం రూ. 35 కోట్లు పావలా వడ్డీ రుణాలు పంపిణీ చేసింది. సంపూర్ణ ఆర్థిక చేకూర్పు కార్యక్రమం పేరిట ఒక్కో సంఘానికి రూ. 5 లక్షలు..... అంటే ఒక్కో కుటుంబానికి సగటున రూ. 50 వేల రుణం చేతికందించింది. దాదాపు ఏడు వేల కుటుంబాలు లబ్దిపొందాయి. అప్పటివరకు అధికవడ్డీ భారం మోసిన కుటుంబాలన్నీ రుణ విముక్తి పొందినంత ఆనందంలో ఉన్నాయి. అప్పులు



తిరిగి చెల్లించగా మిగిలిన డబ్బుతో కొందరు మహిళలు జీవనోపాధి మార్గాలను ఎంచుకున్నారు. కుటుంబానికి తమ వంతు తోడ్పాటునందించేందుకు చిరు వ్యాపారాలు ప్రారంభించారు.

**1,300 మందికి ఉపాధి...** కార్మికుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిరిసిల్లలో ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేసింది. 1,800 మంది యువతీ యువకులను ఎంపిక చేసి 1,200 మందికి శిక్షణ నివ్వాలని నిర్ణయించింది. 600 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించింది. సిరిసిల్లలోనే శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

**253 మందికి ఆపరేషన్లు...** జిల్లా యంత్రాంగం హుటాహుటీన అక్టోబరు 12న సిరిసిల్లలో మెగా ఆరోగ్యశ్రీ శిబిరం ఏర్పాటు చేసింది. అందులో దాదాపు రెండువేల మంది పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో ఇప్పటి వరకు 253 మందిరోగులు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించుకొని పునర్జన్మ పొందారు.

**2 వేల మందికి గూడు...** సిరిసిల్లలో ఆర్థిక స్తోమత లేక దాదాపు రెండు వేల మంది ఇందిరమ్మ లబ్దిదారులు ఇళ్ళు కట్టుకోలేకపోతున్నారని ముఖ్యమంత్రి స్వయంగా ప్రస్తావించారు. వారందరికీ ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇస్తుందని భరోసా ఇచ్చారు. సిరిసిల్ల సమీపంలో బద్దిపల్లి టెక్స్‌టైల్స్ పార్కు వెనుక ఇళ్ళు నిర్మాణ ప్రక్రియ పరోగతిలో ఉంది.

**బాధితులకు పరిహారం...** ఆత్మహత్యలకు పాల్పడిన కార్మికకుల కుటుంబాలను ఆదుకోవటంలోనూ ప్రభుత్వం మానవత్వాన్ని ప్రదర్శించింది. గత ప్రభుత్వం పరిహారం చెల్లించేందుకు నిరాకరిఇచగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 125 కుటుంబాలకు రూ. 150 లక్షల చొప్పున పరిహారం అందించింది. ఆత్మహత్యల నిర్ధారణ కమిటీ తిరస్కరించిన మరో 143 కుటుంబాలకు కనీస సాయంగా సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 25 వేలు అందజేసింది. ఆత్మహత్యలకు పాల్పడకుండా మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రం ఏర్పాటు చేయటంతోపాటు కల్లు, మద్యం, నాటుసారాకు, బానిసలైన కార్మికుల్లో మార్పు తీసుకొచ్చేందుకు డీ - ఎడిక్షన్ సెంటర్‌ను నెలకొల్పారు.

**ఇంకా కొంచెం...** అసంఘటిత రంగం కావటంతో మరమగ్గాల కార్మికుల పనికి తగ్గ వేతనం చెల్లించటం ప్రభుత్వానికి కష్టసాధ్యంగా మారింది. కూలీ రేటు పెంచేందుకు యజమానులు అంగీకరిస్తే ప్రస్తుతం 50 శాతమున్న విద్యుత్ రాయితీని

మరింత పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కానీ, ఈ వ్యవహారానికి పీటముడి పడింది. మరోవైపు వృద్ధాశ్రమం, అనాథాశ్రమం ఏర్పాటు చేస్తామనే ప్రభుత్వ హామీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు.

**ఆర్థిక చేకూర్పుతో ఉపాధి...** మహిళా సంఘాల సభ్యుల ఉపాధి కోసం ప్రభుత్వం అందించిన ఆర్థిక చేకూర్పు ద్వారా రుణాన్ని పొందాను. శ్రీవాణి మహిళా పొదపు సంఘానికి రూ. ఐదు లక్షల మంజూరు చేయగా, "సభ్యురాలినైన నేను రూ. 70 వేలు రుణం పొంది బట్టల వ్యాపారాన్ని చేస్తున్నా వ్యాపారం సజావుగా సాగుతుంది. ఇప్పటి వరకు నెలకు రూ. 2,300 చొప్పున రెండు కిస్తీలు చెల్లించాను". అని ఒక మహిళ చెప్పింది.

## ఇందిరప్రభ

గరీబీ హటావో నినాదంతో పేద ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్న మన ప్రియతమ నేత, దివంగత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పేద, బలహీనవర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన విషయం మనకు తెలుసు. దేశంలో విప్లవాత్మకమైన మార్పులకు ఆమె శ్రీకారం చుట్టారు. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, భూములకు సీలింగ్ చట్టం తదితరమైన నిర్ణయాలు దేశంలోని కోట్లాది మంది నిరుపేదలకు ప్రయోజనం కలిగించాయి. శ్రీమతి ఇందిరాగాంధీ కలలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ పేరుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు రూపొందిస్తోంది. ఇందిరాక్రాంతి పథం కింద మహిళా స్వయం సహాయక సంఘాలు అన్ని రంగాల్లోనూ అపూర్వమైన విజయాన్ని సాధిస్తున్నాయి. 'ఇందిరమ్మ' పథకం కింద ప్రభుత్వం 80 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేస్తున్నది. ఇందిరాసాగర్‌తో జలయజ్ఞంలో భాగంగా ఇందిరాసాగర్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. అలాగే, ఇందిర ప్రభ పేరుతో పేదలకు, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన భూముల అభివృద్ధి కోసం రూపొందించిన సమగ్ర భూమి అభివృద్ధి పథకాన్ని ఆమె పుట్టిన రోజు 19 నవంబర్ 2204 గుంటూరు జిల్లా సింగరాయపాలెం నుంచి ఈ పథకం ప్రారంభమైంది.

ప్రభుత్వం గతంలో అనేక పేద, బలహీనవర్గాలకు భూములు పంపిణీ చేసినప్పటికీ ఆయా భూముల్లో ఎక్కువ భాగం ఊరికి దూరంగానూ, కొండ లేదా వాలు ప్రాంతాల్లో ఉన్నాయి. తగిన పెట్టుబడి, విద్యుత్, సాగునీటి సౌకర్యం లేకపోవడం తదితర కారణాలతో ఆ భూములు సేద్యానికి నోచుకోక గత అనేక ఏళ్లుగా బీడుపడిపోయాయి. సొంత భూమి ఉన్నదనే తృప్తి కూడా రైతులు పొందలేదు.

కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చిన వెంటనే, బీడుబారి, ఎందుకు పనికిరావనుకున్న భూముల దుస్థితిని గమనించి, ఆయా భూములను అభివృద్ధి చేయాలనే ఆలోచన, తాపత్రయంతో సమగ్రభూమి అభివృద్ధి పథకాన్ని (ఇందిరప్రభ) రూపొందించి అమలు చేస్తున్నది. ఆయా భూముల్లో తగిన విధంగా పంటలు వేసుకునే సౌకర్యం ప్రభుత్వం కల్పించింది. ఆయా భూమలన్నీ నేడు సస్యశ్యామలంతో తులతూగుతున్నాయి.

ఇందుకోసం మొదటి దశలో గుర్తించిన 8155 బ్లాకులలోని రూ. 3.78 ఎకరాల అసైన్డ్ భూమిని రూ.449 కోట్లతో అభివృద్ధి చేయడం ద్వారా 2.76 లక్షల కుటుంబాలకు లాభం చేకూర్చే విధంగా ఈ పథకం అమలు జరుగుతున్నది. ఒక్కో ఎకరానికి సుమారు 8 నుంచి 10 వేల రూపాయల పెట్టుబడితో బీడు భూములను సస్యశ్యామలం చేయడం జరుగుతున్నది. తుప్పలు/పొదల తొలగింపు, భూమిని చదును చేసుకోవడం, లోతుగా దున్నడం,చెరువుల్లోని ఒండ్రుమట్టిని పొలాల్లో వేయడం వంటి పనుల ద్వారా నేల సారాన్ని పెంచడం జరుగుతున్నది. మొక్కలు నాటడం , చేలల్లో ఫారం పాండ్‌లు తవ్వుకోవడం వంటి కార్యక్రమాల ద్వారా సుస్థిర వ్యవసాయ పద్ధతులతో తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించడం, కందకాలు తవ్వడం, కాలువల్లో అడ్డుకట్టలు వేయడం పనుల ద్వారా నేలలో తేమను పెంచే కార్యక్రమం తదితర పనులన్నీ ఇందిరప్రభ ద్వారా అమలు జరుగుతున్నాయి. బీడుపడి పోయి ఎందుకూ పనికిరావనుకున్న భూములు నేడు సిరులు కురిపిస్తున్నాయి. ఇంకా వంద శాతం సబ్సిడీతో ఉద్యానవన పంటల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. గతంలో రైతులకు అందించే రుణాలపై 18% వడ్డీ చెల్లించవలసి వస్తే ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో సహకార బ్యాంకుల ద్వారా కేవలం అయిదు శాతం మాత్రమే రైతులు చెల్లించవలసి వస్తుంది. జాతీయ బ్యాంకులు 12 శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేస్తే ప్రస్తుతం 7 శాతానికి తగ్గించడం జరిగింది. రైతులకు కూడా 3 శాతం వడ్డీతో బ్యాంక్ లింకేజ్ ద్వారా రుణాలు అందించడానికి కృషి చేస్తోంది.

ఇందిరప్రభ ద్వారా లక్షలాది ఎకరాల బీడు భూములు ఈరోజు సేద్యానికి నోచుకుంటున్నాయి. తన భూమికి తానే రైతుగా బతికే అవకాశం ఇందిరప్రభ కల్పించింది. వ్యవసాయ కూలీగా మరొకరి పొలంలో పనిచేసే దురదృష్టకరమైన రోజులు ఇందిరప్రభ ద్వారా తొలగిపోయాయి. అయా భూముల్లో పంటలు పండిస్తున్న యజమానుల కళ్లలోని ఆనందాశ్రువులు నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. వచ్చే రెండేళ్లలో మరో రెండు లక్షల ఎకరాల అసైన్డ్ భూములను సేద్యంలోకి

తీసుకు రావాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యం. ఇందిరప్రభ పథకం ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూములను క్రమంగా అభివృద్ధి చేయడం ద్వారా పుడమితల్లి పులకరిస్తుంది. పాడి పంటలతో రాష్ట్రం హరితాంధ్ర ప్రదేశ్ వైపు పరుగుతీస్తున్నది.

## రైతన్నల 'పంట'

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చాక రైతన్నల 'పంట' పండింది. వరుణుడు కరుణ చూపడం వల్ల గత మూడేళ్లలో మంచి వర్షాలు పడి రాష్ట్రమంతా పచ్చని చేలతో కళకళలాడుతోంది. తొమ్మిదేళ్ల తెలుగుదేశం పాలనలో కరవు కాటకాలతో ఆత్మహత్యలు తప్ప మరోదారి లేదని భావించిన రైతన్నలు ఇప్పుడు రెట్టించిన ఆత్మ విశ్వాసంతో తమ జీవితాల్లో వెలుగులు నింపుకుంటున్నారు.

ఒకవైపు ప్రకృతి చల్లగా చూడడం, మరోవైపు కాంగ్రెస్ అధికారానికి వచ్చిన మరుక్షణం నుంచి రైతుల సంక్షేమమే పరమావధిగా పని చేయడంతో రాష్ట్రంలో వ్యవసాయం రంగం రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి. రాష్ట్రం 'అక్షరాలా అన్నపూర్ణ'గా మారిందని చెప్పడానికి గత నాలుగేళ్లగా రికార్డు స్థాయిలో పంట దిగుబడి పెరగడమే నిదర్శనం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 82 లక్షల హెక్టార్లతో పంట వేయగా, 121 లక్షల టన్నుల మేరకు ఆహారధాన్యాల ఉత్పత్తి అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖరరెడ్డి మాటల్లో చెప్పాలంటే ' ఈ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు భగవంతుడి ఆశీస్సులు కూడా పుష్కలంగా ఉన్నాయి. అందుకే వరుసగా నాలుగో సంవత్సరం కూడా బ్రహ్మాండంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కరువు కాటకాలకు, ఆకలి దప్పులకు దూరంగా ఈ రాష్ట్రంలోని రైతన్నలు ఉంటారు'. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చే నాటికి వ్యవసాయం రంగం పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది. వరుసగా దుర్భిక్ష పరిస్థితులు తలెత్తడంతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతోంది. ఒకపక్క పంట చేతికి రాకపోవడం, మరోపక్క అప్పుల బాధ తట్టుకోలేకపోవడంతో రైతులు పిట్టల్లా రాలిపోయారు. పదిమందికి అన్నం పెట్టే రైతన్నలు ఆకలి బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న దారిద్ర్యాన్ని తమ పాదయాత్రలో స్వయంగా చూసిన డాక్టర్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఎన్నికల వాగ్దానాలలో భాగంగా ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేసి 'మాటల మనిషి కాదు చేతల మనిషి' అని నిరూపించుకున్నారు. అంతేకాదు

రుణాలపై వడ్డీ మాఫీ చేసి ఇది నూటికి నూరు శాతం 'రైతు ప్రభుత్వం' అని చాటిచెప్పారు. రైతులకు ఉచిత విద్యుత్, తక్కువ వడ్డీపై వ్యవసాయ రుణాలు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 'జలయజ్ఞం', రైతు చైతన్య వనరులు పెంచుకునేందుకు దోహదపడింది. నీటి వనరులు పెరగడం, దానితో పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లభించడంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. అధిక పంట వేసుకునేందుకు వీలుగా చాలా తక్కువ శాతం వడ్డీకి పంటరుణాలు కూడా ఈ ప్రభుత్వం అందించింది. శ్రీవరిసాగువంటి అధునాతన పద్ధతుల్లో శిక్షణ ఇప్పించడమే కాకుండా 'పొలంబడుల' వినూత్న కార్యక్రమాలకు కూడా శ్రీ రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వమే శ్రీకారం చుట్టింది. రైతుల ఆర్థిక పరిస్థితులు అధ్వాన్నంగా మారి వారు ఆత్మహత్య చేసుకుంటున్న దారుణ పరిస్థితులకు కారణాలు కనుగొని శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనలతో జయంతి ఘోష్ కమిటీని వేసింది. ఆ కమిటీ ఇచ్చిన నివేదికలోని ప్రధాన సిఫారులన్నిటిని అమలు చేసేందుకు కృషి చేస్తోంది.

వ్యవసాయం రంగాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ టెక్నాలజీ మిషన్ నెలకొల్పిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే. రుణాలపై వడ్డీ మాఫీ చేయడంతో పాటు రైతు సదస్సులు, రైతు చైతన్య యాత్రల వంటి కార్యక్రమాల ద్వారా రైతులలో ఆత్మవిశ్వాసం పెంచే ప్రయత్నాలు ప్రారంభించింది. రైతుకు అండగా నిలుస్తూ వారికి కొండంత ధైర్యం నూరిపోస్తున్న ప్రజా ప్రభుత్వం ఇది. ప్రభుత్వం ఇన్ని సంక్షేమ చర్యలు చేపట్టడం వల్లే అధికారం కొత్తలో పదుల సంఖ్యలో ఉన్న ఆత్మహత్యల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పట్టి ఇప్పుడు జీరోకు చేరుకుంది. రైతులకు వడ్డీ మాఫీ చేయడమే కాదు వారికి గుండె ధైర్యం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హెల్ప్‌లైన్‌లు కూడా ప్రారంభించింది. వీటి ద్వారా సలహాలు, సంప్రదింపులు ఇస్తూ వారికి తోడుగా నిలిచింది. రైతుమిత్ర గ్రూపుల ద్వారా పొదుపును నేర్పి కర్షకులు తమ కాళ్లపై తాము నిలబడేలా చర్యలు చేపట్టింది. అధిక రుణ వడ్డీల వల్ల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గతంలో 12 నుంచి 14 శాతం వరకు ఉన్న వడ్డీని 7 శాతానికి తగ్గించింది. అక్కడితో ఆగకుండా స్వయం సహాయక సంఘాల మహిళలకు మాదిరిగానే రైతులకు కూడా పావలా వడ్డీకే రుణాలు అందించేందుకు సన్నాహాలు చేస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం తన తొమ్మిదేళ్ల పాలనలో వ్యవసాయ రంగానికి రూ.262 కోట్లు సబ్సిడీగా అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలోనే రూ. 190 కోట్లు సబ్సిడీగా అందించింది.తెలుగుదేశం తొమ్మిదేళ్ల పాలనలో వ్యవసాయ రంగానికి

రూ. 38,178 కోట్లు కేటాయిస్తే, శ్రీ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ. 28,865 కోట్లు కేటాయించి రికార్డు సృష్టించింది. దేశ వ్యవసాయ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయేలా తన పాలనలో ఇప్పటికే రాజశేఖరరెడ్డి 18,35,031 టెనెన్సీ రైతులకు రూ. 155 కోట్ల మేర రుణాలు ఇప్పించారు. ఈ సంఖ్యను 36 వేలకు పెంచి రుణ మొత్తాన్ని రూ. 500 కోట్లకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళిలకు సిద్ధం చేసింది.

## ఇది రైతన్న చలవే

సకాలంలో వర్షాలు పడ్డాయి. రైతన్నకు అతి ముఖ్యమైన విత్తనాలు, ఎరువులు,క్రిమిసంహారక మందులు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ చూపించింది. వ్యవసాయ రంగానికి అన్ని విధాలు ఊతంగా నిల్చింది. సాగునీరు సక్రమంగా అందడానికి కృషి చేశాం. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్‌ను అవసరమైన వరకు అందించాం. ఫలితంగా వ్యవసాయరంగ అభివృద్ధి జాతీయ స్థాయి అంచనాల కన్నా ఎక్కువగా సాధించగలిగాం. జాతీయస్థాయిలో వ్యవసాయ రంగం అభివృద్ధి 3.70 శాతంగా ఉంటుందని అంచనాలు వేయగా,మన రాష్ట్రంలో 10.20 శాతం అభివృద్ధి కనిపిస్తోంది. ఆర్థిక పురోగతికి తోడ్పడే వివిధ రంగాలలో వ్యవసాయం కూడా ఒకటి అని మేము అనుకోవడంలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 60 శాతం జనాభా సంక్షేమం, సిరి సంపదలూ వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది. వ్యవసాయ రంగంలో ప్రధానమైన అన్ని పంటల సాగులోను అధికోత్పత్తిని గత ఏడాదిలో సాధించడం మన రైతన్న కృషి ఫలితమే. వరి దిగుబడి హెక్టారుకు 2631 కిలోల నుంచి 3000 కిలోల పైచిలుకుకు చేరింది. జొన్న దిగుబడి 2398 కిలోల నుంచి 4247 కిలోలకు వేరుశనగ 301 కిలోల నుంచి 981 కిలోలకు పెరిగింది. మత్స్య పరిశ్రమలో కూడా 10.71 శాతం అభివృద్ధి నమోదైంది. మొత్తం మీద 2007-08 ఆర్థిక సంవత్సరంలో 180 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగల స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుతుందని అంచనా.బహుశా ఇది రాష్ట్ర వ్యవసాయం రంగ చరిత్రలోనే రికార్డు కావచ్చు.

## దేవాదుల... తెలంగాణ వరదాయిని

వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మెదక్ జిల్లాల్లో 3.67 లక్షల ఎకరాల సాగుకు ఉద్దేశించిన దేవాదుల ఎత్తిపోతల పథకం తెలంగాణ ప్రాంతానికి

వరప్రదాయినిగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కొత్తలోనే దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జలయజ్ఞంలో చేర్చింది. అంతకుముందు టిడిపి హయాంలోనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2003లోనే గంగారం సమీపంలో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వం దిగిపోవడం, అధికారానికి వచ్చిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించారు. పనుల ప్రారంభమయ్యాయి. మొదటి దశలో రూ.874 కోట్లు, రెండో దశలో రూ.1870 కోట్లు వెచ్చించారు. మూడో దశకు టెండర్లు పిలుస్తున్నారు. తాజాగా రూ. 2500 కోట్లకు పరిపాలనా పరమైన అనుమతులు లభించగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 1200 కోట్లు కేటాయించారు. ఇటీవలే అసోం ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాజెక్టును పరిశీలించారు. ఇందులో మొదటి దశ పూర్తయింది. దీని ద్వారా 20 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. రెండో దశ పనులు 70 శాతం పూర్తయ్యాయి. మూడో దశకు టెండర్లు పిలిచారు. ఈ నేపథ్యంలో మార్చి 18న దేవాదులకు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో బీంఘన్‌పూర్ సమీపంలో లీకేజీ ఏర్పడింది. వాల్వ్‌లు సైతం లీకయ్యాయి.

## ప్రాణహిత...చేవెళ్ల..ఎత్తిపోతల

- ఆరు జిల్లాలు (70 మండలాలు)...ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ, రంగారెడ్డి.
- 12 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు
- 160 టి.ఎం.సి.ల నీటి మళ్లింపు
- ఏడు లింక్ కాల్వలు;20 ఎత్తిపోతలు
- 1096 చెరువులకు ప్రాణాధారం
- హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు మంచినీళ్ళు
- పారిశ్రామికవాడలకు నీటి సరఫరా లింక్ కాలువల వ్యవస్థ ఇలా...
- ప్రాణహిత నది నుండి శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు
- శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నుంచి మోతేవాగు రిజర్వాయర్ మీదుగా మధ్య మానేరు జలాశయానికి

- మధ్యమానేరు జలాశయం నుంచి అనంతగిరి, ఎమామబాద్, తొడకపల్లి, తిప్పారం, పాములపర్తి మీదుగా షామీర్‌పేట జలాశయం వరకు
- మధ్యమానేరు జలాశయం నుంచి ధర్మారం,సింగి సముద్రం మీదుగా ఎగువ మానేరు జలాశయం వరకు
- షామీర్‌పేట జలాశయం నుంచి ఈదులాబాద్, తారామతి చెరువు మీదుగా ఇబ్రహీంపట్నం చెరువు వరకు
- షామీర్‌పేట జలాశయం నుంచి కాజిపెల్లి చెరువు, పొద్దుటూరు చెరువు మీదుగా చేవెళ్ల జలాశయం వరకు (దిగువ నీటిపారుదల ప్రాంత వ్యవస్థ)
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జలాశయం నుంచి (బ్యాక్స్ వాటర్స్) నిజాంసాగర్ కాలువలు, మాసాని చెరువు,మంచిప్ప, ఎల్లమ్మకుంట రిజర్వాయర్ మీదుగా భీమాపల్లి గ్రామ చెరువు వరకు లింక్ కాలువల తవ్వకం

## ప్రాజెక్టు వివరాలు

| | |
|---|---|
| ప్రాజెక్టు స్థలం | ఆదిలాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామం |
| అంచనా వ్యయం | రూ.17.87 కోట్లు |
| నిర్మాణ కాలపరిమితి | 4 సంవత్సరాలు |
| నదీ గర్భం నుంచి నీటిని తోడాల్సిన ఎత్తు | అత్యల్పంగా 150 మీటర్లు |
| సొరంగ మార్గాన తవ్వాల్సిన కాలువల పొడవు | 208.10 కిలోమీటర్లు |
| ప్రాజెక్టుతో అనుసంధానం చేసే చెరువులు | 23 |
| పరీవాహక ప్రాంతంలోని మొత్తం చెరువులు | 1096 |
| మళ్లించే నీరు | 160 టి.ఎం.సి.లు |

## సేద్యం ఇక దండగ కాదు...పండగే

కరువు కాటకాలతో గతంలో అల్లాడిన తెలుగునేలను జలకళతో పులకింప చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞం అజేయంగా సాగుతోంది. కళ్ళ ముందే సముద్రం పాలవుతున్న జలాలను చేలలోకి మళ్ళించి రైతన్న మోమును

వికసింపచేస్తోంది. ఇది దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయం-ఆంధ్రప్రదేశ్‌ను హరితాంధ్ర ప్రదేశ్‌గా మార్చే మధుర ఘట్టం. నాలుగేళ్ల కాలంలో పద్నాలుగు లక్షల ఎకరాలకు నీరిచ్చింది నిజం. 12 ప్రాజెక్టులను పూర్తి చేయడమూ నిజం. చెప్పింది చేయడం ఈ ప్రభుత్వ నైజం. మిగిలిన 62 ప్రాజెక్టులను పూర్తి చేసి అంతిమంగా కోటి ఎకరాలకు నీళ్లదించబోవడం నిజం. నీరు లేక, పైరు లేక రైతాంగం అలమటించే రోజులు పోయాయి. పసిడి పంటలతోనే నిజమైన పండగని, రైతన్నలే రాష్ట్రానికి ప్రాణమని చాటే రోజులొచ్చాయి. కరవును శాశ్వతంగా పారద్రోలేందుకు చేపట్టిన జలయజ్ఞం. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నిర్విఘ్నంగా సాగుతోంది. సముద్రం పాలవుతున్న జలాలను పొలాలకు తరలించే సత్సంకల్పం నిజమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ, ధ్యాస వ్యవసాయమే. మా లక్ష్యం,మా గమ్యం రైతాంగమే. జరుగుతున్న అభివృద్ధే అందుకు నిజమైన నిదర్శనం.

## రుణాలు మాఫీ

రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి.లపై ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఈ వర్గాలకు చెందిన 26 లక్షల మందికి లబ్ధి చేకూరే ఆర్థిక వరాలను ప్రభుత్వం ప్రకటించింది. ఎస్.సి. ఆర్థిక సహకార సంస్థ ద్వారా రుణాలు తీసుకున్న 14,25,194 ఎస్.సి.లబ్ధిదారులు ఇక తమ రుణాలను కట్టవలసిన అవసరం లేదు. వీళ్లు కార్పొరేషన్‌కు బకాయిపడ్డ రూ.1108.83 కోట్లు ముఖ్యమంత్రి రద్దు చేశారు. అంతేకాక ఈ వర్గానికి చెందిన ప్రజలు చెల్లించవలసిన విద్యుత్ బకాయిలు రూ.183 కోట్లను కూడా రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఎస్.టి. ఆర్థిక సహకార సంస్థకు 10 లక్షల మంది లబ్ధిదారులు చెల్లించవలసిన రుణాలు రూ. 104 కోట్లను కూడా ప్రభుత్వం రద్దు చేసింది.

ఇందిరమ్మ మొదటి దశలో ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇళ్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వమే ఇళ్లు కట్టించడానికి నిర్ణయించడం మరో విశేషం. వీటిని ఇందిరా ఆవాస్ యోజన (ఐఎవై) కింద చేపడుతుంది. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల పారిశుధ్య పనుల నిర్వహణను ఔట్ సోర్సింగ్ ద్వారా చేపడతారు. ప్రైవేట్ భవనాలలో నిర్వహిస్తున్న వసతిగృహాలను సొంత భవనాలు నిర్మించడానికి సంబంధించి ఎన్ని నిధుల అవసరమవుతాయో అంచనా వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యార్థులకు సంబంధించి కూడా గతంలో ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా విద్యా సంవత్సరం ఆరంభంలోనే మొత్తం సంవత్సరానికి అవసరమయ్యే




ఉపకార వేతనాలు మంజూరు చేయాలని కూడా ప్రభుత్వ నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల తమకు ఉపకార వేతనాలు మంజూరు కాలేదనే ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పడుతుంది. ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగులు పరిశ్రమల స్థాపనకు తీసుకునే రుణాలకు పూచీకత్తు కూడా ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో చెల్లిస్తుంది. అంతేగాక ఇంతకు ముందు ప్రకటించిన విధంగా 5 వేల మంది పారిశ్రామికవేత్తలను సిద్ధం చేసేందుకు కూడా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. భూమి కొనుగోలుకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎకరాకు కేవలం రూ. 60 వేలు చెల్లించగా, ఈ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ ఒక లక్షకు పెంచింది. తాజాగా రూ. 2 లక్షలకు పెంచేందుకు అవసరమయ్యే వ్యయప్రయాసలను పరిశీలించాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. శాశ్వత ఇళ్ల నిర్మించలేని ప్రాంతాలలో నివసించే గిరిజనులు సెమీ పర్మినెంట్ ఇళ్లు నిర్మించు కోవడానికి నిర్ణయించారు.

## బయోటెక్‌లో అగ్రస్థానం

రాష్ట్ర ప్రగతికి వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో మంచి ఫలితాలు ఇస్తున్నాయి. వ్యవసాయా నికి అవసరమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో కూడా పెట్టుబడులు రాబట్టేందుకు, కొత్త ప్రాజెక్టులు నెలకొల్పేందుకు అనేక ప్రోత్సాహకాలతో చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో ఐ.టి. రంగంతో పాటు బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ పార్క్, ఫ్యాబ్ సిటీ, ఎస్ఇజెడ్‌ల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ సారించింది. బల్క్‌డ్రగ్ రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన

హైదరాబాద్‌ను ఇప్పుడు బయోటెక్నాలజీ రంగంలో కూడా ఆ స్థాయిలో తెచ్చేందుకు కృషి చేస్తుంది. ఇందుకోసం కంపెనీలను ఆకర్షించేందుకు పెట్టుబడులకు అనువైన బయోటెక్నాలజీ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది.

దేశంలోనే బయోటెక్నాలజీకి కేంద్రంగా నిలిచిన మన రాష్ట్రంలో అత్యాధునిక టెక్నాలజీతో 600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జినోమ్ వ్యాలీ, ఐసిఐసిఐ నాలెడ్జ్ పార్క్, ఎస్పీ బయోటెక్ పార్క్‌లతో పాటు మొత్తం అయిదు బయోటెక్నాలజీ పార్కులను అభివృద్ధి చేయగా, అందులో దాదాపు 150 ప్రాజెక్టులు ఏర్పాటయ్యాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన జీనోమ్ వ్యాలీలో 53 ఇంటర్నేషనల్ బయోటెక్ కంపెనీలతో పాటు మొత్తం 100 బయోటెక్ కంపెనీలు ఇందులో ఉత్పత్తులు, పరిశోధనలు నిర్వహిస్తున్నాయి. ఇందులో డూపాంట్ నాలెడ్జ్ సెంటర్, నెక్టర్, థెరాపిటిక్స్, అల్‌బనీ మాల్క్యులర్ రీసెర్చి, మిత్రాస్ కెమికల్స్, చెనెల్లి ఫార్మా, ఎన్ఎన్‌డి బయోమెడికల్ డేటా సిస్టమ్స్, శాంతా బయోటెక్, భారత్ బయోటెక్, బయోలజికల్-ఇ, జివికె బయోసైన్స్, డాక్టర్ రెడ్డీస్ లాంటి సంస్థలు నెలకొల్పారు.

గడిచిన మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం బయోటెక్నాలజీ రంగంలో 700 కోట్ల రూపాయల పెట్టుబడిని రాబట్ట కలిగింది. రానున్న ఐదేళ్లలో మరో రూ.1500 కోట్లు పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నది. రాష్ట్రంలో ఇప్పటికే 200 ఎకరాల్లో ఐసిఐసిఐ నాలెడ్జి పార్క్, 144 ఎకరాల్లో షాపూర్‌జీ పల్లోంజ్ బయోటిక్ పార్క్ ఫేజ్ 1 ఏర్పాటుకు ప్రభుత్వం భూమి కేటాయించింది. అలాగే, నేషనల్ ఏనామల్ పార్క్‌కు 100 ఎకరాలు, బయోటెక్ పార్క్ ఫేజ్ 2కు 162 ఎకరాలు, నేషనల్ సెంటర్ ఫర్ ట్రాన్స్‌లేషన్ రీసెర్చి (సిసిఎంబి)కి 150 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. మూడు కోట్ల రూపాయలతో అగ్రి సైన్స్ పార్క్ (ఇక్రిశాట్), 15 కోట్లతో ఎపిఐడిసి వెంచర్ క్యాపిటల్ ఫండ్ , రూ.10 కోట్లతో ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్స్‌లను ఏర్పాటు చేశారు. ఎస్‌పి బయోటెక్ పార్క్ ఫేజ్ 3ని ఎపిఐఐసి అభివృద్ధి చేసింది. ఐసిఐసిఐలో 12 ప్రాజెక్టులు, ఎస్‌పి బయోటెక్ పార్క్ ఫేజ్ 1లో 8 ప్రాజెక్టులు, ఫేజ్ 2లో మూడు ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో అంతర్జాతీయ సంస్థలతో పాటు, దేశీయ సంస్థలను కూడా పెద్ద ఎత్తున రాబట్టేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తుంది.

## సాఫ్ట్‌వేర్ కళకళలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2007-08)లో ఐటీ పరిశ్రమ ఆశించిన

విధంగానే మెరుగైన అభివృద్ధిని నమోదు చేస్తోందని సంబంధిత వర్గాలు తెలియ పేర్కొంటున్నాయి. 2008-09 ఆర్థిక సంవత్సరాం తానికి ఐటీ పరిశ్రమలో 3 లక్షల మంది నిపుణులు పని చేస్తుంటారని,అంతేగాక వీటి వల్ల పరోక్షంగా 12 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఆ వర్గాలు వివరిస్తున్నాయి. 2006-07లో రాష్ట్రం నుంచి రూ.18, 500 కోట్ల విలువైన సాఫ్ట్‌వేర్ ఎగుమతులు జరిగాయి. 2005-06 కంటే ఇది 48 శాతం అధికం. అప్పట్లో దేశీయంగా సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో 33 శాతం పెరుగుదలే ఉంటే మన రాష్ట్రం మాత్రం దానిని మించిన వృద్ధి నమోదు చేసింది. వాస్తవానికి 2006-07తో పోలిస్తే 2007-08లో వృద్ధి తగ్గనప్పటికీ మొత్తం మీద ఫర్వాలేదనిపించే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 35 శాతం పెరుగుదల నమోదవుతుందని ముందుగానే అంచనా వేశామని, ఇప్పుడు అదే జరుగుతోందని సంబంధిత అధికారవర్గాలు వివరిస్తున్నాయి.

## పెట్టుబడులకు రాజధాని

పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమలు స్థాపించడానికి హైదరాబాద్ అనుమైన ప్రాంతమని ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి చెప్పారు. ఐటి పరిశ్రమ స్థాపనకు హైదరాబాద్ అనువైన కేంద్రమని చాటి చెప్పేందుకు ఈ సదస్సు సరైన వేదికగా అభివర్ణించారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రం, ప్రత్యేకించి హైదరాబాద్‌లో ఐటి పరిశ్రమతో పాటు మరెన్నో పరిశ్రమలు స్థాపితమైనట్లు పేర్కొన్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు తాజాగా విడుదల చేసిన ఒక నివేదికలో ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు వై.ఎస్. వెల్లడించారు. తాము అధికారానికి వచ్చినప్పటి నుంచి పరిశ్రమల్లో, ఉపాధి కల్పనలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ సంవత్సరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగ్‌తో పాటు ఇతర కళాశాలల్లోని గ్రాడ్యుయేట్‌లకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే 683 జవహార్ నాలెడ్జ్ సెంటర్లు (జెకెసి) ఏర్పాటు చేసినట్లు వై.ఎస్.చెప్పారు.

పరిశ్రమల స్థాపనకు ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, వరంగల్ లాంటి ద్వితీయ శ్రేణి పట్టణాలకూ విస్తరించాలన్న విధానంతో పై ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు వెయ్యి కిలోమీటర్ల తీరప్రాంతాభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున కృషి చేస్తోందన్నారు. అలాగే, రాజమండ్రి, విశాఖపట్నం, తిరుపతిలోని విమానాశ్రయాలనూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత నాలుగేళ్లలో

ఐటి పరిశ్రమాభివృద్ధి సగటు 42 శాతంగా నమోదైందన్నారు. ఈ అభివృద్ధి జాతీయ సగటుకన్నా 7 శాతం ఎక్కువన్నారు.

రాష్ట్రం నుంచి రూ. 18,582 కోట్ల విలువ గల ఐ.టి. ఉత్పత్తులు ఎగుమతి అయినట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో హైదరాబాద్ ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరుకున్నందున రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెడుతున్నామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడమే కాకుండా, పరిశ్రమల స్థాపనలో వ్యయం కూడా తగ్గుతుందన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో కూడా వృత్తి కళాశాలలు ఏర్పాటవుతున్నందున పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధికి కావాల్సిన మానవ వనరుల కొరత తీరుతుందన్నారు. దీనివల్ల అభివృద్ధిలో అసమానతలు తొలుగుతాయని పేర్కొన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫలితాలు రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలకూ చేరాలన్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లు కూడా దేశం మొత్తం మీద రాష్ట్రంలోనే ఎక్కువ మంజూరైనందున పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. 2006-07 సంవత్సరంలో దేశంలో ఐటి ఉత్పత్తులు 31 బిలియన్ డాలర్లుండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 40 మిలియన్ డాలర్లుగా నమోదైందన్నారు. 2010 సంవత్సరానికి 60 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## టర్నోవర్ రూ. 100 కోట్లు

రాష్ట్రంలో పర్యాటక రంగానికి పట్టం కట్టనున్నారు. భవిష్యత్‌లో ఈ రంగం ప్రభుత్వానికి ఒక ముఖ్య ఆదాయ వనరు కానుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ టర్నోవర్ రూ. 100 కోట్లకు చేరనుంది. నాగార్జునసాగర్‌లో మెగాటూరిజం ప్రాజెక్టు, పులికాట్, కొల్లేరు సరస్సుల్లో ఎకో టూరిజం ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంచ చేసిన కృషికి గుర్తింపుగా ఈ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనలో 2006-07 సంవత్సరానికిగానూ జాతీయ స్థాయిలో రెండు అవార్డులు వచ్చాయి. ఈ రంగం అభివృద్ధిలో దేశంలోనే మనం ముందున్నాం. గోదావరి నదిలో పాపికొండల వరకూ క్రూయిజ్ బోటింగ్ అంశాలను జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. వీటితో పాటు ప్రైవేట్ రంగం నుంచి మరో రెండు అవార్డులు లభించాయి. నాగార్జునసాగర్‌లో మెగా టూరిజం పథకాన్ని చేపట్టనున్నారు. భూముల సేకరణలో అనుమతి సమస్యలు తలెత్తకుండా అటవీశాఖతో సమన్వయంతో వ్యవహరిస్తున్నామన్నారు. పులికాట్, కొల్లేరు సరస్సుల్లో ఎకో టూరిజం ప్రాజెక్టుకు కేంద్రం నిధులు అందిస్తుంది.

సదరన్ స్ప్లెండర్ ఎక్స్‌ప్రెస్ ప్యాలెస్ అన్‌వీల్స్ తరహాలో రాష్ట్రంలోనూ సదరన్ స్ప్లెండర్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టనున్నారు. తొలుత దీనికయ్యే రూ. 50 కోట్ల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే కేటాయిస్తుందని, ప్రాథమికంగా కొంత నష్టాన్ని భరించకతప్పదని, భవిష్యత్తులో వచ్చే ఆదాయాన్ని కేంద్రంతో పంచుకోవాలి. ఈ ఎక్స్‌ప్రెస్ ఒరిస్సా, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల సమన్వయంతో ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. వారి స్పందనను బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరుగనున్న ప్రపంచస్థాయి పర్యాటక సదస్సుకు ముందే ఈ రైలు వస్తుంది. సింగపూర్, శ్రీలంక దేశాల సమన్వయంతో రాష్ట్రంలో కోస్తా టూరిజం కారిడార్ ఏర్పాటు చేస్తారు.

## ఎ.ఐ.బి.పి.కి రూ.20 వేల కోట్లు

కేంద్ర బడ్జెట్‌లో కొన్ని సాగునీటి పథకాలను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడం, సత్వర సాగునీటి ప్రయోజన పథకం (ఎ.ఐ.బి.పి.) నిధుల కేటాయింపు పెంచడం వల్ల రాష్ట్రం ఎక్కువగ లబ్ధి పొందే వీలుంది. కొన్నింటినైనా జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ నాలుగేళ్లుగా కోరుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను ఈ విధంగా గుర్తించాలని కోరింది. తర్వాత ప్రాణహిత–చేవెళ్లతో పాటు దుమ్ముగూడెం–టేల్‌పాండ్‌ను కలిపింది. 14 ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా చేపట్టనున్నట్లు కేంద్రం ప్రకటించడంతో వివాదం లేని దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని కూడా దీనికిందకు చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది.

జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడానికి కేంద్రం మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుంటోంది. దేశాల రాష్ట్రాల మధ్య ఛివాదం ఉన్న ప్రాజెక్టులు, నదులను అనుసంధానానికి ప్రాధాన్యం ఉన్నవి. నీటి పారుదలతో పాటు విద్యుత్తు ఉత్పత్తికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయనుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా సాగునీటితో పాటు 960 మెగావాట్ల విద్యుదుత్పత్తికి అవకాశం ఉంది. నదుల అనుసంధానంలో కూడా ఇది కీలకమైనది. రెండు అనుమతులు మినహా అన్ని వచ్చాయి. కాబట్టి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడానికి ఎక్కువ అవకాశం ఉందని నీటిపారుదల వర్గాలు అంచనా వేస్తున్నాయి. దేవాదులను మూడు దశలలో పూర్తి చేయడానికి రూ. 7 వేల కోట్ల అవసరం. ఇప్పటి వరకు రూ.2500 కోట్లు వ్యయం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ఉపయోగపడుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని

రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. ప్రాణహిత-చేవెళ్ల, దుమ్ముగూడెం-టేల్‌పాండ్‌ల కోసం కూడా ఒత్తిడి పెంచనుంది.

ఎ.ఐ.బి.సి. కింద గత రెండేళ్లలో లబ్ధిపొందిన ఆంధ్రప్రదేశ్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరింత ఎక్కువగా నిధులు పొందే అవకాశం ఉంది. కేంద్రం ఎ.ఐ.బి.సి.కి రూ. 20 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇటీవల కాలంలో ఎక్కువ ప్రాజెక్టులకు అనుమతులు రావడం వల్ల రాష్ట్రానికి దీని కింద లక్ష్యం మేరకు నిధులు వచ్చే అవకాశం ఉంది. 2006-07లో ఈ పథకం కింద రూ. 842 కోట్లు రాష్ట్రానికి దక్కాయి. 2007-08లో రూ.1250 కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. జనవరి వరకు రూ.576 కోట్లు వచ్చాయి. మరో రూ. 500 కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు తుదిదశలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం మార్చి చివరిలో ఎ.ఐ.బి.పి. కింద ఎక్కువ నిధులు విడుదలవుతున్నాయి. 2008-09లో రూ. 2 వేల కోట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఎక్కువ ప్రాజెక్టులకు అనుమతులు వచ్చినందుకు ఆశించిన దాని కన్నా ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉందని నీటి పారుదల వర్గాలు భావిస్తున్నాయి. శ్రీరాం సాగర్ వరద కాలువ (రూ.600 కోట్లు), దేవాదుల (రూ. 300 కోట్లు), శ్రీరాంసాగర్ రెండవ దశ (రూ. 260 కోట్లు), తోటపల్లి (రూ.60 కోట్లు) గుండ్లకమ్మ (రూ.70 కోట్లు), బీమా (350 కోట్లు), మధ్యతరహా ప్రాజెక్టులు (రూ. 300 కోట్లు), చిన్ననీటి వనరులు (రూ. 60 కోట్లు) ఎ.ఐ.బి.పి.ద్వారా పొందాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం ఎ.ఐ.బి.పి. నిధులు పెంచినందుకు ఇంకా ఎక్కువ రావచ్చని నీటిపారుదల శాఖ వర్గాలు అభిప్రాయపడ్డారు.

## సర్వ(ధారి) ఉపాధినామ సంవత్సరం

నిరుద్యోగ యువతకు భారీ ఎత్తున ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే దిశలో విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం , ఈ కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు 2008 సంవత్సరాన్ని 'ఉపాధి నామ సంవత్సరంగా'ప్రకటించింది. వచ్చే రెండు మూడేళ్లలో పరిశ్రమలు, ఐ.టి. తదితర రంగాలలో 10 లక్షల ఉద్యోగాలు,ప్రభుత్వంలోని వివిధ శాఖలలో లక్ష ఉద్యోగాలు రాష్ట్ర యువతకు అందుబాటులోకి తేగలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉంది. ఆర్థిక వృద్ధి, మార్కెట్‌ల విస్తరణ, నూతన పెట్టుబడుల రాకతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయి. అయితే, వందల కోట్ల పెట్టుబడులతో

రాష్ట్రానికి వస్తున్న భారీ పారిశ్రామిక గ్రూపులకు అవసరమైన నిపుణత కలిగిన ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది. అందువల్ల కేవలం రెండు మూడు నెలల శిక్షణతో సాధారణ విద్యార్హతలు కలిగిన యువతీ యువకులను ఆ పెద్ద కంపెనీలలో చేర్పించే బృహత్తర బాధ్యతను ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడం విశేషం. ఆంధ్రప్రదేశ్ వచ్చే ఏడేళ్ల కాలంలో 80 లక్షల ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతుందని ఇటీవల కొంతమంది నిపుణులతో కూడిన ఒక బృందం తన తాజా నివేదికలో పేర్కొంది. ఇందులో కనీసం 10 లక్షల ఉద్యోగాలను ఈ రెండేళ్లలో రాష్ట్ర యువతకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

ఇక రిటైల్ వ్యాపారం విప్లవాలు సృష్టిస్తోంది. ఈ రంగంలో కనీసం 20 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయి. ఇక ఐ.టి.,ఐ.టి. ఆధారిత రంగాలలో దాదాపు 10 లక్షల ఉద్యోగాలు వస్తున్నట్టు 'నాస్‌కామ్' సంస్థ వేసిన అంచనాలు తెలియచేస్తున్నాయి. ఇందులో సింహ భాగం మన రాష్ట్రానికే దక్కగలదని ప్రభుత్వం భావిస్తోంది. గడచిన మూడేళ్ల కాలంలో పరిశ్రమలు, ఐ.టి. రంగాలలో రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను మన రాష్ట్రం సాధించకలిగింది. ఈ గణాంకాల ఆధారంగానే 2008 సంవత్సరాన్ని ఉపాధి నామ సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించగలిగింది. ఇక ప్రభుత్వం వైపు నుంచి ఈ ఏడాడి ఒక్క పోలీసు శాఖలోనే దాదాపు 25 వేల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగానే 10,119 పోస్టుల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఇందులో 956 మహిళా కానిస్టేబుల్ పోస్టులు కూడా భర్తీ చేయనున్నారు.

టీచర్లు, లెక్చరర్లు, డాక్టర్లు, ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా భర్తీ చేసే పోస్టులు, తదితరాలు మరో 60 వేల వరకు ఉంటాయి. మిగతా రంగాలలో జరిగే సాధారణ నియామకాలు ఎలాగూ జరుగుతూనే ఉంటాయి. అందువల్ల ఈ ఉపాధి కల్పనా లక్ష్యాన్ని అనుకున్న విధంగా సాధించగలమని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసిస్తోంది. గడచిన మూడు సంవత్సరాలలో 2,36,962 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించింది. ఇందులో ఒక్క ఐ.టి. రంగంలోనే లక్ష ఉద్యోగాలు లభించాయి. ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఏర్పడడానికి ముందు 10-12 ఏళ్లకు ఈ రంగంలో వచ్చిన ఉద్యోగాలు కేవలం 80 వేలు కాగా, గత మూడేళ్లలోనే లక్ష ఉద్యోగాలు కొత్తగా లభించాయి.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన భూమి, విద్యుత్ తదితర వసుతులు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆయా పరిశ్రమలలో మన రాష్ట్రం వారికి

ఉపాధి కల్పించే విషయంలో కూడా తగిన శ్రద్ధ తీసుకుంటోంది. ఈ మేరకు ఆయా కంపెనీల నుంచి ఒప్పందం సమయంలోనే స్పష్టమైన హామీలు పొందుతోంది. ఈ కృషి ఫలితంగానే, నెల్లూరు జిల్లాలో 'అపాచీ' కంపెనీకి చెందిన ఒక్క ఫ్యాక్టరీలోనే 4,500 మందికి, అలాగే విశాఖపట్నంలో బ్రాండిక్స్ అనే సంస్థలో రెండు వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయి. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక వంక పరిశ్రమలను ప్రోత్సహిస్తూ, మరోవంక ఉద్యోగావకాశాలను పెంపొందిస్తోంది.

మన రాష్ట్రంలో నిర్మాణ రంగం మంచి జోరుగా సాగుతోంది. ఈ రంగంలో ఎంతమందికి అవకాశం ఉంటే, అంతమందికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. నిరుద్యోగ యువతకు ఆయా రంగాలలో అర్హత లభించేలా పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు కూడా చేపడుతోంది. ఉదాహరణకు, మన రాష్ట్రంలోని 'నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్'లో ఇంతకు ముందు ఏడాదికి వెయ్యి నుంచి 1500 మంది మాత్రమే శిక్షణ పొందుతూ ఉండేవారు. కానీ, ఈ ఏడాది ఈ సంస్థలో 30 వేల మంది శిక్షణ పొందడం గమనార్హం. ప్రభుత్వం నిర్వహిస్తున్న జవహర్ నాలెడ్జ్ సెంటర్లు కూడా యువతకు ఉద్యోగావకాశాలను మరింత మెరుగు పరుస్తున్నాయి . 383 ఇంజనీరింగ్, ఎం.సి.ఎ. కాలేజీల్లో జవహర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రభుత్వం విస్తరించింది. అలాగే, 276 డిగ్రీ కళాశాలల్లో కూడా ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటివల్ల ఉద్యోగావకాశాలు బాగా పెరిగాయి. వచ్చే ఏడాది జవహర్ నాలెడ్జ్ సెంటర్ల సంఖ్యను మరింత పెంచాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది.

మరోవంక, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున అమలవుతోంది. ఫలితంగా ఏ ప్రాంతం వారికి ఆ ప్రాంతంలోనే పనులు కల్పించి, ఉపాధి అవకాశాలు పెంచడం జరిగింది. దీంతో వలసలకు కూడా బ్రేక్ పడింది. అలాగే, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 'జాబ్ మేళాలు' నిర్వహించి, నిరుద్యోగులను గుర్తించి, వారికి అవసరమైన శిక్షణ కల్పించడం ద్వారా ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ జాబ్ మేళాలకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఈ విధంగా ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యంగా ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

'అభివృద్ధి–సంక్షేమం' లక్ష్యంగా పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ రంగానికి పెద్దపీట వేస్తోంది. అందుకు 2008 సంవత్సరాన్ని ఉపాధి నామ సంవత్సరంగా ప్రకటించింది. ఎంత ఎక్కువ మందికి ఉపాధి కల్పించగలిగితే

అంత ఎక్కువ మందికి ఈ ఏడాది ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వ ధ్యేయం. ఉద్యోగాల కల్పన, ఉద్యోగార్థులకు అవసరమైన శిక్షణ కల్పించడానికి 2008-09 బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని కూడా ప్రభుత్వం భావిస్తోంది.

## ఉపాధి హామీతో వలసల నియంత్రణ

'నిరుపేదలకు పెద్ద ఎత్తున పని కల్పించాలన్న లక్ష్యంతో రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు వరంగా మారింది. ఇదొక చారిత్రాత్మకమైన పథకం. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పథకం భారతదేశంలోనే అద్వితీయమైన కార్యక్రమం. ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు చాలా వరకు ఆగిపోయాయి. కూలి కోసం ఉన్న ఊరిని, కుటుంబాన్ని వదలి సుదూరం వెళ్లే కూలీల సంఖ్య తగ్గింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో వలసలు గణనీయంగా తగ్గాయి. ఉపాధి హామీతో గ్రామీణ ప్రజల్లో జీవితాల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపయ్యింది' అని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జి.చిన్నారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ప్రారంభించి ఈ నెల (ఫిబ్రవరి రెండవ తేదీ నాటికి రెండేళ్లు పూర్తి అవుతోంది. ఈ పథకాన్ని ప్రప్రథమంగా మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం 2006 ఫిబ్రవరి 2వ తేదీన భారత ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్, యుపిఎ ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించారు. ఈ పథకం రాష్ట్రంలో ప్రారంభమై 2006వ సంవత్సరంలో 13 జిల్లాలు ఆదిలాబాద్, అనంతపురం, చిత్తూరు, కడప, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, విజయనగరం, వరంగల్ జిల్లాల్లో అమలుచేయగా రెండో దశలో 2007 ఏప్రిల్ నుండి ఆరు జిల్లాలు, తూర్పు గోదావరి, కర్నూలు, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేశారు. ప్రస్తుతం ఈ పథకం రాష్ట్రంలో 19 జిల్లాల్లోని 964 మండలాల్లో, 19347 గ్రామ పంచాయతీల్లో అమలవుతోంది. కృష్ణా, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేసారు. రాబోయే రోజుల్లో 20 లక్షల మందికి 100 రోజుల ఉపాధిని ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 2008-09 సంవత్సరానికి 40 లక్షల మందికి 100 రోజుల ఉపాధిని కల్పించాలని నిర్ణయించింది.

## 83 లక్షల మందికి ఉపాధి

ఈ పథకం కింద లక్షలాది మందికి ఉపాధి కల్పించారు. 24 నెలల కాలంలో 83 లక్షల మందికి ఉపాధి కార్డులు ఇచ్చారు. 70 లక్షల మందికి ఉపాధి కల్పించారు. 45 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 19,74,25,945 పని దినాలు కల్పించారు. దాదాపు 18 కోట్ల రూపాయలు వేతానాల రూపంలో కూలీలకు పంపిణీ చేశారు. 32,93,464 మంది పురుషులకు, 36,93,163 మంది మహిళలకు 46,413 మంది వికలాంగులకు ఉపాధి కల్పించారు. కూలీలలో 30 శాతం మహిళలు ఉండాలని చట్టం చెబుతున్నప్పటికీ, సగం కన్నా ఎక్కువ మంది ఆడవారు ఉండడమనేది గర్వించదగిన అంశం. సగటున ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 81.75 లభిస్తోంది.

## స్మార్ట్ కార్డు ద్వారా వేతనాలు

ఉపాధి కూలీలందరికీ స్మార్ట్ కార్డుల ద్వారా వేతనాలు పంపిణీ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, చిత్తూరు, పశ్చిమ గోదావరి ఈ ఆరు జిల్లాల్లో స్మార్ట్ కార్డులు ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద వరంగల్ జిల్లాలో ఆరు మండలాలు, కరీంనగర్ జిల్లాలోని రెండు మండలాల్లో ఈ విధానం ప్రయోగాత్మకంగా అమలవుతోంది. డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తారు. వేతనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నారు. చట్టం ప్రకారం కూలీలకు 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలి. అయితే గతంలో 30 శాతం కూలీలకు 15 రోజుల్లో కూలి చెల్లించగా, ప్రస్తుతం 60 శాతం కూలీలకు పక్షంలోపే కూలీని చెల్లిస్తున్నారు. వచ్చే మూడు నెలల్లో 90 శాతం కూలీలకు 15 రోజుల్లోపు కూలీని చెల్లించడానికి రూపకల్పన చేశారు. తూర్పు గోదావరి,నెల్లూరు, చిత్తూరు, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలు దాదాపు 81 శాతం కూలీలకు వారం రోజుల్లోనే వేతనాలు చెల్లిస్తున్నాయి. పారదర్శకతకు ఇది నిలువుటద్దం

ఏ మాత్రమూ అవినీతికి ఆస్కారం లేకుండా ఈ పథకం సమర్థవంతంగా అమలవుతోంది. ఉపాధి హామీ పథకం అమలు జరుగుతున్న పనుల వివరాలు, కూలీల చెల్లింపులు అన్నీ కూడా వెబ్‌సైట్‌లోనూ, ఆన్‌లైన్ సిస్టం ద్వారా పారదర్శక పద్ధతిలో ప్రజల ముందు ఉంచుతున్నది.

## నియోజకవర్గాల అభివృద్ధికి రూ.110 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల అభివృద్ధి నిధులను విడుదల చేసింది. 2007-08 సంవత్సరానికిగాను ఇప్పుడు రూ.110.62 కోట్లు మంజూరు చేసింది. తెలంగాణ ప్రాంతంలో ఒక్కో శాసనసభ్యుడికి రూ. 50 లక్షలు, తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి మండలి కోటా కింద మరో రూ. 50 లక్షలు కేటాయించారు. మిగతా జిల్లాల్లో ఎమ్మెల్యేలకు రూ. 50 లక్షలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోటా కింద మిగిలిన రూ. 50 లక్షలు కేటాయించారు. నిబంధనల ప్రకారం పనులు నిర్వహించేందుకు పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. సంబంధిత శాసనసభ్యులను సంప్రదించి నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా నియోజకవర్గాల్లో ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాల్లో 16.2%, ఎస్సీ జనాభా ఉన్న ప్రాంతాల్లో 6.6.% నిధులను విధిగా వ్యయం చేయాలని సూచించింది. ప్రజాప్రతినిధులు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి మండలి సూచించిన పనులకే ఈ నిధులు కేటాయించాలని పేర్కొంది. ఈ నిధులను ఈ ఏడాది చేపట్టిన పనులకే వ్యయం చేయాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపులకు వినియోగించరాదని స్పష్టంగా తెలిపింది.

## ప్రతి చోటా డిగ్రీ కాలేజీలు

రాష్ట్రంలో జూనియర్ కళాశాలలున్న ప్రతి మండలంలో డిగ్రీ కళాశాలలను కూడా ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వచ్చే పదేళ్లలో ఉన్నత విద్యను చదివేవారి సంఖ్యను పదిహేను శాతానికి పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు అన్ని మండలాల్లో ప్రైవేట్ రంగంలో కొత్తగా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 11 వందలకు పైగా మండలాలు ఉండగా ఇందులో కేవలం సగం మండలాల్లోనే జూనియర్ కళాశాలలున్నాయని ఉన్నత విద్యా మండలి ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనంలో బయటపడింది. జూనియర్ కాలేజీలున్న ప్రతీ మండలంలో వచ్చే విద్యా సంవత్సరం కొత్తగా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చే కడప జిల్లాలో 47 మండలాల్లో జూనియర్ కళాశాలలు ఉండగా కేవలం 17 మండలాలలోనే

డిగ్రీ కళాశాలలున్నట్లు విద్యా మండలి నిర్వహించిన అధ్యయనంలో బయటపడింది. అయితే ఈ జిల్లాలోని ఏడు మండలాలలో కొత్తగా డిగ్రీ కళాశాలలు ప్రారంభించేందుకు మండలి ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఈ మేరకు తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌లో కళాశాలల ఏర్పాటుకు దరఖాస్తులను కూడా ఆహ్వానించింది. మరో 23 మండలాల్లో కొత్తగా డిగ్రీ కళాశాలలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చే కృష్ణా జిల్లాలో 47 మండలాల్లో జూనియర్ కాలేజీలుండగా 30 డిగ్రీ కాలేజీలు, గుంటూరు జిల్లాలో 53 కాలేజీలకు గాను 35 డిగ్రీ కాలేజీలు, ప్రకాశం జిల్లాలో 52 మండలాల్లో జూనియర్ కాలేజీలు ఉండగా 27 మండలాల్లోనే డిగ్రీ కాలేజీలు ఉన్నట్లు ఉన్నత విద్యా మండలి గుర్తించింది. ఆ మూడు జిల్లాల్లో పదిహేడు మండలాల్లో వెనువెంటనే డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని, మరో 43 మండలాల్లో దశల వారీగా ఉన్నత విద్యావ్యాప్తి కోసం డిగ్రీ కళాశాలల ఏర్పాటు అవసరమని అధికారులు భావిస్తున్నారు. డిగ్రీ కాలేజీల అనుమతికి తాజా నోటిఫికేషన్, కొత్త డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు సంబంధించి ఉన్నత విద్యా మండలి ఇప్పటికే జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుబంధంగా మరిన్ని ప్రాంతాల్లో కళాశాలల ఏర్పాటుకు సంబంధించి అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రతిపాదించినట్లు సమాచారం. 2015 సంవత్సరానికల్లా దేశంలో ఉన్నత విద్య చదివే వారి సంఖ్య తొమ్మిది శాతం నుంచి 15కు పెంచాలని జాతీయ నాలెడ్జ్ కమిషన్ భావించిన నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్నత విద్యను మరింత పరిపుష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే జూనియర్ కళాశాలలున్న ప్రతీ మండలంలో విధిగా డిగ్రీ కాలేజీలను ప్రారంభించాలని నిర్ణయించింది.

## బడుగులపై వరాల జల్లు

బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఇటీవల జరిపిన సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ఖజానాపై కోట్లాది రూపాలయ భారం పడుతున్నా, బలహీనవర్గాల విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మెస్‌చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను పెంచారు. ఇంకా అనేక అంశాలపై సానుకూల నిర్ణయాలు ప్రకటించారు. ఉపకార వేతనాల మంజూరుకు ఆదాయ పరిమితిని పెంచారు. వారు కట్టిన ఫీజులను రీ–ఇంబర్స్‌మెంట్ పథకం కింద తిరిగి చెల్లించాలని నిర్ణయించారు.

## ఫీజుల వాపస్

ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు కట్టిన ఫీజులో రూ. 10 వేల వరకు మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తున్నది. ఈ మొత్తాన్ని రూ. 26 వేలకు హెచ్చించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారు. అదే మెడిసిన్ చదివే విద్యార్థులకు రీ-ఇంబర్స్‌మెంట్ పరిమితిని రూ. 34 వేల నుంచి రూ. 55 వేలకు హెచ్చించాలని డాక్టర్ రాజశేఖరరెడ్డి నిర్ణయించారు.

పి.జి. కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులను రూ. 2 వేల వరకు రీఇంబర్స్ చేసేవారు.ఆ మొత్తాన్ని రూ. 5వేలకు పెంచడానికి సమావేశంలో నిర్ణయించారు. డిగ్రీ స్థాయి విద్యార్థులకు రీ-ఇంబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ. 1000 నుంచి రూ. 2500లకు,ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 750 నుంచి రూ. 1500లకు పెంచుతున్నారు.ఇలా ఫీజులు రీ-ఇంబర్స్‌మెంట్ మొత్తాలను పెంచిన కారణంగా ప్రభుత్వంపై అదనంగా రూ. 297 కోట్ల వరకు భారం పడుతుంది.

## బీసీ విద్యార్థుల కోసం

బీసీల సంక్షేమం గురించిన సమీక్ష సందర్భంలో ప్రస్తుతం రూ.238 కోట్లు మాత్రమే ఉన్న బీసీ సంక్షేమ బడ్జెట్‌ను వచ్చే ఏడాది రూ. 907 కోట్లు ప్రతిపాదించాలని ముఖ్యమంత్రి సూచించారు. విద్యార్థుల సమస్యలను వివరంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వారికి ప్రయోజనం కలిగించే అనేక అంశాలను పరిశీలించారు. ప్రస్తుతం బి.సి. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ ఛార్జీల కింది ఇస్తున్న మొత్తాన్ని పెంచాలని ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి నిర్ణయించారు. ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 338 నుంచి రూ. 473 కు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థుల మెస్ ఛార్జీలను రూ.412 నుంచి రూ. 535కు పెంచాలని నిర్ణయించారు.

బి.సి. హాస్టళ్లకు సంబంధించి బకాయిపడిన అద్దె, గౌరవ వేతనం, నీటి ఛార్జీలు,విద్యుత్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. విద్యుత్ నిలిపివేసిన హాస్టళ్లకు విద్యుత్ సదుపాయాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లకు అవసరమైన విధంగా ప్రహరీగోడలు, బాత్‌రూంలు నిర్మించాలని సమావేశం నిర్ణయించింది. హాస్టళ్లల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను కూడా సమావేశంలో తీర్మానించారు. ఫలితంగా 136 పోస్టులు త్వరలో భర్తీ కానున్నాయి.

## ఎస్.టి.ల కోసం:

గిరిజన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు,గురుకులాల్లో విద్యను అభ్యసించే దాదాపు మూడు లక్షల మంది ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు ప్రయోజనం కలిగించేందుకు మెస్ ఛార్జీలు హెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫలితంగా మెస్ ఛార్జీల రూపంలో 40 శాతం అధికంగా వారికి లభిస్తుంది. ఇంతవరకు రూ. 338 మాత్రమే లభించేది. ఇప్పుడు పెంచిన మొత్తం ప్రకారం రూ. 473 లభిస్తాయి.

అలాగే పోస్టు మెట్రిక్ స్థాయిలోని రెండు లక్షల మంది హాస్టల్ విద్యార్థులలోని మూడు కేటగిరీల వారికి కూడా ఛార్జీలను పెంచారు. ఇంతవరకు రూ. 740 లభించే మొత్తాన్ని రూ. 962లకు, రూ. 535లను రూ.682కు, రూ. 400 నుంచి రూ. 520కు హెచ్చించారు. అదే విధంగా డేస్కాలర్స్‌కు రూ. 330 నుంచి రూ. 429 వరకు, రూ.185 నుంచి రూ.240 వరకు, రూ. 140 నుంచి రూ. 182కు పెంచుతున్నారు.

## ఆదాయ పరిమితి

ఏటా ఉపకార వేతనాలను మంజూరు చేయడానికి ప్రాతిపదికగా పరిగణించే తల్లిదండ్రుల వార్షిక ఆదాయ పరిమితిని కూడా పెంచారు. ప్రస్తుతం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులు పొందడానికి తల్లిదండ్రుల ఆదాయ పరిమితి రూ.69 వేల మొత్తాన్ని లక్ష రూపాయలకు పెంచారు. అంతేకాకుండా పోస్టు మెట్రిక్ స్థాయి విద్యార్థుల కోసం కొత్తగా మరో 50 హాస్టళ్లను మంజూరు చేశారు.

## దుప్పట్లు, దుస్తులు పంపిణీ

ఇకపై ఐటి విద్యార్థులకు దుప్పట్లు, దుస్తులను ప్రభుత్వం అందచేస్తుంది. ఇందుకోసం ఒక్కో విద్యార్థి తరపున రూ. 300 ఖర్చు చేస్తుంది. ఒక్కో విద్యార్థికి నాలుగు జతల దుస్తులను అందచేస్తారు. గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న 101 హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయడానికి అంగీకరించారు. గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికపై పని చేస్తున్న 395 మంది కాంట్రాక్టు టీచర్ల సర్వీసును క్రమబద్ధీకరించాలన్న సూచనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

ఇంకా...కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ఇచ్చే పారితోషికాన్ని రూ. 5 వేలు నుంచి రూ. 10 వేలకు పెంచుతున్నారు. బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లించేవారికి పావలా వడ్డీని వర్తింప చేసేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం

చేసింది. గిరిజన సహకార సంస్థ సిబ్బందికి వేతన సవరణ అమలు చేయడానికి పి.ఆర్.సి.ని వర్తింప చేయాలని నిర్ణయించారు. ఇదే విశ్వాసంతో ఒకప్పుడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

## ఐఐఐటీలు

గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మండల స్థాయిలో ప్రతిభావంతులైన అయిదుగురు విద్యార్థులను చొప్పున ఎంపిక చేసి వారికి ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కోర్సులలో తగిన తర్ఫీదుతో కూడిన ఉపాధి విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్‌కు రూపకల్పన చేసింది. ఈ కొత్త విశ్వ విద్యాలయం పరిధిలో పనిచేసే సంస్థే ట్రిపుల్ ఐ.టి. రాయలసీమలోని కడప జిల్లా ఇడుపులపాయ ప్రధాన కేంద్రంగా, కృష్ణా జిల్లా నూజివీడు, ఆదిలాబాద్ జిల్లా బాసరలోను మరో రెండు కేంద్రాలలో 'రాజీవ్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' కేంద్రాలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు నుంచి కొత్తగా విశ్వవిద్యాలయం కోర్సులను ప్రారంభించే ఈ కేంద్రాల ద్వారా ఏటా ఒక్కొక్క ఐఐఐటిలో రెండు వేల మంది చొప్పున మొత్తం ఆరు వేల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ కోర్సులో పట్టభద్రులవుతారు.

మండల స్థాయిలో పదవ తరగతిలో సంపాదించిన మార్కుల ఆధారంగా,మండలానికి అయిదుగురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కో ట్రిపుల్ ఐటిలో మొత్తం రెండు వేల మందికి ప్రవేశం కలిగిస్తారు. రాష్ట్ర స్థాయిలో మెరిట్ ప్రాతిపదికన విద్యార్థులను ఎంపిక చేస్తున్నప్పుడు ఎక్కువ శాతం మంది విద్యార్థులు పట్టణ ప్రాంతాల నుంచి ఈ తరహా ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశం పొందుతున్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన ఉపాధినందించే విద్య దూరం అవుతోంది. ఈ లోటును గమనించి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కొత్త తరహాలో సాంకేతిక విద్యను అందించే ఇనిస్టిట్యూట్‌ను రూపొందించాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలిని ఆదేశించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా నిపుణుల కమిటీ ఏర్పాటైంది.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఉండగా మరో విశ్వవిద్యాలయం అవసరమా? అన్న ప్రశ్న ఉదయించినప్పుడు ప్రస్తుత విశ్వవిద్యాలయాల కంటే భిన్నంగా ట్రిపుల్ ఐటి స్థాయిలో కొత్త వ్యవస్థను రూపొందించడమే మేలు అన్న భావన కలిగింది. అందుకు ప్రతిరూపమే రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కొత్త వ్యవస్థకు రూపకల్పన చేసిందే తడవుగా రాష్ట్ర ప్రభుత్వం కోస్తా, రాయలసీమ, తెలంగాణ ప్రాంత విద్యార్థులకు ట్రపుల్ ఐటి విద్యను అందుబాటులోకి తెచ్చే విధంగా నూజివీడు, ఇడుపులపాయ, బాసరలలో స్థలాన్ని, నిధులను సమకూర్చింది. ఒక్కొక్క ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు రూ. 450 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేసింది. ఇందుకు అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతోంది.

## ఎంపిక విధానం

ఈ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశం పొందడానికి ఎటువంటి ప్రవేశ పరీక్షలూ నిర్వహించరు. కేవలం పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా మండల స్థాయిలో మెరిట్ ర్యాంకులను ప్రాతిపదికగా తీసుకుని నోడల్ అధికారులు మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఒక్కో మండలం నుంచి అయిదుగురు విద్యార్థులకు ఈ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశం లభిస్తుంది. వీరందరికి ఇనిస్టిట్యూట్ క్యాంపస్‌లోనే వసతి సౌకర్యం కల్పిస్తారు. నోడల్ అధికారులు విద్యార్థుల ఎంపిక కోసం పత్రికా ప్రకటన ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తారు. ఎంపిక చేసిన విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు ఆరు సంవత్సరాల పాటు విద్యాబోధన, ఉపాధి కల్పించే దిశగా శిక్షణ ఇస్తారు. ఇందుకోసం పారిశ్రామిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఫలితంగా ఈ ఇనిస్టిట్యూట్ ద్వారా ఆరేళ్లు చదివి,పట్టభద్రులైన విద్యార్థులకు ఉపాధి కోసం వెతుకులాట తప్పుతుంది. విద్య పూర్తి అవుతూనే ఉపాధి మార్గాలు కనిపిస్తాయి. ఇతర విశ్వవిద్యాలయాల మాదిరిగానే ట్రిపుల్ ఐటి. కోర్సులలో రాజీవ్ గాంధీ విశ్వ విద్యాలయం ఇచ్చే పట్టాలకు ఎంతో విలువ ఉంటుంది. అంతేకాదు, డబుల్ డిగ్రీ విధానం కూడా ప్రవేశపెట్టబోతోంది. ఐటిలో డిగ్రీతో పాటు రీసెర్చి ఆనర్స్ కూడా లభిస్తుంది. బిటెక్ డిగ్రీ ఎనిమిది సెమిస్టర్లు ఉంటే రీసెర్చి ఆనర్స్ పది సెమిస్టర్లు ఉంటుంది. డ్యూయల్ డిగ్రీ కూడా 12 సెమిస్టర్లు ఉంటాయి. విద్యార్థుల ఎంపికలో కూడా రిజర్వేషన్ విధానాన్ని పాటిస్తారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్‌ల ప్రాతిపదికగానే విద్యార్థుల ఎంపిక జరుగుతుంది. ప్రీ యూనివర్సిటీ కోర్సు రెండేళ్ల కాల పరిమితిలో

ఆరు సెమిస్టర్లతో కూడా ఉంటుంది. ప్రస్తుత ఇంటర్మీడియట్ విద్యా విధానంలో ఉండే అంశాలు కూడా ఇందులో ఉంటాయి. ప్రతి రోజూ రెండు గంటలపాటు విద్యార్థులు సాఫ్ట్‌స్కిల్స్ (ఇంగ్లీషులో మాట్లాడడం,రాయడం,వినడం, టీమ్‌వర్క్ కమ్యూనికేషన్స్) నేర్చుకోవలసి ఉంటుంది. అంతేకాదు, వారంలో ఒకరోజు హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్‌కూ కూడా పాఠ్యాంశాలు బోధిస్తారు.

విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ప్రక్రియ కూడా ఇక్కడ జరుగుతుంది. వ్యక్తిత్వ వికాసంతో పాటు మానవ సంబంధాలు, సామాజిక శాస్త్రం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు. ప్రతివారంలో ఆరు రోజుల వంతున 16వారాలతో మూడు సెమిస్టర్లు నిర్వహిస్తారు. రోజుకు ఎనిమిది గంటల బోధనాకాలం ఉంటుంది. విద్యా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగినా విద్యార్థులు మాత్రం రెండు సెమిస్టర్లకే తమ పేర్లు నమోదు చేసుకోవాలి. అంతేకాదు,ట్రిపుల్ ఐటిలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు బ్యాంకుల ద్వారా విద్యా రుణాలు కూడా ఇప్పిస్తారు. కార్పస్ ఫండ్‌పై వచ్చే వడ్డీ ఆధారంగా విద్యార్థులకు రుణ సదుపాయం కూడా కల్పిస్తారు.

కొత్తగా ఏర్పాటవుతున్న ట్రిపుల్ ఐటి కోర్సులను అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు రూపొందిస్తారు. ప్రతి పది మంది విద్యార్థులకు ఒక్కో టీచింగ్ అసిస్టెంట్, మెంటార్ ఉంటారు. మెంటార్లకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ అండ్ లెర్నింగ్ సైన్స్‌కు చెందిన సిబ్బంది శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో టీచింగ్ సిబ్బంది నియామకాలు పూర్తి అవుతాయి. మూడు నెలల పాటు ట్రిపుల్ ఐటి కోర్సులపై వీరికి శిక్షణ ఇస్తారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, నానో టెక్నాలజీ వంటి వాటిలో డిగ్రీలు ఇస్తారు. 2015 నాటికి వీటిలో సీట్ల సంఖ్య 12 వేలకు చేరుకుంటుందని అంచనా. ఇక ట్రిపుల్ ఐటిలు పని చేయడానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చే గ్రాంట్లతో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు, కార్పస్ ఫండ్ ద్వారా వచ్చే వడ్డీ, డిపాజిట్లపైనే ఆధారపడుతుంది. ప్లానింగ్ కమిషన్ నుంచి సయితం అదనపు నిధులు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## పరిపాలనా వ్యవస్థ

కొత్త విశ్వ విద్యాలయ పరిపాలనా వ్యవస్థ ఎంతో పటిష్ఠంగా రూపుదిద్దు కోబోతోంది. ఐఐఐటి గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీనికి ప్రత్యేకంగా

ప్రభుత్వం నియమించే వ్యక్తి ఛాన్సలర్‌గా ఉంటారు. మూడు కేంద్రాలకు ముగ్గురు డైరెక్టర్లు వేరువేరుగా ఉంటారు. గవర్నింగ్ కౌన్సిల్‌కు సహాయ పడేందుకు అకడమిక్ కౌన్సిల్‌ను విడిగా ఏర్పాటు చేస్తారు. అడకమిక్ కౌన్సిల్ ప్రత్యేకంగా మూడు ఐఐఐటిలకు సంబంధించిన అకడమిక్ కార్యక్రమాలను రూపొందిస్తుంది. ప్రతి ఐఐటికి సొంతంగా బోర్డు అఫ్ స్టడీస్ ఉంటుంది. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్యను అందించే ఆలయాలుగా ట్రిపుల్ ఐటిలు పనిచేస్తాయని ఆశించవచ్చు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్

నగరానికి సుమారు 22 కిలోమీటర్ల శంషాబాద్ విమానాశ్రయం చేరుకోవడం అంత కష్టంకాదు. జి.ఎం.ఆర్.సంస్థ రకరకాల రవాణా సదుపాయాలను సిద్ధం చేసింది. దేశంలో మరే విమానాశ్రయంలో లేని విధంగా అధునిక సదుపాయాలు, భద్రతా సౌకర్యాలు ఇందులో దర్శనం ఇస్తున్నాయి. విమానాశ్రం డిజైన్ విషయానికి వస్తే... ఈ కొత్త విమానాశ్రయం డిజైన్ స్వీడన్‌కు చెందిన ఓస్లో ఎయిర్‌పోర్ట్‌ను పోలి ఉంటుంది. సహజసిద్ధమైన వెలుతురు లోనికి వచ్చేటట్లు దీనిని తీర్చిదిద్దారు. విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు పర్యావరణానికి హాని కలిగించని విధంగా నిర్మాణం చేపట్టినందుకు కొత్త విమానాశ్రయినికి 'లీడ్స్' సర్టిఫికెట్ లభించనుంది. మన దేశంలో ఈ గుర్తింపు పొందిన మొదటి విమానాశ్రయం శంషాబాదే.

లగేజీ క్లియర్ కావడానికి గంటల తరబడి నిరీక్షించవలసిన అవసరం లేదు ఇందుకోసం సుమారు 80 చెకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. క్రమం తప్పకుండా ప్రయాణించేవారు లగేజీని మోసుకు వెళ్లరు. అందుకే వీరి కోసం విడిగా 18 సెల్ఫ్ చెకిన్ కౌంటర్లను అమర్చారు. మన దేశంలోని ఇతర విమానాశ్రయాలను పరిశీలి,చడానికి అరగంట దాకా పడుతుంది. ఇక్కడ మాత్రం మూడు విమానాల ప్రయాణికుల లగేజీని ఏకకాలంలో పరిశీలించేలా ఏర్పాట్లు ఉన్నాయి. బేగంపేట విమానాశ్రయం వల్ల పార్కింగ్ వల్ల నిత్యం సమస్యలే. ఇక్కడ మాత్రం దీనిని అధిగమించారు. ఒకేసారి 3,500 కార్లను పార్కింగ్ చేసుకునే సదుపాయం కల్పించారు. కార్ల రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉ ండడం కోసం ప్రత్యేకంగా తీర్చిదిద్దారు., నిర్వహణ బాధ్యత మొత్తం మలేషియాకు చెందిన కంపెనీ చూసుకుంటుంది.

ఇక్కడి లాంజ్‌లు జాతీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయంటే నమ్మండి. చౌక విమానయానం ప్రయాణికులు విమానాశ్రయంలో అన్ని సేవలు పొందవచ్చు. విమానం రెండు మూడు గంటలు అలస్యమైనా విమానాశ్రయంలో పడిగాపులు పడక్కర్లేదు. హాయిగా స్నానం చేసి భోజనం ముగించాక..... విశ్రాంతి తీసుకోవచ్చు. ఈ విమానాశ్రయాన్ని అంత ఆధునికంగా తీర్చిదిద్దారు. ప్రయాణం చేయవలసిన రోజున విమానం రద్దయితే అక్కడే గంటల తరబడి వేచి ఉండే అవసరంలేదు. గది ఇవ్వడానికి అకార్ నోవోటాల్ హొటల్ సిద్ధంగా ఉంటుంది.

## ఎంప్లాయిమెంట్ పెంచే ఎయిర్ పోర్ట్

అభివృద్ధి చెందిన దేశాన్ని గమనిస్తే...అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో ఉండే ప్రాంతాలు ప్రగతి పథంలో దూసుకువెళ్లాయి. ఐ.టి. సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు, బహుళజాతి సంస్థలన్నీ విమానాశ్రయం చేరువలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని భావించడమే ఇందుకు కారణం. దీని ఫలితంగా ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతుంది. భవిష్యత్‌లో వేల మందికి ఉపాధి కల్పించే సంస్థలకు చిరునామాగా మారుతుంది.

- రాజీవ్ గాంధీ నానోటెక్ పార్క్
- సుమారు 450 ఎకరాల్లో ఐ.టి., ఐ.టి.ఇ.ఎస్. సెజ్‌లు ఏర్పాటవుతున్నాయి. ఇందూ ప్రాజెక్ట్స్, బ్రాహ్మణి ఇన్‌ఫ్రా, రహేజా వంటి సంస్థలు వీటిని అభివృద్ధి చేస్తున్నాయి. ఇందూ ప్రాజెక్ట్స్ అయితే 'పాయింట్ ఇందూ' పనులను మొదలుపెట్టింది.
- అయిదు వేల ఎకరాల్లో నిర్మించే హార్డ్‌వేర్ పార్క్‌లో పలు సంస్థలు పుట్టుకొస్తాయి. ఇందులో ఒక్క అగాఖాన్ విశ్వవిద్యాలయం కోసం వంద ఎకరాలను కేటాయించారు.
- గీతాంజలి గ్రూప్ అభివృద్ధి చేసే జెమ్స్ పార్క్ 200 ఎకరాల్లో ముస్తాబవ్వనుంది. ఈ సెజ్‌లో సుమారు 40 కంపెనీలు తమ కార్యాలయాలను మొదలు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేశాయని సమాచారం.
- కెనడాకు చెందిన ఎంబెడెడ్ సొల్యూషన్స్ అనే సంస్థ ఫ్యాబ్‌సిటీలో 70 ఎకరాల స్థలం కావాలంటూ దరఖాస్తు చేసుకుంది. నగరంలో తమ

కార్యకలాపాలు నిర్వహించాలని ఈ కంపెనీ భావిస్తోంది. అదే విధంగా 900 కోట్ల రూపాయల పెట్టుబడితో 'టైటాన్ ఎనర్జీ' తమ సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. సుమారు రెండు బిలియన్ డాలర్ల పెట్టుబడితో పరిశ్రమను ఏర్పాటు చేయడానికి హిందుస్థాన్ సెమీ కండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ముందుకు వచ్చింది.

- చౌక ధరకు సీడీలు, డీవీడీలను అందించే మోసర్‌బేర్ సంస్థ ఒక యూనిట్ ఏర్పాటు చేయాలన్న కృతనిశ్చయంతో ఉంది. ఈ సంస్థకు వంద ఎకరాలను కేటాయించారు. మోసర్‌బేర్ అధికార బృందం ఫ్యాబ్‌సిటీని సందర్శించింది కూడా. సుమారు రెండు వేల కోట్ల పెట్టుబడితో యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని ఈ సంస్థ అధికారులు ప్రకటించారు.
- చిన్నాచితక సంస్థలతో పాటు ఎకరాల్లో నిర్మించే కంపెనీలు 30కి పైగా ఫ్యాబ్‌సిటీలో ఏర్పాటు కానున్నాయి.
- ముచ్చర్ల ఐ.టి. పార్క్
- మరో రెండేళ్లలో జార్జియాటెక్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం మొదలుకానుంది. అలాగే 170 ఎకరాల్లో అపెరల్ పార్క్ మొదలు కావాలన్నది ప్రణాళిక.
- వీటన్నింటితో పాటు శ్రీశైలం జాతీయ రహదారిలో ఆసియాలోనే అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్కును ఏర్పాటు చేస్తున్నారు.
- భవిష్యత్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించే ప్రాంతంగా శ్రీశైలం రహదారి రూపాంతరం చెందబోతోంది నానో టెక్నాలజీ, స్మార్ట్ అప్లయెన్సెస్, నెక్స్ జనరేషన్ కమ్యూనికేషన్స్, బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ ఎక్విప్‌మెంట్, బయోటెక్, రోబోటిక్స్ తదితర రంగాలన్నీ ఇక్కడే స్థిరపడతాయి. మొత్తానికి మూడు ఐ.టి.సెజ్‌లు, ఆరు ఆధునిక టౌన్ షిప్‌లతో ఈ ప్రాంతం కళకళలాడనుంది.

భవిష్యత్‌లో తిరుపతి పుణ్యక్షేత్రానికి ఇదే ప్రధాన మార్గం కానుంది. కొల్లాపూర్ సోమశిల వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయాలన్న ప్రతిపాదన ఉంది. సర్వే కూడా పూర్తయిందని సమాచారం. ఇక్కడ బ్రిడ్జి ఏర్పాటైతే తిరుపతి వెళ్లేందుకు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీంతో రాష్ట్రంలోని రెండు పెద్ద పుణ్యక్షేత్రాలకు ప్రధాన రహదారి అవుతుంది.

93788

